Reg. No. M. 2590 October 1931.

# ఆనందబోధిని



# విషయసూచిక

పుట.


| | |
|---|---|
| స్వర్ణసమస్య. | ౧౬౩ |
| మిర్చి—మసాలా. | ౧౬ " |
| గాంధీగీత. | ౧౬౮ |
| లతశీలము. | ౧౬౯ |
| సమాధి. | ౧౭౨ |
| మెంతులు. | ౧౭౩ |
| బాలరోగములు. | ౧౭౫ |
| మాలుకుదాసు. | ౧౭౭ |
| మడతరాటము. | ౧౮౨ |
| సద్గురువర్యుని సంస్తుతి. | ౧౮౪ |
| దిమిలడ చంపకేశ్వరాలయములోని శిలాలిపి. | ౧౮౫ |
| టర్కీషు స్త్రీల ప్రస్తుతస్థానము. | ౧౮౭ |
| లేదను "మొండిచెయ్యి" | ౧౯౧ |
| నగ్నమతోపాసన. | ౧౯౩ |
| ప్రకృతి పురుషుడు. | ౧౯౪ |
| భ్రమయోగాని, ఫలితం? | ౧౯౫ |


చందాదారులకు:—ఉత్తరములు వ్రాయు చందాదారులు పత్రిక రేపరుమీదనుండు తమ నంబరును వ్రాయవలయును.

మానేజరు.


పొడసంహారి.



ఇది శరీరమునయిరుకైన ప్రదేశములగు చంక, గజ్జలు, నడుము, వస్త్రముకట్టెడు నడుముచుట్టును పొత్తికడుపు మొదలగు చోటలలో కొంచెకొంచెముగలిగి దినదినము అధికముగాఅల్లి వ్యాపించి యెడతెగని మిక్కుటమగు తీటనుకలిగించి నిద్రభంగముచేసి ఇట్లనేక కష్టములను కలుగచేయు సాధారణ మేహపొడ, మేహకారికపొడ తీటకురుపులు, మొదలగు యితరచర్మరోగములను ఖండించి మనస్సును రమింపచేయతగినదియును 3 దినములలో పైచెప్పినవ్యాధులను నివర్తి చేయదగినది. ఒక అవున్సు 0-4-0

పండ్లపొడి.



ఈ చూర్ణములోకొంత యెత్తుకొని ఉదయములో పండ్లుశుద్ధిచేయుచు వచ్చిన దిగువచెప్పిన వ్యాధులను స్వస్థపరచును. నోటి దుర్వాసననుబోగొట్టి, పండ్లనుండి నెత్తురువచ్చుట, చీమువచ్చుట మొదలగు వాటిని నిలిపి యిగురువాచుటను స్వస్థపరచి పండ్లు జిలజిలమనుట మొదలగు సుఖజన్నివలనగలుగు సకలవిధ దంతరోగములు యావత్తున్ను ఆశ్చర్యముగ ఖండించి పండ్లకు బహుబలమునుగలుగ జేయును. ఒకటి పంపుటకు వీలుపడదు. 1 డబ్బి 0-2-0.

12 డబ్బీలు 1-4-0 6 డబ్బీలు 0-10-0

ధనలక్ష్మీ కంపెని, నెం. 6 వెంకటేశ మొదలివీధి, సౌకార్‌పేట్, మద్రాసు.

# ఇనాం! 6 ఇనాం!!

మీకు తెలిసిన బంగారుపనిచేయు విశ్వకర్మలు, నగల వ్యాపారులు, సవరం వ్యాపారుల యొక్క 6 అడ్రసులు తెలియపరచితే అనేక వర్ణములతో అచ్చువేసిన కార్డుసైజు క్రిందచెప్పిన పఠములు యినాము పంపబడును.

1. శ్రీ కృష్ణుడు
2. విషుపూజ
3. లక్ష్మీ, సరస్వతి
4. విఘ్నేశ్వరుడు
5. పార్వతి పరమశివుడు
6. శ్రీ రామపట్టాభిషేకం

## పి. గోపాలస్వామి నాయుడు అండు సన్సు,

నగలు, రాళ్లవ్యాపారము,

పరంగిమత్రై పోస్టు, (మద్రాసు) కో.

---

ఈ ఇనాం 31-10-31 తేదిలోపుగా తెలిపించువారికి మాత్రమే పైజెప్పిన ఇనాము పంపబడును.


11 NOV 1931

☞ ఇక హార్మోనియమును వాయించుట బహు సులభము!

# హార్మోనియానుభవ సంగీతరత్నము.



ఇయ్యది యుపాధ్యాయుడు లేకనే స్వయముగా నెల్లరు నీవాద్యము వాయింప నేర్చుకొనుటకు వలయు పెక్కు సులభ మార్గములను విశదీకరించి బోధించుటలో నద్వితీయమైనదని చెప్పుట యతిశయోక్తికాదు. ఇందు సప్తస్వరములు వాటి యంతరభేదములు, తాళములు వాటిలోని భేదములు, చక్కగా వివరించి విద్యార్థులకు ఒక్కమారు చదివినమాత్రముననే బాగుగ గ్రహించుకొనుటకు వీలై యుండునటుల వ్రాయబడియున్నవి. మేళకర్తలగు ప్రధానరాగములు, ఆరాగములలో బ్రతిదానికిని వచ్చెడి స్వరముల వివరణములు, మేళకర్త్ర రాగములనుండి యుద్భవిల్లిన పెక్కు జన్యరాగములు, ఆరాగములలో ప్రతిరాగమందలి స్వరములు, ఇవియెంతయు విపులముగా వివరించి పాఠకులకు దేటతెల్లమై తెలియునటుల బ్రదర్శింపఁబడియున్నవి. విశేషముగా బ్రజానురంజనమైయుండు పెక్కు ద్రవిడాంధ్ర సంస్కృతభాషా కీర్తనములు స్వరములతోఁ గూడ నిందు జేర్పబడియున్నవి. ఇంకయు నెన్నియో యపూర్వములును, పాఠకుల కావశ్యకములు నగువిషయము లిందు వ్రాయబడియున్నవి. అవన్నియు నిందు వివరించి వ్రాయబూనిన నదియు నొక గ్రంథమగును. ఇట్టిసమగ్రమును, సంగ్రహమును నగు సంగీతగ్రంథము మరియొం డుండబోదు. గ్రంథమును జూచినవారికి దీనిప్రాశస్త్యము దెలియకపోదు. వెంటనే యీగ్రంథము దెప్పించుకొనుడు.

దీని వెల రూ. 1—0—0 మాత్రమె. తపాలా ఖర్చు ప్రత్యేకము.

| | రూ. | అ. | పై. |
|---|---|---|---|
| సతీపతి కుతూహల రహస్యములు ... ... | 2 | 0 | 0 |
| మతివంచన దీపిక ... ... ... ... | 1 | 4 | 0 |
| ఆనంద అగ్ల భాషాబోధిని ... ... ... | 2 | 0 | 0 |
| కుటుంబవినోద కథలు ... ... ... ... | 1 | 8 | 0 |
| మహాపతివ్రతల కథలు ... ... ... ... | 0 | 8 | 0 |

కరుణానిధి డిపో, 1/6 వెంకటేశమేస్త్రివీధి, మదరాసు.

శ్రీ


# ఆనందబోధిని

సర్వవిషయముల చర్చ జేయు మాసపత్రిక.

వినదగు నెవ్వరు సెప్పిన వినినంతనె వేగపడక వివరింపదగున్ ।
కని కల్ల నిజము దెలిసిన మనుజుడె పో నీతిపరుడు ॥

సంపుటము ౨ | ౧౯౩౧-వ సం॥ అక్టోబరు ౧-వ తేది, మదరాసు. | సంచిక ౫


## స్వర్ణసమస్య.

ఆర్థిక పరిస్థితులు ప్రపంచమును ఒక వత్సరమునుండియు అల్లల నాడించుచున్నవి. ఇందులకు కారణములుగ యుద్ధఋణములు, అవసరమునకు మించిన ఉత్పత్తి మున్నగువాటిని బేర్కొనుచుండుట మామూలైనది. కాని కారణ మేదియైనను ప్రపంచార్థిక పరిస్థితులు మాత్రము చాలవరకు కల్లోలమున చిక్కియుండుట సత్యము.

ఈసందర్భమున బ్రిటిషు ప్రభుత్వముయొక్క హృదయమందు కలత యెక్కువయాయెను. జాతీయ కల్లోల ముదయించినటులుగ తలంప మొదలిడిరి. ప్రభుత్వ కార్యనిర్వాహకుల కేమిచేయుటకును తోచదాయెను. అందువలన బ్రిటిషు బ్యాంకు లన్నింటిని మూడు దినములవరకును మూసియుంచవలయునని ఉత్తరువులు జారీచేయబడెను. ఇంగ్లాండునందు ప్రారంభమైన యీసంక్షోభము ఇండియాకు కూడ ప్రాకింపబడినది. ప్రస్తుతము ప్రజల హృదయమం దల్లకల్లోల ముదయించినది. ఈ కల్లోల ముదయించుటకు.—

౧ పౌను ధరపడిపోవుట,

౨ వస్తుచయము ధర లెక్కువయగుట,

3 మార్పు నొందింపని మారకము పద్ధతి,

౪ బలాత్కరింపబడిన హార్టల్,
౫ ప్రభుత్వముయొక్క నిశ్శబ్దత,
౬ పుకారులపైన ధరల పెంచువారి ప్రయత్నములు.—

యివి కారణములుగ చేర్కొనవలయును.

కర్రెన్సి కార్యాలయము, బ్యాంకులు, మారకము, వీటిమీద ప్రజల కనేక సందేహములు కలిగెను. దీనికంతటికిని ముఖ్యకారణములు విపరీతముగ వ్యాప్తినందుచున్న పుకారులు, పౌనునకు రూపాయికి అనవసరముగ యేర్పరుపబడిన జతయునై యున్నవి.

బ్యాంకులను మూయుటవలన ప్రజల హృదయావేదన మరింత యెక్కువకాజొచ్చెను. ధన సంబంధమగు విషయములుభయానక రూపములతో వాక్ప్రదర్శనములు కావింపబడు చుండెను. అట్టి పరిస్థితులందు సహజముగ దేశ మేరీతినుండును? పర్యవసాన మెటులుండును?

రానున్న అల్లకల్లోలమునకు ముందుగనే అవరించియుండిన భయము మానవుల ప్రాణములను తీయును. నేడు ప్రభుత్వము భయముచే బాధపడుచు ప్రజలయొక్క ఆందోళనకు కారణమైయున్నది. ఈసందర్భమున బ్రిటిషుప్రభుత్వపు ఆలోచన యించుక సక్రమపథము ననుసరించుటయందు మందగిల్లినదనుటలో అతిశయోక్తిలేదు.

స్టెర్లింగు విలువతగ్గుటకు అనేకములగు యితర కారణములు కలవు. పౌనునకు సంభవించిన విపరీత క్లిష్టపరిస్థితులను ఇండియా ప్రభుత్వము తొలగింప నవకాశమును నరయుటలో యీ దేశమున జనియించియుండిన యాందోళనమును లెక్కసేయదాయెను.

రూపాయికిని పౌనునకుగు అనవసరముగ అతికింపబడిన సంబంధమునకై ఇండియా ప్రభుత్వము కొంత త్వరపడి వ్యవహరించియున్నది. అందువలన "యింకముందేమిజరుగును? ఇంకముందేమిజరుగును?'' అను ప్రశ్నతోనే దేశము మారుమ్రోగుచున్నది.

అర్థరహితమగు రేషియోను కాపాడుటకును సమర్థించుటకును అసమంజసమగు నివేదనను ప్రభుత్వము కావించినది. మారకమును కాపాడుటకు

బ్యాంకులను మూడుదినములు మూసివేసినది. ఈవిషయమున బ్యాంకర్లతో సమాలోచనమైన గావించలేదు. ప్రభుత్వ మెవ్వరిసలహాలను గాని పొందియుండలేదు. ఆదియం దొక్క దినము సెలవుతో ప్రారంభమైన బ్యాంకులమూత మూడుదినములకు ప్రాకినదనగనే ప్రజలలో కలవరము, భయము మరింత యెక్కువయాయెను. ఇంతమైన యనంతరము ఇండియాప్రభుత్వము తానొనరించిన పొరపాటునకు చింతను వెలిగ్రక్కియున్నది. ప్రస్తుతము కర్తవ్యాంశమునకై యాలోచింప మొదలిడినది.

బ్యాంకులను మూసియుంచు విషయమున బ్యాంకర్ల అభిప్రాయము వ్యతిరేకమైయున్నది. హోర్టలనిన అంతకన్న తిరస్కారభావమును చూపియుండిరి.

ధనసంబంధమగు విషయములందు ప్రభుత్వము యించుక జాగరూకతతో వర్తింపవలయును. ఈవింతవర్తనమునకు కారణమేమియో పూర్వాపరము లెవ్వియో తెలుపకుండునెడల ప్రజలు ఆందోళనకులోనయ్యెద రనుటలో అతిశయోక్తిలేదు. ప్రభుత్వము యీసమస్యపట్ల పూర్తివివరములను ప్రకటన మొనరించి ప్రజాందోళనను తీర్పవలయును.

---

# మిర్చి-మసాలా—

(ప్రపంచవీక్షణ.)

---

తిరుపతి దేవస్థానపు బిల్లు:—తిరుపతి దేవస్థానపు ఆదాయములో కొంతభాగము నుపయోగించి ఒక సంస్కృత విశ్వవిద్యాలయమును సాగించు టుత్తమకార్యమను సద్విషయమును లోకమునకు ఆదియందు చాటగలిగినది ఆంధ్రచాణక్య శ్రీపానగల్లురాజా శ్రీపానుగంటి రామాయణంగారు. శ్రీపానుగల్లురాజాగా రిందులకు సంబంధించిన ప్రయత్నములను సాగించుచున్న సమయమున అనేకమంది యిందులకు ప్రతికూలాభిప్రాయములను వెలిగ్రక్కుటయేగాక పత్రికాప్రచారమును కూడ సాగించిరి. అనంతరము రాష్ట్రీయ రాజకీయములయందు మునిగియుండిన శ్రీరాజాగారుయీవిషయమై ప్రయత్నమును కొంతవరకు నిలుపుదల చేసియున్న కారణమున ఆయాశయము సఫలతనందలేదు. ప్రతిపక్షులా సమయమున చంకలు యెగుర

నైచి అట్టి ప్రయత్నము చేయుట మూలముననే శ్రీపానుగంటిప్రభువు ఆయనంత రము హాటాన్మరణమునకు లోనాయెననికూడ అమాయికపు ప్రజలను నమ్మిం చిరి. కాని నాడా మహనీయుడు నాటిన విత్తనములోని జీవాణులు యింకను మరణింపలేదనుటకు తార్కాణముగ రానున్న రాష్ట్రీయ శాసనసభయందు యిందుకు సంబంధించిన బిల్లు ప్రవేశపెట్టబడనున్నదని పాఠక మహాశయుల కెరింగించుట కెంతయు సంతసించుచున్నారము. ఈబిల్లు శాసనసభయందు చర్చనీయాంశముగ గొనివచ్చుటయె పెద్దపొరపాటుగ నెంచుకొందరును కొన్ని పత్రికలును యీ బిల్లునకు వ్యతిరేకముగ తీవ్రప్రచారమును సాగించుటయెగాక యిందుల కనుకూలముగ వోటుచేయునెడల తత్ఫలముగ ప్రజలకు తిరుపతి దేవ స్థానముపైనుండు భక్తివిశ్వాసములు నశించుననియు దాన ఆదేవస్థానపు ఆదా యము తగ్గుననియు చెప్పుచు ప్రతిసభ్యుడును యిందులకు వ్యతిరేకముగ వోటు చేయవలసినదిగ హెచ్చరించుచున్నవి. వీరిభయమునకు కారణము మాకెంత మాత్రమును గోచరమగుచుండుట లేదు. పూర్వము మఠములు, దేవస్థాన ములును కళాపోషక నిలయములై యొప్పుచుండెడివి. అందువలననే ఆకాలము లందు దేవస్థానములు ఉత్తమహృదయములను ప్రతిభాశాలురను ఆకర్షింప గలిగెడివి. నేడన్ననో, దేవాలయములు, అందులకు సంబంధించిన ఉత్సవములును పాపప్రచారమునకు యెడమిచ్చుస్థలములుగను సమావేశములుగను మారియున్న వనుటలో అతిశయోక్తిలేదు. హిందూమతము మరల జీవకళలతో వెలయవలయు ననిన హిందూదేవాలయములు మునుపటికివలె కళల నాదరించు కళానిలయములు కావలయును; పూర్వపుపద్ధతిని ఆలయములు అందుకు సంబంధించిన పండిత సమా వేశములును ప్రదర్శనములను సాగింపవలయును. అట్టిప్రయత్నము యీబిల్లు మూలమున ప్రారంభింపబడి యున్నదని మాయభిప్రాయము. ధర్మాదాయచట్టప ఆవరణమునుండి మదరాసునగరమందలి ధర్మసంస్థలను తొలగించుటయె గొప్ప పొరపాటుగ తలంచుచుండగ మరల నీసదభిప్రాయమునకుకూడ యెదురదగుల దలంపుటకన్న ఘోరమింకొకటియుండదు. దేవభాషయు జీవభాషయు మంత్రాను కూలమగు భాషయు సంస్కృతమేయనియు ఆభాషయందుతప్ప వేరెద్దానియందును మంత్రములు ఉచ్చరింపబడరాదను పట్టుదలచూపుచుండు ఛాందసులు ఆమంత్రము లయర్థము గ్రహించుట కవకాశమియ్యగల విద్యావ్యాప్తిగావించు సంస్కృతకళా

శాలకు ప్రజలచే దానరూపముగ చేర్పబడిన ధనము వినియోగింపబడుటయన ఏల యంగీకరింపరో మాకు బోధయగుట లేదు. వీరి వాదననుబట్టి స్వార్థమే వీరికి ప్రధానమై యున్నయట్లుగ మాకు స్ఫురించుచున్నది. దేవస్థానమునకు వచ్చు ఆదాయములో చాలభాగము మూఢాచారములను కార్యక్రమములను సాగించుటయందు వినియోగింపబడుచున్నది. దానిని కొంతవరకు తగ్గించుట, ఆరోగ్యానుకూలమగు విధులను నెలకొల్పుటయు ఈ నూతన విశ్వవిద్యాలయమును నెలకొల్పుటయు యెంతేని ఉత్తమ కార్యములు కాగలవు. కాన మదరాసు శాసన సభయందలి ప్రతిసభ్యుడును యీబిల్లునకు అనుకూలముగ ఓటు చేయవలసినదిగ యీ యవసరసమయమున హెచ్చరించుచున్నారము.

<u>గాంధీపూజ:</u>—లోకోత్తర పురుషుడు గాంధీమహాత్ముని అరువది మూడవ జన్మదివసము యీనెల రెండవ తేదీన వచ్చుచున్నది. ఈమహోత్సవమును భారతదేశమందెల్లెడలను ఉత్సాహవంతముగ సాగింపబడుటయెగాక అమెరికా, జపాన్, చీనా, ఇంగ్లాండు, జర్మనీ, ఫ్రాంసు, దక్షిణాఫ్రికా మున్నగు దేశములన్నింటిలోనను మీకీ పత్రికచేరెడి సమయమునకు జరుపబడుచుండును. ఈ మహాత్తర పురుషుని జన్మదివసమును జరుపుటయందు గల సదుద్దేశమును గ్రహింపవలసినదిగ మాపాఠక మహాశయులను హెచ్చరించుచున్నారము, గాంధీ జన్మదినోత్సవమును చేయుటయన ఆమహనీయుని యాశయములను కార్యరూపమునకు గొనివచ్చుటకన్న వేరొద్దియును లేదు. గాంధీమహాత్ముడు అంటరానితనమును మంటగలపుటకును, యింటియింటను రాట్నరవము వెలయుటకును, స్వదేశ పరిశ్రమలు అభికృద్ధి నందుటకును తన జీవితమును వినియోగించుచున్నాడు. ఆమహనీయుని జన్మదినోత్సవమును చేయుటయన మనమును ఆమహనీయుని ఆశయములను కార్యరూపమున నిడెదమని నేడు శపథము చేసి వెంటనే క్రియారూపమున ''విఘ్నేశ్వరపూజ'' చేయవలయును. ఆంధ్రసోదర సోదరీమణులారా! మీరీ పుణ్యదివసమున ఆమహనీయుని జీవిత చరిత నెరింగి గృహమందలి బాలబాలికలకు కథలరూపమున చెప్పి వారలకు తగిన హితబోధలగావింపుడు. సాటిలేనిబోసి నవ్వుల మాతాత గాంధీ! జయ! దిగ్విజయ!! అని ఖద్దరు ధరించిన బాలబాలికలచే జయ జయ ధ్వానములను చేయింపుడు!

# గాంధీ గీత.

<u>సత్యాగ్రహము.</u>—

సత్యాగ్రహతత్వము, దానిఉపయోగము, అనుష్ఠానము; అత్యుత్తమము. దాని సిద్ధాంతములు బిడ్డలకుకూడ బోధచేయుటకు తగినంత సులభములై యున్నవి.

* * *

సత్యముతో అహింసాతత్వమును జతచేసినచో నీపదములకడకు ప్రపంచమును తీసికొని రావచ్చును. జాతీయ జీవనమందును రాజకీయ రంగమందును అహింసా సత్య తత్వసారమును ప్రవేశపెట్టుటయే సత్యాగ్రహము.

* * *

ప్రభుత్వము, మతముల ద్వేష్ట్యము మధ్యకూడ సత్యమునే ఆరాధించుట సత్యాగ్రహమనబడును. * * *

<u>దౌర్జన్య రాహిత్యము.</u>— నే నొంటరినై నిలువవలసివచ్చినను నేను దౌర్జన్యమును నా జీవితముతో నెదుర్కొందును. ప్రపంచముతో మైత్రి యొనరించుటయే నాజీవన గమ్యస్థానము. ప్రేమతో ప్రతిపక్షుల నెదుర్కొందును.

* * *

తీవ్రమగు ఉద్రేక సమయములందైనను శాంతమగు ప్రేమతో వర్తించుటయే నాప్రథమ ప్రధాన కర్తవ్యము. ద్వేష్ట్యము మోటుమానిసి తత్వము. దౌర్జన్యరహిత వర్తనము ''మానవుల'' ఉత్తమజీవన పథము.

* * *

మామిడిచెట్టునుండిఫలము రాలినను ఉత్తమమగు యేకాగ్రతతోసగౌరవముగ నిలచియుండునట్టులే శాంతతతో మానవుడుండవలయును. అదియే మానవాశయము.

* * *

<u>శాసనోల్లంఘనము.</u>—శాసనోల్లంఘనము అరాచక వర్తన మెంతమాత్రమును కాజాలదు. ఆత్మగౌరవముతో కూడుకొనిన—ఉత్తమ శాసనముల యెడ గౌరవమే శాసనోల్లంఘ తత్వముయొక్క ప్రధానాంశము. * *

శాంతయుతమగు శాసనోల్లంఘనమునకు ఆలోచన, నమ్రత, గౌరవము, సక్రమవర్తయు అవసరము. తత్వము నష్టముచేసికొనకుండ యెట్టివేళలందేనియు వ్యవహరింపరాదు. * * *

<u>గోవు.</u>—జీవకారుణ్యకవితయొక్క మూర్తిస్వరూపమే గోవు.

హిందూమత తత్వప్రధానాంశము గోసంరక్షణము.

<u>అస్పృశ్యత.</u>-అంటరానితనము మతనియమము కాదు, అది సైతానుయొక్క హెచ్చరిక.

మానవులయెడ ప్రయోగింపబడిన అమానుషమగు ద్వేష్ట్యకార్యము అంటరానితనము.

—మోహనదాస్ కరమ్‌చంద్ గాంధి.

# లతశీలము.

※ ※

లత బయటకు తొంగిచూచి లోనికేగినది. ద్వారముపైన సవ్వడి. ఆమె ద్వారము తెరచినది. చిరునగవులతో ఆతనిని లోనికి ఆహ్వానించెను.

ఆతని వదనసీమ నొక చిరునగవైనను లేకుండుటయేగాక సహజకళకూడ కనబడదాయెను. ముందున్న ఆగ్రహ చిహ్నములతో మోమెఱ్ఱవారియుండెను.

"నీవేల బయటకు తొంగిచూచితివి? స్త్రీ కేమిపని?"

లత కీప్రశ్న యర్థముకాలేదు. "ఏమియును లేదు. బయటకు వచ్చితినిగదా యని తొంగిచూచితిని."

"బిత్తర చూపులతో యిటునటు పదిమారులు చూచియు యేమియు లేదందువా! సరి" అనుచు అతడు వెడలిపోయెను. లత కీతనివర్తనమర్థముకాలేదు. ఆమె హృదయమున వ్యాకులపడుచు లోనికేగెను.

* * *

బంధుగృహము. అది ఆతడు రాగూడని సమయము, ప్రదేశము. పైడాబామీద స్త్రీలందరును గుమిగూడి ముచ్చటలాడుచుండిరి. లత హాలులో కూరుచుండి అచ్చటనున్న పుస్తకములను తిరుగవైచి మూడు ఆధునికనవలలను తీసి చదువుటకు పుటలను త్రిప్పుచుండెను.

ఆతడా మందిరమును చొచ్చెను. ఆమె కొంత యాశ్చర్యనుంది, "ఏల వచ్చితిరి? యెటులు—" అనుచుండగనే అతడు చురచుర చూడదొడగెను. అతడు ముందునకు వచ్చెను. ఆమె కరమందలి గ్రంథములను లాగుకొని గ్రంథముల పేరులను చదివి వాటిని పెద్దసద్దుతో నేల విసరెను.

"నవలలు నాటకములనుగా నీవు చదువుట?" అతడు ద్వారమును గట్టిగ కొట్టి వెడలిపోయెను.

పై స్త్రీలందరును దిగివచ్చిరి. కారణమడిగిరి, లత కంగారుపడెను. వారలను మానించిరి.

* * *

సహపాఠిని పుష్పికతో లత చలనచిత్ర ప్రదర్శనమును తిలకించుటకు వెడలెను. వారి నొకించుక దూరమునుండి ఆతడు వెన్నాడెను. లతా పుష్పికలు ప్రత్యేకముగ

ఒకచో కూరుచుండి చలన చిత్రమును చూచుచుండిరి. ఇంతలో వెనుకనుండి ఒకగద్దింపు వినవచ్చెను. పుష్పిక అదరిచూచెను. లత బెదరి, త్రుళ్లి యేమా యీప్రళయ గర్జనమని నిలచి తిరిగిచూచెను. ఆగర్జించినది ఆతడే.

''ఎందులకును కొరగానివారితో యిష్టమువచ్చినటులుగ యిల్లు వెడలివచ్చుటయా? బుద్ధిహీనురాలితో బుద్ధిలేని నీవు వచ్చితివిగదా! సరియె, యిదియంతయు నాకు తెలియును'' ఆతడు గిర్రున తిరిగివెడలెను.

పుష్పిక చాల ఆగ్రహముజెంది అవమానభరమున కడకు శిరము వంచుకొనియెను. ఆపొరపాటు ఆతనికి కాదు తనదేయనియు అందులకు తన్ను క్షమించవలెననియు లత పుష్పికను వేడుకొనియెను.

*　　　*　　　*

చీకటిపడినది, సౌధమందలి గదిలో దీపము వెలుగుచున్నది. ఆతడు తన గృహమునుండి వచ్చి యెదుటగల ఉన్నతప్రదేశమున నిలచి గదికీవల బడియున్న నీడలనుపరికించి యెగిరియెగిరి చూడదొడగెను. ఆతనిముఖ మెర్రవారెను. ''ఆ! దుర్మార్గురాలా! నేడు దొరకితివి'' అనుచు నిశ్శబ్దముగ సోపానములనెక్కి తలుపుపైన దడదడలాడించెను.

బల్లమీద కూరుచుండి పుష్పములను మాలగ గ్రుచ్చుచుండిన ఆమె యదరిపడి, లేచునంత పుష్పములు నేలపడిపోయెను ఆమె వడిగపోయి కవాటము తెరచి ''ఏల యిటు లాతురతతో వచ్చిరి? ఏమాయె?'' అని ప్రశ్నించెను.

"ఆతురతయా?—ఏడీ అతడేడీ?—యెక్కడదాచితివి? తెలియదనుకొంటివా?'' అని భయంకరముగ నరచెను.

లతకేమియు బోధకాలేదు. ఆమె కలతనొందెను.

''ఏమటు లనియెదరు?''

"ఏమా?— తెలియదా నీచేతులనలిగి, నీచే పుష్పములు చల్లించుకొనిన—నీవిటుడు యెక్కడ?''

''అదేమి అటులనెదరు?''

''ఓసిరక్కసీ! నీవింక నన్ను మోసగింపలేవు, ఛీ! నీముఖముచూడను.'' అనుచు అతడు వెడలిపోయెను.

*　　　*　　　*

అనేకవార్తలు బయలుదేరెను. తనశీలము మాలిన్యము నొందెనని ఆతడే ప్రచారము చేయుచున్నటులు అందరును చెప్పదొడగిరి. ఆతడు కొందరిని లత కడకంపి నిందావాక్యము లాడించెను.

లత ఆలోచింపదొడగెను. గడచినవిషయముల నొకచో జేర్చినది. 'బయటకు తొంగిచూచుట తప్పనినాడు. నవలాపఠనమును నిరశించినాడు. చలనచిత్ర సందర్శనము కూడదనుటయెగాక పదిమందిలో అవమానములపాలు చేసినాడు. కడకు నే నెవ్వనితోడనో రహస్యముగ వర్తించితినని లోకమునకు చాటినాడు. తనలోతా నా వేదన జిక్కుటకన్న నన్నేల వివరముగ అడిగియుండరాదు?' అని యామె చింతించెను. లత తనపవిత్రశీలమును శంకింపరాదనియు తన్నవమానముల పాలుసేయరాదనియు ఒక దీర్ఘమ్మగు లేఖ నాతనికి వ్రాసినది. కాని యేమిప్రయోజనము?

"నీవు ఘోరపాతకివి. నీయుత్తరమును అగ్నిసంస్కారము చేసితిని." అను సమాధానము వచ్చెను.

ఆమెహృదయము ఒక్కక్షణము అదరెను. "ఘోరపాతనికి నేనా" యనుచు కనులు క్రోధపూరితములాయెను. అదేసమయమున అశ్రువులురాల్చెను. కాని ఆత్మగౌరవము దహించి వేయుచుండెను.

* * *

పెద్దలయెదుట నీవిషయముంచి అవమర్యాదపాలుసేయ, నాతడు ఆమె వర్తనమును కనిపెట్టుటకై కొందరు గూఢచారులను నియమించెను. వారు చాల జాగరూకతతో మెలంగి కడకామె శీలవతియనియు యెట్టినుచ్చయు లేనిదనియు తెలిపిరి.

తన తప్పిదము నాతడు తెలిసికొనెను. ఆత డామెను వాంఛింపదొడగెను. రాయబారములు చెలగెను. తా నామె రావలసినదిగ కబురుచేసెను. కాని ఆగ్రామమందలి ప్రజలు యిదివరలో అతడు ప్రచారమొనరించిన అసత్యములనే యదార్థములని నమ్ముచుండిరి.

* * * *

లత, హృదయమును రాయిచేసికొన్నది. ఆమె స్వాతంత్ర్యభావములను పెంపొందించుకొన్నది. రాయబారములను లెక్కసేయలేదు. ఆమె ఆతని లేఖాపరంపరలను చూడనైన చూడమానినది. కడకాతడు వచ్చి ఆమె నాహ్వానించెను.

"లతా, నాగృహమునకు రమ్ము!"

"వలదు, నాకాత్మగౌరవము గలదు."

* * *

కాని, నేటికిని లోకము ఆతనియెడ జాలివహింపుచున్నది!

లతయెడ కాఠిన్యతబూని చరించుచున్నది.—

—వనవిహారి.

# సమాధి.

(పి. అన్నాజీశర్మ.)

ఏ ప్రమాదము తిగురు వెట్టక
నా వ్రతామల దీధితులచే
నీరజాక్షీ! పునీతముగ నే
నిల్చిపోయితిని

నా పవిత్రపు జీవయాత్రలో
అప్రయత్నముగా లభించిన
ఆ మహామహురాలి కూరిమి
మఱచి పోగలనా!

వలపు తీపులు తొలకరింపని
తలిరుటెదలో మొలకలెత్తిన
చెలిమి చివురులు భావవీధిని
పులకలెత్తెడిసీ—

అమల రాగామృత మామె సుషి
మా మనోహర మధుర కంఠము
వినిన జీవితవిజన మార్గము
మెరసి పోయెడిసీ—

హృదయరాగము రేగు వేళల
పదిలపరచిన ప్రణయశీధువు
బ్రదుకు తెరువుల చిలుకరించిన
జీవదాయిగదా!

భగ్నమూర్తిని ప్రణయశాలిని
బ్రదుకునవ్వుల పాలుజేసితి
వపుడుజీవిక నారుపోసిన
ప్రాణదాత్రిగదా!

కలికిరాగపు వెలుగురేకుల
లలితనాట్య కళాకలాపపు
అమరకాంతల హస్తపాళుల
అమృతపాత్రగదా!

ఆమె ప్రేమాలోకనమ్ముల
దీనునౌదల వాడువోవని
కుసుమవృష్టులు గురిసివేయగ
జలదరించితినీ—

ఆదయాళతీ ప్రేమవీక్షల
కెంతపుణ్యము చేసికొంటినో
వలపుఛాయల భగ్నహృదయము
సేదతీరినదీ—

ఏవిధాన మదీయజీవిత
మామెపద సేవార్పితమ్మున
ధన్యతమమై క్రాలునోయని
కలిగిపోయెదనూ.

కలతనిద్రల కలలతూగిన
జీవితమ్మును పూలదారుల
నామెపదలాక్షారుణారుణ
రేఖగా నటియింతునో—

మా పవిత్రపు మైత్రినీవను
మానపడినా వనుచుదెలిసిన
దారుణంబుగ జీవితద్వయి
సీకొనర్తు సమాధిగా!

పాకశాస్త్రము.

# మెంతులు.

శ్రీమతి వి. ఆర్. సరస్వతి.

మెంతులు దేహమునకు చలువ జేయును, మృదువు గలిగించును. ఈ మెంతుల ననేక విధముల నుపయోగింపవచ్చును. దీనిని పాకములలో యుపయోగించినయెడల మిగుల వాసనగా నుండును. దేహమునకు ఆరోగ్యమును గలిగించును. దీనిని శీకాయతో గలిపి నూరి తలకు స్నానము చేసినప్పుడు రుద్దుకొనినయెడల కండ్లకు చలవగానుండ, శిరోజములను, నొకవిధమైన కాంతియు నిచ్చును.

మెంతులకూర.—మెంతులను మొదటిదినమే నానవేసి పెట్టి మరుసటి దినము ఉప్పువేసి మెత్తగాయుడికించవలెను. తరువాత ఆవాలు, మినపపప్పు, మిరపకాయలు పోపువేసి ఈవుడికిన మెంతులను అందులో వేసి కొబ్బరికోరు, ఉడికిన కందిపప్పువేసి కొంతసేపుంచి దించవలయును. తినుటకు మంచి వాసనయు, రుచియు కలిగియుండును.

మెంతుల పులుసు.—పైన జెప్పిన జొప్పున నబెట్టి $\frac{1}{2}$ సోల మెంతులతో $\frac{1}{2}$ సోల పెసరప్పు (పచ్చిపప్పు) కలిపి మెత్తగా వుడకబెట్టవలయును. వుడికినతరువాత అందులో కొద్దిగా చింతపండు పులుసువేసి, ఉప్పువేసి వుడకబెట్టవలయును. ధనియాలు, మిరపకాయలు, ఇంగువ వేసి గుండచేసి, కొంచెము వరిపిండి అందులో కలిపి నీళ్లుకలిపి మరుగుచున్నపులుసులో వేసి బాగా కలుపవలయును. అది బాగాకలిసి వుడికిన తరువాత అందులో కరివేపాకువేసి, ఆవాలు మినపపప్పు, మిరపకాయలు వేపి వేయవలెను ఇదియే మెంతుల కూటని ను చెప్పబడును. కావలసినయెడల మినపవడియములు వేచి వేయవచ్చును.

ఈ మెంతులు, బియ్యము, కొంచెము మినపపప్పు నానబెట్టి మెత్తగా రుబ్బి అట్లు పోసినయెడల మృదువుగాను వాసనగాను యుండును. రక్తవిరేచనము లగునప్పుడు ఎక్కువగా మెంతులు, బియ్యము కలిపి రుబ్బి అట్లుపోసి మితముగా భోజనము చేసినయెడల విరేచనములు గట్టును. నలుగడుసగుచున్నప్పటికి నుపయోగింపవచ్చును. వగరు, చేదుండదు. మిగుల రుచిగా నుండును.

మెంతులకూర.—ఇదియు దేహమున కారోగ్యము గలుగజేయును. సువాసనగా నుండును. దీనిని పుల్లలులేకుండ ఏరి ఆవాలు, మినపప్పు, మిరపకాయలు పోపువేసి ఏరియుంచిన కూరను తరిగి, కడిగి పోపులోవేసి ఉప్పు, పసుపుగుండవేసి మూతపెట్టి ఉడికించవలెను. అది కొంతభాగము వుడికిన తరువాత వుడికిన కందిపప్పుగాని, పచ్చిపప్పుగాని వేసి కొబ్బరి తురుమువేసి బాగా వుడికినతరువాత దించవలయును. అనేకులు కూరను నీళ్లతో యుడికించి వార్చి వేయుదురు. తరువాత పై జెప్పిన విధమున కూరను తయారుచేయుదురు. ఇట్లుడికించిన యెడల కూరయొక్క పసరుపోవును, అప్పుడు అందలి వాసనయు, రుచియు, గుణమును

తగ్గును. గావున వుడికింపక కూరను తిరగవేసి మూతపెట్టుటయే శ్రేష్టము.

మెంతికూరకూటు.—పై జెప్పిన విధముగానే తరిగి బాగా కడిగి పెట్టుకొనవలయును. కంది పప్పు బాగా యుడికించి అందులో కూరను వేసి పచ్చిమిరపకాయలు, ఉప్పు, పసుపుగుండ వేసి మూతపెట్టి యుంచవలయును. అది మెత్తగా వుడికినతరువాత కొబ్బరి తురుము వేసినధనియాలు వేపినమిరపకాయలు మెత్తగానూరి వరిపిండి కలిపి అందులో పోయవలెను. పులుపు కావలసినవారు నిమ్మపండుచారు, లేక చింతపండు కొద్దిగా వేయవచ్చును.

మెంతికూర గారెలు.—మినపపప్పు నానవేసి పచ్చిమిరపకాయలు, అల్లము, ఇంగువ, ఉప్పు వేసి ఒకటిరెండుగా రుబ్బి, మెంతిహారను పొడి పొడిగా తరిగి కలిపి గారెలుచేసినయెడల గరగర లాడుచు రుచిగానుండును.

(మెంతులను) కలమందలో సందుచేసి యందులో దీనిని వేసి రెండురోజు లుంచినయెడల బాగుగా యందులోనే నానును. తరువాత దానిని మెత్తగాతట్టి నువ్వుల నూనెలోగాని, కొబ్బరి నూనెలోగాని గారెలవలె వేసి వేపి వానితో కొన్ని వాసన ద్రవ్యములను జేర్చి నూనెనుకాచి తలకు ప్రతిదినము తలకు రాసుకొన్నయెడల తలలోని చుండు మొదలైనవానిని పోగొట్టి వెంట్రుకలకు ఒక విధమైన కాంతినిచ్చి, జుత్తును పెరగనిచ్చును. కంటికి చల్లదనము నిచ్చును.

ద్వితీయ వత్సర విజయప్రయాణము.

ఆనందబోధిని ఆంధ్రగృహములందలి బాలురుమొదలుకొని వృద్ధులవరకును చదివి ఆనందించుటకు తగిన హంశములతో చిత్రములతో ప్రతి ఆంగ్లమాసారంభమునను వెలువడుచున్నది. ఆ యా గృహములందలి ప్రతివారును విరామ సమయములయందీ యుత్తమ పత్రికను చదువుచు సంతసించుచున్నారు. నూతన్మ మార్గముల ననుసరించి సుబోధలనుగావించు యీ ఆనందబోధిని మీయొక్కయు మీ మిత్రులయొక్కయు సహాయమును గోరుచున్నది. పత్రికాభివృద్ధి ఉదారులగు మీమీద నాధారపడియున్నది. వెంటనే చందాదారులై విద్యుక్తధర్మమును నిర్వహింపుడు.

# బాలరోగములు.

డాక్టర్. యస్. శేషగిరిరావు, ఎల్. ఐ. యం.

## మలబద్ధము, కడుపునొప్పి, కడుపుబ్బు చికిత్సలు.

కుప్పింటాకు రసముగాని సమూలరసముగాని బిడ్డలకు లోపలికిచ్చిన వాంతులు చేయును. విరేచనము గావించును. ఆకు నూరి గోళీకాయంత యుండజేసి దానిని గుదస్థానము లోపలికెక్కించిన బిడ్డలదారుణ మలబద్ధము నివృత్తించును.

పచ్చిగాడిదగడపాకునకు ఆముదముపూసి వెచ్చజేసి బొడ్డుకుకట్టిన బిడ్డలకు విరేచనముచేయును. క్రిములుచచ్చిపడును. ఆముదములోవేసి కాచియిచ్చిన కడుపునొప్పి నిమ్మళించును.

తమలపాకు తొడిమెను ఆముదములోముంచి బిడ్డల ఆసనమున జొనిపిన విరేచనము జేయును.

పుగాకు కాడను నున్నగగీచి ఆముదములోముంచి బిడ్డల ఆసనములో నెక్కించిన మలబద్ధము హరించును. విరేచనము చేయునుగాని కొందరికి హానిజేయును.

పొగడపండులోని విత్తులు వానిలో పప్పుతీసివేసి నూరి నెయ్యికలిపికొని కలపకగాని నూరి కణికెగాచేసి బిడ్డల యాసనముగుండ యెక్కించిన మలబద్ధము నివారణమగును. శీఘ్రముగ విరేచనమగును.

Calomel (కాలోమెల్) చంటిపిల్లలకు విరేచనము లగుటకు ఉగ్గులోకలిపి సాధారణముగ వాడెదరు. పిల్లలకు ½-1 గ్రెయిను సరిపడును. వైద్యునిసలహామీద దీనిని వాడవలయును.

Pulvis Rhei Co పిల్లలకు 4 గ్రెయినులు యిచ్చిన విరేచనముచేయును.

Grey Powder 1 గ్రెయిను యీపొడి ఆముదములో కలిపి యిచ్చినచో కడుపులోని జిగట మొ॥ పదార్థములన్నియు విరేచనములద్వారా వెళ్లిపోవును.

## మలబద్ధము తొలగించుచూర్ణము.

రూబర్బ పౌడరు 4 గ్రెయినులు, సోడియం బైకార్బొనేట్ 3 గ్రెయినులు, శొంఠిచూర్ణము ½ గ్రెయిను యిట్లు కలిపి యివ్వవలయును.

చిన్నబిడ్డలకు ఉష్ణము, మలబంధము, ఆధ్మానమునందు శంఖపుష్పి మూల గంధమును స్వల్పముగ గోరోజనము కలిపియిచ్చిన 3, 4 మార్లు విరేచనమై శిశువు కులాసాగా యుండగలదు.

బిడ్డల కడుపుబ్బినను లేక మలబంధ మున్నను కడుపునొప్పిచే యేడ్చుచున్నను ఆముదము కడుపునకు బూసి తమలపాకులకు ఆముదము పూసి వెచ్చజేసి వత్తడ మిచ్చినమంచిది.

ఉత్తివేరు నీళ్లతోనూరి పొంగించి ఆముగము యిచ్చిన విరేచనము చేయును.

కృష్ణతులసి ఆకు రసములో అల్లము రసము కలిపి యిచ్చిన కడుపునొప్పి నయమగును.

ముసాంబ్రము వేడినీళ్లలో చిక్కగ కలిపి తమలపాకుకు పూసి కడుపుకుకట్టిన బిడ్డలకు విరేచనము చేయును, ఇంగువకలిపి పట్టువేసిన కడుపునొప్పిమానును.

కడుపునొప్పి కడుపుబ్బుయందు వసకొమ్ము కొద్దిక దీపముమీద కాల్చి చనుపాలలో అరగదీసిపోసిన నయమగును. నీళ్లతో గంధము తీసికొని కాల్చి మసిచేసి కొబ్బరి నూనె లేక ఆముదములో కలిపికాని బొడ్డునకు పొత్తికడుపునకు పూయవలయు.

కుంకుడుకాయ గంధము లేపనము చేయుటచే విరేచనమగును. కాయను (నల్లపలుకులు తీసివేసి) పసుపుతో నూరి బొడ్డుకు కట్టిన కడుపుబ్బరము పోయి విరేచనమగును. అయితే చాలాసేపుంచక ¼ గంటలో కట్టు తీసివేయవలయును.

Soap (సబ్బు) చివ్వి ఆముదమున ముంచి గుదమున జొనిపి కొంచెము సేపుంచి తీసివేసిన మలబంధము తొలగును. (విరేచనమగును.)

కటుకరోహిణి మలబద్ధమునం దుపయోగించనగును. బొడ్డుకు గంధము తీసి పూసిన విరేచనమగును.

బుడ్డకాకర ఆకులుఆముదములో వేసికాచియిచ్చిన మలబంధము నివర్తించును.

ధనియాలు, శొంఠి వీటికషాయము యిచ్చిన శూలహరించును.

పిప్పళ్లు, నూరతు నల్లుప్పు, కరక వీటిని చూర్ణముచేసి పెరుగుతేటయందు వైచి పిల్లలకు త్రాగించిన శూల, అనాహవాతము నశింపజేయును.

# మాలుకుదాసు

అనువాదకుడు,
శ్రీ కూచిమంచి సుబ్బారావు.

"ప్రేమప్రచార్", "హిందూసుందరి"

అలహాబాదుజిల్లాలో తరాధూ తాలూకాలో చేరిన కడా యనే సుప్రసిద్ధ గ్రామమున మలూకుదాసు క్రీ॥ శ॥ 1631 లో జన్మమొందెను. ఇదే యీయనయొక్క తపోవాటిక, సమాధిస్థానము గూడ నై యున్నది. నేటికిని వీరి వంశమువారలిచట నూరు కుటుంబములవరకు నున్నారు. కాని గృహకలంబములవల్ల క్రమముగా దూర దూర ప్రాంతములకు వెళ్ళి వసించియున్నారు. సరాధూ యీయన వంశజుల ముఖ్యస్థానము. కడా గ్రామమున నేటికిని మలూకుదాసుయొక్క హస్తలిఖిత గ్రంథములు, మాలలు, పాదుకలు, పీఠము, ఆసనము మొదలగునవి వెలయుచున్నవి.

ఈ (కడా) గ్రామము పూర్వమునుండి నేటివఱకు నీపేరుతోనే వాడబడుచున్నది. ఇది అలహాబాదు నగరమునకు 37 మైళ్ల దూరమున పశ్చిమోత్తరపు దిశను గంగాతీరమున నున్నది. ఈయన తండ్రియగు సుందరదాసు ఒక సాధారణ స్థితిగతులుగల గృహస్థుగా నుండెను. ఆయన ఆర్థికస్థితి కూడా సామాన్యముగా నుండెను. కంబళ్ళ వ్యాపారమువల్ల జీవనము గావించుచుండెను. మలూకుదాసు అయిదేండ్ల ప్రాయము గలవాడు కాగానే తల్లిదండ్రులు తమయింటి వృత్తిపనులు నేర్ప నారంభించిరి. ఇంతియే కాక మధ్యమధ్య వీలు గల్గించి విద్యాబోధనము కూడ చేయించుచుండిరి. ఈయన యేదివినెనో అది చట్టున మననము చేసికొనుచు చెప్పినదెల్ల నవగాహన చేసికొనుచుండెను కాని ధ్యానముమాత్ర మిందు లేక మరియొక దెసకు, బర్వెత్తుచుండెను. అదేమి దైవభక్తిపంథ. ఈయన జ్ఞానము నే దుర్గుమార్గమునం బోవనొల్లక కేవలము పరమాత్మయొక్క సరళమగు భక్తిమార్గముంబట్టి నడుచుకొనుటకు నిశ్చయించుకొనెను.

ఈయన యితరబాలురవలె ఆటలు గంతుల క్రింద వ్యర్థమగు వినోద ప్రమోదములక్రింద కాలము గడుపక నిరంతరము గంగాస్నానమునకై తన గ్రామమునకు వచ్చు సాధువులు, మహానుభావులు మొదలగువారికి శుశ్రూష చేయుచు వారి సత్సంగతిలో మెలగుచు దనకింట నదేదైన లభించినయెడల గొంపోయి వారికిచ్చుచుండెను. ఈయన హృదయము గొప్ప యౌదార్య యుక్తమైనదిగా నుండెను. తల్లిదండ్రులు తనకు బెట్టినదెల్లఁ దెచ్చి బాలురకుఁ బంచివేయుచుండెను. ఈపని తల్లిదండ్రులకు గిట్టెడిది కాదు. ఈయన నిర్వ్యాపారిగానున్నచో నిటులే వృథాగా నిల్లు పట్టలేక తిరిగి పాడైపోవునని తలంచి తల్లిదండ్రులు చిన్ననాటినుంచే వ్యాపార భార మీయనతలం బడవైచిరి. నాలుగైదు చిన్న కంబళ్ళు మూటగట్టి నెత్తిం బెట్టి సంతలో నమ్మికొని రమ్మని యాజ్ఞాపించెడివారు. ఒకదినమున మలూకుదాసు సంతనుండి వచ్చుచుండగా గొందరు సాధువులు కన్పడి మీరు మలూకుదాసుగారు కారా! యని అడుగ నీయన అవును అని పల్కిన మీదట వారు మిక్కిలి యాకలిగొని యున్నాము మాకేదైన బెట్టించుము అని కోరిరి. భక్తుడగు మలూకువారిని వెంటనోడ్కొనివచ్చి యింటనున్న తల్లితోఁ దెలుపకుండగనే కళ్ళుగప్పి కొట్టులోనుంచి బియ్యము తీసి వారికిచ్చివైచెను. ఇట్టివింక బహుమార్లు తటస్థింపగా తల్లి కోపించి యాసంగతి భర్తతో చెప్పగా నాయన నేక పుత్రవాత్సల్యమున నేమియు గట్టిగా నవలేక

నాయనా! నీవు తప్పక దానధర్మములు చేసి కొనుము. ఒకటిమాత్రము జ్ఞాపకముంచికొనుము. లాభములోనుంచి నీ యిష్టమువచ్చినటుల వ్యయ పెట్టిన నేమియు గ్రోవలేదుకాని మూలధనము మాత్రము గడతేర్చరాదు అని చెప్పెను. మలూకున కీ యుపదేశము రుచింపలేదు. సాధుసేవ యెడల నభిరుచి దినదినము నధికముకాజొచ్చెను. ఇంక గార్యములేదు. ఇటుల స్వేచ్ఛాచారియై యున్నయెడల జెడిపోవకమానడని నిశ్చయించి తల్లిదండ్రు లీతనికి వివాహముచేసి యొకయర్ధాంగి నంటగట్టి సంసారబంధములో బడవేయవలెనని తలంచిరి కాని నల్లకంబళి మరేరంగును బట్టదను సంగతి వారు గ్రహింపలేకపోయిరి.

మలూకుదాసున కీబంధనములోబడుట కొంచెంతయు నిష్టములేకున్నను తల్లిదండ్రుల మనస్సునకు జాల కష్టముగా నుండునని యెరిగియున్నవాడు. దయాంతఃకరణములు గలవాడగుటవల్ల వారి కెదురాడకసరే మీయిష్టమని సమ్మతించెను.

పెండ్లియైన కొన్నాళ్ళకు నీతనిభార్య కొక బాలిక గల్గెను. కాని యీతని యంతరంగ సంకల్పముంబట్టియే నాతల్లి పిల్లలిర్వురుం గూడ నీతని సంసారబంధనముం దెంపివైచి యథేచ్ఛగా నుండుమని తెల్పి వచ్చిన చోటకేవెడలిరి. పిదప కొంచెముకాలములోనే తండ్రియు పరమపదించెను. దీనితో మలూకుదాసు సర్వస్వతంత్రుడాయెను.

ఈయన మూలమంత్రము, దయ, ఉదారభావములు, స్వతంత్రతాలోచనలు హృదయమున నావేశించెను. సాధుసమాగమువల్ల నీయన చిత్తమునందు కబీరు గురునానకు నామదేవు మాధవదాసు, ధన, గోరఖుపీపా, నవసు, మీరా, ధరము, బాలుము, సూర, పరమానంద, త్రిలోచన, దాదూ, రైదాసు నాయన చతుర్భుజ, కాలూ, ధర్మదాసు, పరమదాసు, రామదాసు, సైనాదాసు, మురారి, దరియానంద, రజ్జబు, మిర్జా, మొదలగు పరమ భక్తాగ్రగణ్యులవంటి భక్తిభావము స్థానమేర్పరపకొనెను. వారి యుపదేశములెల్ల జదివి మననము గావించుకొనుటవల్ల మలూకుదాసు వీరిలో నెవరియనుయాయియు మతావలంబియు గాక స్వతంత్రధర్మప్రవక్తగా మారిపోయెను. మన శృతి స్మృతి పురాణములను ఖురానును గూడ నొకమూలకు ద్రోసివైచి గురు గోరఖుదాసువలె నొక నవీనపంథ నేర్పాటు చేసెను. దీనికి మలూకుదాసు పంథ లేక సిద్ధాంతమని పేరు.

కడా, ప్రయాగ, పాట్నా, సీతాకోయల్ పురుషోత్తమక్షేత్రము జగన్నాథము, చిత్రకూటము మొదలగు తావులందు నీయన గద్దెలున్నవి. జగన్నాథపురిలో జగన్నాథప్రసాదము వలెనే మూలకదాసుయొక్క భోగము చేయంబడి ప్రసాదము పంచిపెట్టబడుచున్నది.

పాట.

బాబా మలూకుదాసుయొక్క హృదయమునందిట్టి యున్నతభావములు పొడసూపుచుండెను. తండ్రి పరమపదించు సరికి నీయనకు పదునారు వత్సరములు వయస్సుమాత్రమే యుండినను నేడితడొక్కడే కుటుంబ యజమాని యాటవల్ల సంసారభారమెల్ల నీయన తలనుబడెను. ఇపుడొక వంక సంసారభారము, రెండవవంక సాధుసేవాపరాయణత రెండుదెసలకు లాగ నారంభించినవి. దీనికి పర్యవసానముగా నీయన పెద్ద కంబళ్ళమూట నెత్తింబెట్టికొని బాజారునకు వెళ్ళవలసి వచ్చెను. ఒక నాడీయన వేసంగిగాడ్పువల్ల కందిపోయెను. తలలో గొప్పనొప్పి పొడసూపెను. జ్వరముకూడా ముమ్మరముగా వచ్చెను. అయినను మూట నెత్తింబెట్టికొని యింటికి మళ్ళిరి. కాని కాలు ముందుకు సాగుటలేదు. ఇక వశము దప్పి మార్గమున నొకతోటలో నొక చింతచెట్టు క్రింద మూట పడవైచి తల దానిసానుకొని పరుం

డిరి. ఆయన పరున్నతోటయు చెట్టును గూడ నేడును ప్రత్యక్షముగా నున్నవి. ఆయాసమువల్ల గాఢమగు నిద్రలో బడిపోయిరి. అది వట్టి నిద్రగా లేదు, ఒక మహాశుభకారణమగు సంఘటనై గొప్ప యుద్బోధకారణమయ్యెను. ఆకాలమున దారిగొట్టువాండ్రు తగ్గలును ముచ్చులవాండ్రు విస్తారముగా బాధ గల్గించుచుండిరి. దాసు ఘోర నిద్రలో నుండుట కనిపెట్టి దోపిడికాండ్రు మెల్లగా వచ్చి యాయన మూట లాగికొన నిశ్చయించి వచ్చుచుండిరి. కాని యింతలో నచటికి వేరొక బలశాలి యగు మహాపురుషు డొకడు వేరుదెసనుండి వచ్చుట కానిపింపగా వారు పారిపోయిరి. ఆవ్యక్తి నిద్రించు మలూకుదాసుని లేపి మలూకూ! లెమ్ము ఇంటికి వెళ్ళుము. నేను నీమూట ఇంటికి దెచ్చిపెట్టెదను. లేకున్నచో నిచట దొంగలు నిన్నుగొట్టి మూటయెత్తుకొని పోయెదరు అని చెప్పెను. మలూకుదాసు తన్నా యపరిచయుడు పేరుపెట్టి పిలుచుటయు, నాతని రూపము రంగు ఆకృతిభావము గాంచి యాశ్చర్యపడెను. అంత సహానుభూతితో తన్ను హెచ్చరింపుచున్న పురుషుడెవరో యాయన గ్రహింపజాలకపోయెను. కాని సరళభావముతో అన్నా మూటతెచ్చిపెట్టుట కేమి పుచ్చుకొందురు అని అడిగెను. ఒక అర్ధణా అనిచెప్పెను. నేను దాని కింకొక దమ్మిడీకూడా అదనముగా నిచ్చెదను అని దాసు పల్కెను. వెంటనే ఆయన మూట నెత్తిందాల్చి మలూకుదాసు తల్లికి వప్పగించి కూలియడిగెనట. యితనెవరో కంబళ్ళు కొన్ని తీసికొనలేదుగదా యని సందేహించి మలూకు వచ్చేవరకు నుండుమని ఆపివైచెను. ఆమె లోపలికివెళ్ళి డబ్బులుతెచ్చే లోగా నా వ్యక్తి అంతర్ధాన మయ్యెనుం.

మలూకుదాసు యింటికివచ్చి తనమూట యథాప్రకారముగా నచట నివ్వబడి యుండుటయు నా పురుషుడు కానుపించక మాయమౌటయుఁ గాంచి అకటా! నేనెంత మోసపోతిని! ఎంత మూర్ఖుడనైతిని! నాశ్రమయు వచ్చిపడు నాపదయు గాంచి సర్వరక్షకుడగు పరమేశ్వరుడే కూలివాని రూపమున వచ్చెను. సందేహ మావంతయు లేదు అని తెలిసికొని విచారించి మరల నా మహామహుని దర్శనము చేయువరకు నన్నపానములు ముట్టనని గట్టిదీక్ష వహించి మూడు రాత్రింబవళ్ళు కఠినోపవాసముండెను.

ఏరూపముగా పరమాత్ముడు బుద్ధునకు బోధివృక్షముక్రింద జరామరణ వ్యాధులనుండి ముక్తుఁడగుటకై నాల్గు ఆర్య సత్యములయొక్క జ్ఞానముగా నావిర్భవించెనో ఆదేవిధముగా మలూకునకు గదిలో వాస్తవముగా బ్రహ్మ తత్వజ్ఞాన ప్రాప్తిరూపముగా నావిర్భవించెను. దానితో దాసుయొక్క హృదయపటలము తొలగిపోయినది. అంతరాత్మలో తత్వజ్ఞాన తరంగములు ఉద్భవింప దొడంగినవి. దివ్యదృష్టివల్ల నాయనకు జగత్తంతయు గరతలామలక మాయెను. ప్రత్యక్షమయ్యెను. నేను నీవు నాది నీది అనే భేదభావము లంతరించెను. అపుడీ సాఫల్యతా గానము నాలాపించుచు గదినుండి బయటికి వచ్చెను. అపుడాయన మూర్తివంతము గాంచి యెల్లరు నబ్బురపడ జొచ్చిరి. బాబా గారపుడీ కీర్తన పాడదొడగిరి.

నాటినుండి సంసార ఝంఝాట మంతయు దెగిపోగొట్టుకొనుటవల్ల మలూకుదాసు బాబా మలూకుదాసుగా మారెను. క్రమముగా దేశదేశాంతరములవరకు నాయన ప్రఖ్యాతి వ్యాపించినది. దయ ప్రేమయను రెంటియొక్క ప్రచారమే నాయన ముఖ్యోద్దేశమై యుండెను.

జాతిభేదము వర్ణభేదము ధర్మభేదము అను మూడును బాబాగారికి ఘోరవిరోధులు ఇచ్చక మన్నచో నాయనకు పరమ అసహ్యము. ఆయన నిర్భయముగా దయయుపదేశములు చేయుచుండెడి

వారు. హిందువుడగు గాక మహమ్మదీయుడగు గాక యిర్వురిడంబాచారములం గూర్చి గొప్ప యాక్షేపణ చేయుచుండిరి. పరోపకారమునకై నిరంతరము గొప్పయత్నము చేయుచు మార్గములు బాగుచేయింపుచు కాలువలకు వంతెనలు అడ్డకట్టు వేయింపుచు, విధవాంగనలకు అనాథులకు పరదేశీయులకు సాధులకు రోగులకు భోజనము బట్టలు ఔషధములు పంచిపెట్టుచుండెడివారు. హిందూ మహమ్మదీయులనే భేదభావ మావంతయు లేక యిర్వుర నొక్క దృష్టితో చూచెడివారు. యీ కారణమువల్ల పామరులు పండితులు సామాన్యులు రాజకార్యజ్ఞులు నీయన సాదర దృష్టితోఁ జూచి గొప్ప గౌరవ మొసగుచుండిరి. ఆకాలమున విశాలభావము ఉదరాశయముగల వ్యక్తి యెవరు నాయన నెఱుగనివారుగాని ప్రతిష్టాదృష్టితోఁ జూడనివారు గాని లేకుండిరి.

కడా గ్రామములో జనసాధారణములో నీయన ఖాజాఖురఖు అనునొక మహమ్మదీయ ఫకీరు కిసనుకాలమువారని యొక భ్రాంతి వ్యాపించియున్నది. ఇది చరిత్రకు విరుద్ధము. ఏమనగా 17 రంజాను 695 హిజ్రీ అనగా 1353 విక్రమార్క శకములో ఆయన విద్యమానులై యుండిరి. ఆయన అల్లాయుద్దీనుకి నాశీర్వచన మొసగుటవల్ల నాతను తన పినతండ్రియగు జలాలుద్దీను ఖుర్జీని సంహారింపగల్గెనని ఫరిష్తా వ్రాసినాడు. ఖ్వాజా ఖురఖు 27 జులై 1296 క్రీ॥ శ॥ లో నుండెను. బాబా మలూకదాసు 1694 క్రీ॥ శ॥ నాటివారు. ఖ్వాజాఖురఖు యొక్క సమాధి కడాలో సీతల బనియా యింటిదరి నున్నది. ఖ్వాజాఖురఖుయొక్క సమాధిమార్గమున నొకకాలువ యుండెను. అది నగరమువైపు చొరుచుకొని రానారంభించెను. బాజారులోని చాలాభాగము ఆకాలువవల్ల తెగి పడిపోయెను. దయార్ద్ర హృదయులగు బాబాగారు దాని నాపివేయుటకై యొకకట్టు కట్టింపనారంభించి దానికై విరిగి పడిపోయిన కోట గోడలు మొదలగువాని యిటికలు రాళ్ళు తెచ్చి యుపయోగించిరి. అందులో పడిపోయిన యొక మసీదురాయి కూడా తెచ్చిపెట్టబడెను. సరే యింకేమున్నది మహమ్మదీయు లొక్కమ్మడిని లేచినారు. మలూకుదాసు ఖ్వాజాఖురఖు గారి కాలువ కప్పివేయుచు నందుకై మసీదురాయి కూడ త్రవ్వి తెచ్చి కట్టులో బెట్టినాడు అని సుబేదారుతో పిర్యాదుచేసిరి. ఆయన బాబాగారి సద్వర్తన, శాంతభావము బాగుగ నెరింగినవారు కాన వీరివలలో జిక్కి తొందరపడక బాబాజీని పిలిపించక విమర్శనకై స్వయముగా తానే నాయనయింటికి వెడలెను. అపుడు వారిర్వురకును ఫకీరుల దర్వేషుల లక్షణములపైని చర్చ జరిగెను. ఆ సమయమున బాబాజీగారు సత్యమైన అబద్ధమైన దర్వేషుల తారతమ్యముం దెల్పుచు

1 దర్దమంజు దర్వేషుహై చేదర్దుఖపాయీ అనగా దయావంతుడు యతి నిర్దయుడు కటికవాడునై యున్నారు.

2 తనవారిని పెరవారిని నొక్కరీతిగా జూతురు.

3 మేకయేమి గోవేమి తనవేయని భావించును.

4 అన్నిటిరక్తము నొకటేయని ప్రభువాజ్ఞ పించును.

5 ఆకటిగొట్టుకి నన్నము, పిపాసితునకు జలము యిచ్చును, అతడేదైన సన్నిధి కర్హుడు

6 ఆకాశమైన భూమియైన స్వర్గమైన నరకమై నిర్దయాళున కేదియు స్థానముకాజాలదు అని తెల్పెను. నిజమైనన్యాసుల యీ లక్షణము గాంచి సుబేదారు తెల్లబోయెను. కాని ఆయ క్షేమాభిలాషియై అయ్యా! యీపురములోనే ముల్లాలు తమకు విరోధులై యున్నారు అనెను బాబాజీ నవ్వి అయ్యా వారు నాకు విరోధుల గారు, సత్యధర్మమునకు విరోధులు. వారు అజ్ఞుల కూడాను. ఏమనగా ఉపకారకార్యములో వా

యోచనలు ధర్మమునకు వ్యతిరేకముగా నున్నవి. పరమాత్ముఁడు గుడి మసీదు తీర్థము మొదలగు హద్దులమధ్య నిర్బంధింపబడినవాఁడుకాఁడు. అతను వానిలో నున్నాఁడుకాని ఆయనస్థానము ముఖ్యముగా మానవుల హృదయమై యున్నది. గుడి మసీదు విరిగిపోవుచో నాతని కేమియు గ్రోవ రాదు. ఆ పౌరుష దీన నిస్సహాయ దుర్బలజీవులకు క్లేశము గల్గించువారిపై గొప్ప దెబ్బపడుచున్నది అని పరమాత్మునిగూర్చి యిట్లు చెప్పిరి.

1 హై హుజూర్ నహీ దూర్ హమా అజా భర్ పూర్,
2 జాహిర్ జహీన్ జాకా జహూర్ పుర్ నూర్
3 బేసబూహు బేనమూన్ బేచుగూన్ ఓస్తు.
4 హమాఓస్తు హమా అజోస్తు జాన్ జానాన్ దోస్తు.
5 పబోగోజా జిక్రుఫిక్రు హీ మేఁ మసగూల్.
6 తిసీదర్గాః బీచ్ పర్ హై ఖజూల్
7 సాహిబ్ హై మేరాపీర్ ఖుదరత్ క్యా కహియే.
8 కహై మలూకు బందా ప్రనామ్ తాకీ రహియే.

ఆ ప్రభువు దూరమందులేడు. స్వర్గస్థలములందు పరిపూర్ణుడై ప్రత్యక్షుమై జేయుడై పూర్ణ తేజోవంతుడై యున్నాడు. ఆయన నిరాకారుడు, అనుపముడు అనర్ణనీయుడు సమస్తబ్రహ్మాండము ఆయన వికాసము, ఆయనలో సమస్తబ్రహ్మాండము తన్మయమై యున్నది. ఆయన సకలజీవులయొక్కయు శ్రేయోభిలాషి అహర్నిశలు ఆయన ధ్యానచింతలో మగ్నుడనై యున్నాను ఆయనయే నాగురువు. ఆయన మహాశక్తిత్వము చెప్ప శక్యముగానిది. ఆయన నీశరణుజొచ్చుటవల్ల కళ్యాణము చేకూరును అని అర్థము.

ఆ యధికారి బావాజీయొక్క వాక్యములు విని కోయ్యబారిపోయెను. మీదుమిక్కిలి కొంతకాలము నీయన సేవాశుశ్రూష చేయుచుండెను.

మలూకు బావాజీగారిని గలిసికొనుటకై ఘోరఖు పంథాను యాయియగు మురారిస్వామి 400 మంది శిష్యులతో ప్రయాగనుంచివచ్చెను. ఆయనను బావాజీగారు యథోచితముగా నాదరించిరి. అటుపిమ్మట వల్లభాచార్యుని మునిమనుమడు విఠలనాథుని మనుమగు భావూసాధుని పుత్రుడునగు దేవనాథుడు కడా గ్రామమునకు వచ్చెను. బావాజీగారు ఆయునస్థానమునకు దగినట్లుల గౌరవించిరి. ఈయన చెంతకు నిరంతరము బ్రాహ్మణులు వచ్చుటయు ధర్మచర్చగావించుటయు జరుగుచుండెను. బాబాజీగారియొక్క స్వతంత్రభావములు సదుపదేశములు మహాప్రవాహముంబోలు వాగ్ధోరణితో బ్రవహింపుచుండెను. కాని ఆ పండితులకు పండితులకు పూజారులకు నీయన భావములు సమ్మతములు గాకుండెను. వ్యర్థముగా తర్కములోదిగి వితండవాదము చేయుచుండిరి. వారికి సత్యాసత్యములతో నిమిత్తమేమియులేదు. వారు పూర్వసిద్ధాంతములం బట్టుకొని వ్రేలాడువారై యుండిరి. వారికి వ్యతిరేకముగా నెట్టి సత్యవిషయమైనను వినుటకు నిష్టములేకయుండెను. వారు ప్రత్యేకము వాదించి కయ్యము పెంచుటకొరకే వచ్చి చతికిలఁబడి కూర్చుండేవారు. అదిగాంచి వినికి బావాజీగారు అయ్యా! నాయోజనలు నా సిద్ధాంతములు నావి. మీకు రుచించితే అవలంబించండి లేకుంటే మానండి, వ్యర్థవాదములక్రిందట నాకాలము బోగొట్టకండి, నాకు జయాపజయములలో నేమియుఁ బ్రమేయములేదు. అని యొక పదము రచించి తెల్పిరి.

---o---

# మడత రాటము

శ్రీ కందికొండ వీరభద్రయ్య.

ఎక్కడకు వెళ్లినను తమరాటమును తమతోకూడ తేలికగాను సులువుగాను తాము స్వయముగా తీసుకొని పోవుటకు వీలుగా స్వల్పసొమ్ముతో యెవరికివారు యీ క్రింది విధముగా రాటమును చేయించుకొనవచ్చును. మామూలు రాటము యొక్క కర్రయాకులకు బదులు యినుపకొట్లలోనుండు ౧౦ నెంబరు కళాయితీగె తెచ్చి ౨౬ అంగుళముల పొడవుగల యెనిమిది ముక్కలను తెగగొట్టి ప్రతిముక్కయు మధ్యకువంచి సమకోణముగా యుండునట్లు చేయవలయును. కోణము లగాయతు మూడంగుళముల దూరములో యుంగరము లేర్పడునట్లు లోపలకు కోణము క్రిందకు రెండుభుజములు ఒకదానికొకటి సమదూరములో నుండునట్లు వంచవలెను. భుజముల చివర అంగుళమున్నర దూరములో సమకోణము లేర్పడునట్లు రెండుచిగుళ్లను లోపలకి వంచవలెను. మామూలు అడ్డ తయారుచేసి అడ్డయొక్క రెండుప్రక్కల ఒక్కొక్కప్రక్క యెనిమిదేసి రంధ్రములు అంగుళమున్నర లోతుగా రెండుప్రక్కల రంధ్రములు జవాబుగానుండునట్లు పొడువవలెను. ప్రతియాకుయొక్క రెండుకొనలు అడ్డయొక్క రెండుప్రక్కల జవాబుగానుండు రెండురంధ్రములలోనికి యమర్చి యెనిమిది యాకులు అడ్డకు బిగించవలెను. పైభాగమందుండు రెండు యాకులు అడ్డరంధ్రములకు అరంగుళము దూరములో అభిముఖముగా వెలుపలకు వంచినయెడల ఈ వంపు నొకదానినొకటి తన్నిపట్టు ఆకులను బిగిగానుంచుట కాధారమగును. ఎనిమిది యాకులు సమదూరములో నుండునట్లు కొంచెము లావుదారముతో కట్టి దారము చివర నొకకొక్కెముచే చిగురుయాకు పట్టునట్లు చేయవలెను. ప్రతియాకుచివరను యుండు రెండు యుంగరములకు ఒకదారము నాలుగైదు పేటలుగాకట్టి యీ దారములపైననే కదురుత్రిప్పు సూత్రము తిరుగునట్లు చేయవలెను. త్రొక్కుడుపీట మధ్యకుకోసి అడుగున మడతబందుతో బిగించవలెను. ఆకులన్నిటిని మడచి నిలువకొయ్యల మధ్యకుజేర్చి కట్టివేసి త్రొక్కుడుపీటనుగూడ తీసి మడచి నిలువకొయ్య ప్రక్కనుంచి కట్టివేసినయెడల రాటమంతయు ౧౬×౧౨×౨ అంగుళముల చిన్న చట్రముగా యేర్పడును. రెండువీశెల బరువుండును. అడ్డ అడుగుపీటయును ౨×౨

అం; నిలువుకోయ్యలు, త్రొక్కుడుపీట, చవలపీటయును ౨×౧ అం; కమ్ములతో చేయించవలెను.

| | | | రు. అ. పై. |
|---|---|---|---|
| మేకుకఱ్ఱ | ... | ... | ౦—౧౨—౦ |
| యినుపటీగ | ... | ... | ౦— ౪—౦ |
| యినుపయిరుసు కమ్మరం సహా | | ... | ౦— ౨—౦ |
| స్క్రూ మేకులు | ... | ... | ౦— ౨—౦ |
| పెద్దబందు | ... | ... | ౦— ౨—౦ |
| వడ్రపుపని (చేత) | ... | ... | ౧— ౦—౦ |
| | | మొత్తం. | ౨— ౬—౦ |

మొత్తముగా పదిరాటములు పైగా చేయించినయెడల యీ యంచనాకు మూడునాలుగణాలు తక్కువకే కిట్టును. శాంపిలు కావలెనని కోరినవారికి ఒక్కొక రాటముమాత్రము వి. పి. గా పంపుదుము. యెవరికిని ఒకటికంటె యెక్కువ పంపబడవు.

| | | రు. అ. పై. |
|---|---|---|
| పైన వివరించినప్రకారం రాటం ఖరీదు | ... | ౨—౬—౦ |
| పేకింగు కఱ్ఱ గుడ్డసహా... | ... | ౦—౮—౦ |
| రైల్వేస్టేషనుకుచేర కూలి సాదర్లు | ... | ౦—౪—౦ |
| రైల్వేరశీదు రిజస్టరు పోస్టేజి | ... | ౦—౩—౦ |
| వుత్తరము పోస్టేజి ... | ... | ౦—౧ ౦ |
| | మొత్తం. | ౩—౬—౦ |

ఈ మొత్తములో ఆరుఅణాలు తగ్గించి పై ఖర్చులన్నియు మేమే భరించి మూడురూపాయిలకు మాత్రం వి. పి. గా పంపుదుము. కావలసినవారు తమ సమీప రైల్వేస్టేషనుపేరు వ్రాయవలెను. వర్తకులును దేశాభిమానులును యీరాటములను తమ గ్రామములలోనే చేయించినయెడల పేకింగు పోస్టేజి రైల్వే వగైరా ఖర్చులుండవు గనుక తక్కువధరకే అమ్మి లాభము పొందవచ్చును.

శ్రీ చెళ్లపిళ్ల. వేంకటశాస్త్రి

# సద్గురు వర్యుని సంస్తుతి.

తిక్కన సత్కవి తీయని కైతతో,
గ్రామముల్ గైకొను గల్గునాడు,
శ్రీనాథకవికులశ్రేష్ఠుండు, కనకాభి
షేకమునొ్ంది, తా జెలగునాడు,
పెదన యంఘ్రికిబ్రీతి 'రాయలు' గండ
పెండేరము న్గోరి వేయునాడు,
పినవీరభద్రుండు పెద్దయైశ్వర్యమున్,
భూపతివర్యుచేఁ బొందునాడు,

తే॥ గీ॥ ఎట్టి యుత్సాహము కవుల నెలమికొనెనో,
అట్టి యుత్సాహము కవుల నలమికొనగ
మత్స్యపురి నేలి యంఘ్రికి స్మాన్యులెలమి,
గండపెండేరమున్ కసి గారవించి,
జయముగాంచిరో! యా ఘనున్ సంస్మరింతు॥

సీ॥ 'మృచ్ఛకటిక' స్జాపి ముచ్చట పోకడన్
కవిరాజనెడుకీర్తి గాంచెనెవరు,
'శతవధానవిధాన సందర్భములనెల్లఁ,
గరుతలమ్మున నుంచగల్గెనెవరు,
రసవత్తరమ్ముగా రచియించి, "భారత
గ్రంధముల్" విఖ్యాతిగాంచెనెవరు,
గురుభక్తిఁ గఱపంగ సరళమా శైలితో,
'గీరతమ్ము' వ్రాసి, గెల్చెనెవరు.

తే॥ గీ॥ వ్యర్థమగు వాదన లొనర్చునట్టి వారి
డంబమణఁగించి, బిరుదులఁ దాల్చెనెవ్వ
రట్టి గురువర్యుఁ బూజింతు స[illegible]నంబు,
శబ్ద సౌష్టవ మొసగగా శాశ్వతముగ.

ఇట్లు: శిష్య స,
ముళ్లపూడి - నాగేశ్వరరాయ శర్మ.

# దిమిలడ చంపకేశ్వరాలయములోని శిలాలిపి.

శ్రీ లక్ష్మీనారాయణ హరిచందన జగద్దేవు రాజాబహద్దురు.

టెక్కలి గ్రామమునకు పూర్వదిక్కున నాలుగు మైళ్ల దూరములోనున్న దిమిలెడగ్రామములో అనతియెత్తుగల పతనోన్ముఖశివాలయముగలదు. ఆ శివాలయద్వారంబున అనంతవర్మ దీపదానము చేసినట్లు శాలివాహనశకము 1063 అనగా క్రీస్తుశకము 1141 సంవత్సరముగల ఒక శిలాశాసనము గలదు. అందుచే యీ శివాలయము అతనికి పూర్వమే నిర్మాణింపబడినట్లూహింపవలెను. ఈ లిపి అనంతవర్మఖోదితము చేయించుసరికి "దిమిలడ" గ్రామమునకు "దిమిలెగోడో" యని పేరు వుండవచ్చును. ఈ "గోడో" యను పదమునకు ఉత్కళమున "కోట" యని అర్థము. ఈ దిమిలడగ్రామ సమీపముననున్న గ్రామముపేరు "ద్యోళోపాదారో" ఈ "పాదారో" అను పదమునకు ఉత్కళములో "మెట్టుగడ్డ" యని అర్థము. పూర్వము ఈ గ్రామము మెట్టుగావుంది సదరు దేవాలయము సమీపమున వున్నందున "దేవుళోపాదారో" అని పేరువచ్చియుండవచ్చును. ఈ చంపకేశ్వర దేవాలయము నిర్మాణమగుసరికి యీ దిమిలెడగ్రామమునకు దేవుళోగోడో యని పేరువుండవచ్చును. ఉత్కలములో "దేవుళోగోదో" అనగా దేవాలయముగల కోట యని అర్థము. ఇచ్చట ప్రాచీనకోటయొక్క భగ్నావశేషములుకూడ కనబడుచున్నవి. ఇంతే కాక యిచ్చట సైన్యాధిపతులు కొందరు శ్రీకూర్మము వెళ్లి అచ్చటదానములు చేసినట్లు కొన్ని శిలాలిపులుగలవు. అనంతవర్మకాలమున ఈ పై శిలాలిపి ఖోదితమగుసరికి సదరుగ్రామము పేరు అపభ్రంశమై "దిమిలెగోడో" యనుపేరు వచ్చినది. ప్రస్తుతము ఈ "దిమిలెగోడో" నామములో 'ల' అను అక్షరమునకు 'ఎ' కారమున్ను 'గో' అను అక్షరమున్ను 'డో' అను అక్షరమునకు 'ఒ' కారమున్ను లోపమై "దిమిలడ" అయినది.

ఈ దేవాలయము శిల్పరేఖ కార్యమైయున్నది. సాధారణముగా శివాలయముల శిఖరములందు త్రిశూలముండునుగాని ఈ శివాలయమునందు లింగముంచబడినది. ఈ దేవాలయము పశ్చిమాభిముఖమై యున్నది. ఈ దేవాలయముయొక్క దక్షిణపుగోడయందు 14 పంక్తులుగల శిలాలిపి గలదు. ఈ శిలాలిపి ప్రాచీన దక్షిణ శైలిబ్రాహ్మీలిపిని ఖోదితమైయున్నది. ఈ దేవాలయ మధ్యమున శివలింగమున్ను దుర్గావిగ్రహమున్ను వున్నవి. శివలింగము కొంత విరిగియున్నది. దుర్గావిగ్రహముకూడ కొంత భాగము ఛిద్రమై యున్నది.

లిపియొక్క పాఠము:—

1. స్వస్తిశ్రీ దిమిలె + + చంపకే
2. శ్వరకృపాయ ౧ పుత్రఫలా
3. త్యర్థం ౨ కాంతిశామలాఖ్య
4. సత్నిహితప్రణ్యాజ్ఞన,

౧ కృపయా ౨ ప్యర్థం (ఈ ప్రకారము చదువవలెను.

5. అఖండలార్తినీషాన్ పంచప్రా
6. జ్వలదన్నంతవర్మ
7. స్వస్తిశ్రీ శకవరసంవత్
8. 1063 కన్యమాసద్వాదశి
9. + + + +
10. + మసర్వయ (జ్ఞసూ) త్రః
11. దుర్గాక్షపత్నీసహిత
12. చంపకేస్వ * రః (ఆర్య)
13. ర్చన (లోభం) కృత్వాకళింగ (న్గ)
14. శే + + + +

శిపియొక్క అనువాదము:—

స్వస్తిశ్రీ దిమిలెగోడో గ్రామములోనున్న చంపకేశ్వరుని కృపవలన పుత్రఫలప్రాప్తి కోరికతో అనంతవర్మవలన కాంతిశామలనామక పత్నీసహితము పుణ్యార్జన నిమిత్తము అఖండదీపములు అయిదుయివ్వబడినవి. స్వస్తిశ్రీ శాలివాహన శకము 1063 సంవత్సరమున క్రీస్తుశకము 1141 సంవత్సర కన్యమాస కార్తీక శుద్ధద్వాదశి ఈశ్వరుడు సర్వయజ్ఞసూత్రమున ప్రకాశించుచున్నాడు. దుర్గానామక పత్నీసహితం ఆర్యులు అర్చనచేయు ఆశచే కళింగనగర రాజ్యమున నివాశితులై యున్నారు.

పూర్వము యీస్థలమున కోటవుండి అనేకమందితో కూడుకొనియున్నదనిన్ని ఈశివాలయము ప్రధాన దేవస్థానముగాను వుండెను. అందుచేత కళింగాధీశుడగు అనంతవర్మ కాంతిశామల నామక పత్నీసహితం యీశివుని పుత్రకామనకొరకు ఆరాధించియుండెను. ఈ దిమిలాడగ్రామ సమీపమున "దీపావళి" అనే గ్రామమువున్నది. పైని ఉదహరింపబడిన అయిదుదీపములు నిమిత్తము ఈ గ్రామము యివ్వబడియుండుటచే దీపావళియను నామమువచ్చినదని వూహింపవచ్చును. ఈ కాలమున అనగా 1141 క్రీస్తుశకమున శాంతిశామల రాణికి అని యంక భీమరావుతో దేవుజన్మించుటచే ఆ అఖండలార్తి దానముసరిగా ఆమె గర్భవతి అయివుండవచ్చునని వూహింపబడుచున్నది. కారణమేమనగా చోడగంగదేవుకు అనేకమంది కుమాళ్లుగలరు. వారిలో మధుకామార్ణవుడు తండ్రి తదనంతరము 9 సం॥ లున్ను వీని తర్వాత రాఘవచక్రవర్తి 15 సం॥ లున్ను వీని తర్వాత రాజరాజదేవు 25 సం॥ లున్ను వీనితర్వాత ప్రథమ నర్సింగదేవు 17 సం॥ లున్ను రాజ్యముపాలించిరి. వీరియావన్మంది తర్వాత కాంతిశామల పుత్రుడు అనియంకభీముడు రాజ్యముచేసెను. ఈ అనియంకభీముడు క్రీ॥ శ॥ 1212 సం॥ మున శింహాసనమెక్కి 1239 సం॥ మున మరణించెను. ఈ రాజత్వ సంవత్సరములు నర్సింగ తామ్రఫలకములోనున్నవి.

కళింగదేశమునకు దక్షిణముల ప్రదేశము ద్రమిళదేశము (ద్రావిడ) అగుటచేతనున్న యీ దిమిలెగోడో శిలాలిపియందు ఆర్యార్చన నిమిత్తము శివుడు వున్నట్లు వ్రాయబడియుండుటచేత అప్పటికి యీ ప్రాంతము ఆర్యులచే కూడుకొని వున్నట్లూహింపవలెను. శివలింగముపై యజ్ఞసూత్రరేఖ వుండుటచేత శివుడు సర్వయజ్ఞ సూత్రధారుడై వున్నట్లు వ్రాయబడియున్నది.

* శ్వ (ఈ ప్రకారము చదువవలెను.

# టర్కీషు స్త్రీల ప్రస్తుతస్థానము.

శ్రీ ఏ. వి. రామచంద్ర.

స్త్రీ సబల; పురుషునితోపాటు సమానహక్కులు గలది; యెట్టివ్యాపారము నందును పురుషునికి తీసిపోదు; స్త్రీకి స్వాతంత్ర్యమివ్వవలెను; అను పలుకులు దిగంతములవరకు మారుమ్రోగుచున్నవి. మహిళాసభలు అచ్చటచ్చట నెలకొల్పబడి తీవ్రప్రచారము సల్పబడుచున్నది. ఈసంచలనాఫలితముగ అనేక దేశములందు స్త్రీలకు నేడు గౌరవస్థానము లభించినది. వాటిలో టర్కీ యొకటి.

టర్కీ స్త్రీల ప్రస్తుతస్థానము నరయవలెనన్న, సుల్తాను అబ్దులు హమీద్ కాలమున టర్కీ యెట్లుండెనో తెలిసికొనుటవసరము. ఇట్లు పోల్చి చూచిననేగాని ప్రభుత్వపు మార్పుదలవలన టర్కీషుస్త్రీల జీవితములందు గల్గిన మార్పుల నిజస్థితిని తెలిసికొనుట కష్టము.

ఐరోపా మహా సంగ్రామకాలమున యెట్టి కష్టతమమగు కార్యమునైనను తాము చేయగలమని ఆంగ్లయువతులెరింగి, పురుషులతో సమానహక్కులకై నడుముకట్టి పోరుసల్పనొడంగిరి. అట్టిసమయమున టర్కీ స్త్రీ లింకను ముసుగులందు దాగుకొనుమూతలాడుచుండిరి. అపుడప్పుడే రాజ్యాంగ దాస్యశృంఖలముల ద్రెంపుకొనుటకై టర్కీవారు ప్రయత్నించుచుండిరి. అందువలన వారు తమ స్త్రీల స్వేచ్ఛనుగూర్చి తలపోయుటకైనను లేకుండినది. టర్కీ స్త్రీలకు సంఘమందు, ప్రజాపరిపాలనాది విషయములగాని, రాజకీయ విషయములందుగాని యెట్టిస్థానము లేదు. గృహములవదలి యొంటరిగపోరాదు. పోయినను గుంపులు గుంపులుగ పరస్పర సంభాషణలు సైతములేక, వెడలుదురు. తమపురుషులతో వెడలుటకు సాహసింపరు. తమపురుషులుమాత్ర మితరపురుషులతోగాని ఆంగ్లయువతులతోగాని విహారమునల్పుదురు. వారి యంతఃపుర జీవిత మింకను దుఃఖభాజనము; వారు చెఱయందుండిరనియే చెప్పవచ్చును. వసించుచోటు ప్రశస్తమైనది కాదు. స్త్రీపురుషులమధ్య యెడబాటు అను తెర. ముసుగు సర్వాత్మకంబగు లోక

మునే వారి కంటబడనిచ్చుటలేదు. కీర్తనారతో చేసిన యామాసుగు, కంఠమంటలు, అత్యుష్ణము మొదలుగాగల వరముల ప్రసాదించెను.

అబ్దుల్ హమీద్ సుల్తాన్ పూర్వాచారపరాయణుడు గాన అతని పూర్వీకుల పలుబడిలోనున్న స్త్రీల స్వేచ్ఛను తనపాలనలో తగ్గించెను. పురుషుడు బహుభార్యల స్వీకరింపవచ్చును. నాకు నీవక్కరలేదను ఒకమాటచే వివాహబంధము త్రెంపి విడాకు లివ్వవచ్చును. తోడనే వేరొక స్త్రీని వివాహమాడవచ్చును. స్త్రీలు పశుప్రాయలు బానిసలు నైయుండిరి. మంచియజమానుల సంపాదించి యుంచుకొనుట వారి విధియైనది. వివాహమందు వారికి స్వేచ్ఛలేదు. ఎవడైననుసరే, వయసు, గుణము, రూపము, విద్య భేదములను పాటింపక స్త్రీలకు తలిదండ్రులు వివాహము గావించుచుండిరి. పరిస్థితు లీరీతి నుండునపుడు స్త్రీల ఆర్థిక స్వేచ్ఛను గూర్చి కలగాంచుట హాస్యాస్పదము.

స్త్రీవిద్య అడుగంటియుండెను. బాలికలు పాఠశాలలందుచదువుట కవకాశము లేదు. అంతఃపురమునందే లభించిన విద్యతో తృప్తిచెందవలెను. ధనికులు మాత్రము కొందరు తమకుమార్తెలకు విద్యచెప్పుటకు ఐరోపియను ఉపాధ్యాయినుల నేర్పాటు చేసిరి. కొందరు పిల్లలు ఫ్రెంచి మాట్లాడుట వ్రాయుట నేర్చిరి. ఇట్టి కలయిక వలన విశాలభావము లుత్పన్నములైనవి. ఇతర దేశములందలి పరిస్థితులు కండ్లకు పొడగట్టినవి. తమ హైన్యస్థితిని గురుతించిరి. అసంతృప్తియు హృదయమునందు తిరస్కారము నుదయించినది. పాశ్చాత్యవనితల సుఖమును తమకష్టములను దలచి యీనూత్న భావోద్రేకులగు టర్కీ యువతులు లోలోన కుమిలిపోవుచుండిరి.

టర్కీస్త్రీలు ఒకవిధమైన స్తబ్ధతగల్గి లోలోన తిరస్కారభావముల పెంపొందించుచుండిరి. అంతఃపురనివాసము, బహుభార్యాత్వము, తద్వారాగల్గు దూషణ, సాంఘిక ఆర్థిక దాస్యము వారికి కంటకప్రాయములు. వీటినుండి విముక్తి చెందవలెను. తమకోర్కెను బయటచెప్పలేరు, మరువను మరువలేరు. కాబట్టి వీరికిని వీరితల్లులకును అగాధమేర్పడెను.

ప్రభుత్వము మారినది. నూతనముగ టర్కీ జన్మించినది. టర్కీ స్త్రీలస్వేచ్ఛ కిది ప్రారంభము. యావననాయకులు, తమస్త్రీలు సాంఘింకదాస్య శృంఖలములచే

బంధింపబడినచో దేశస్వాతంత్ర్య మేర్పడదని గ్రహించి వారిస్వేచ్ఛకై పాటుపడ నారంభించిరి. స్త్రీల స్వేచ్ఛకు ముఖ్యపరికరము విద్య. పాఠశాలలను స్థాపించిరి. హలీదా, నాకీహానం మొదలగు కాంతామణులు తమ సోదరీగణము యొక్క భావి జీవితము రూపుమెందుటకు ప్రయత్నించుచుండిరి.

స్త్రీ లీ యవకాశమును ఉపయోగపరచుకొనలేదు. అధికసంఖ్యాకులు యూరోపియను యువతులవలె బొత్తుగ నూతనములైన మార్పుల సేవగించుకొను చుండిరి. ఇదిగాక మతవైరాగ్యము చెలరేగుచుండెను. వీరిమనసులను త్రిప్పినచో అభివృద్ధిగాంచుట సులభము. నూతన టర్కీజననముచే స్త్రీలు స్వేచ్ఛగ సంచరించుట కధికారము కల్గెను. టర్కీ రాజ్యాంగ ఉద్యోగీయులు తమభార్యల నితర దేశములకు గొంపోవుచుండిరి. కొందరుస్త్రీలు తమంతట ఐరోపీయను దేశములకేగి విషయముల గ్రహించుచుండిరి. పాశ్చాత్యుల విపరీత నడవడులు వీరికి నచ్చలేదు. ముసుగు లెప్పటికిలేనట్లు తీసివైచి ఆటంకరహితమగు ఆనందము ననుభవింపసాగిరి. కాని యింటియందు మాత్రము ఎడియు చక్కబడలేదు. అభివృద్ధి తక్కువ. ఉలీమాలు ముసుగుతీయరాదను వాదనను వృద్ధిపరచుచు, కొరాను సమ్మతముగాదని వాదించుచుండిరి.

మహా సంగ్రామకాలమున టర్కీస్త్రీలకు తమ శక్తిసామర్థ్యముల చూపుట కవకాశము కల్గినది. ఇతరులు మెచ్చునట్లు తమపనులను నిర్వర్తించిరి. కష్టములో నున్నవారిని కాపాడిరి. ప్రజారోగ్యము, విద్య, శిశుసంరక్షణాది భారములను తమపైన వేసికొనిరి. మహిళాసభలు వీరికి దోడైనవి. సభలుజరిగినవి. అందు స్త్రీల దాస్యవిమోచన మవసరమని తీర్మానములు గావింపబడినవి. మొట్టమొదట యీ తీర్మానము లాదరణ పొందకున్నను క్రమేణస్త్రీలు క్రొత్తభారములను మోయుట కిచ్చగించిరి. వారు తమ యభివృద్ధికిగాను చేయబడు కృషులలో పాటుపడ నారంభించిరి.

స్త్రీల స్వేచ్ఛకు ముఖ్యసాధరము ప్రభుత్వపుచట్టము. ఇదెట్లు సాధ్యము? గవర్నమెంటుకు నలుదెసలను వ్యతిరేకులు; పూర్వాచారపరాయణులగు ఉలీమాలు, ప్రాతముసల్మను ఆచారములు, రాజవంశము, అనూలోనుండు చట్టములు మొదలగు వాని నెదుర్కొనవలెను. ఇస్లామును ధిక్కరించుటకు ప్రభుత్వమునకు ధైర్యము లేదు.

ఇట్టిసమయమున. ముస్తఫా కెమాల్ పాషా తన నైజ ధైర్యస్థైర్యాదులను పట్టుదలను గనుపరచి స్వమతవిషయిక దురభివాదమును, మతవైరాగ్యమును తుద ముట్టించెను. దేశోద్ధారకుడను గౌరవము సంపాదించిన వాడగుటచే అతని యీ సాహసము ఫలించెను. కెమాల్‌తో క్రొత్తవిధానము యేర్పడెను. చేతికలముతో ముసుగు ఎప్పటికిని తలచూపనట్లు నిర్మూలము గావించెను. స్త్రీలకు ఆటంకరహితమగు స్వేచ్ఛకలిగెను. రాజకీయచట్టములందు, సాంఘిక పరిపాలనాది విషయములలో స్త్రీలకు ప్రత్యేకస్థాన మియ్యబడెను. స్త్రీలు పురుషులతో రాజ్యతంత్రములందు సమానహక్కులుగల్గిరి. వివాహచట్టములలోను మార్పుదలగల్గెను. స్త్రీయే తన యిష్టమగువరుని వరించును. స్విస్‌కో'డ్' ప్రకారము విడాకు లివ్వవలెనను చట్టము సృష్టింపబడెను. న్యాయసభలుగాని, మనుజుని యిష్టాయిష్టములు గాదు విడాకులిచ్చుటకు. ఈ చట్టములవలన అంతఃపురనివాసము నిర్మూలమగును. బాలికలు బహిరంగ పాఠశాలలకుజని బాలురతో కలిసి విద్య నభ్యసించుట కారంభించిరి. ప్రజాప్రభుత్వమున కిది ముఖ్యసోపానము. నూత్న టర్కీ తనయులేగాక తనయలు సైతము తమబాధ్యతల పోషింపవలెనను దూరదృష్టిగల కెమాలపాషా గారి ప్రయత్నములచేతనే టర్కీ స్త్రీ ఉన్నతస్థానము నాక్రమించుచున్నారు. తమ పూర్వజీవితముల నీడలవలె యెంచుచు, దాస్యశృంఖలముల త్రెంపుమెని, నూత్న స్వేచ్ఛాజనితోత్సాహ భరితలై, తమస్వేచ్ఛను టర్కీస్త్రీలు సమర్థించుకొనుచున్నారు.

# లేదను "మొండిచెయ్యి."

శంకరుని నిత్యకృత్యములలో బిచ్చమెత్తుటొక ముఖ్యాంశము; అది ఆయన కొక లీల; వినోదము.

చిత్రకారులు శంకరుని బిచ్చపు పాత్రతో చిత్రించుటకు ఆనందించుచుందురు. కవులాతనిని ఆరూపమున గొని గానముసేయుదురు. కటివసనధారి, విభూతిపూరిత దేహము, గంగాజలముల తడిసిన శిరోజములు, ఆకలిచే పలుచనైన బిచ్చపుచిప్ప యీ వివరములుగల రంగులచిత్రము భావచిత్రములు ఆకర్షవంతములు; హృదయాకర్షవంతములు.

అది పరీక్షాదివసము. దేవభిక్షువు లోభియొక్క మహోన్నత సౌధసోపానముల నెక్కెను. ఆతడు తలుపుతట్టెను; ద్వారము తెరువబడెను.

ఆద్వారమును తెరచినది గృహిణి. ద్వారముకడ నిలచిన ఆయర్భకపు బిచ్చగానిని చూచినంతనే ఆమెకనులు అసూయను వెలిగ్రక్కెను. తూష్ణీంభావముతో ఆమెకంఠము కర్కశమాయెను.

"బిచ్చగాండ్రకు వారిదారిని వారేల పోరు? మాబోటి పేదగృహములకు వచ్చి బాధించెదరదేలనో" అనియెను.

"అమ్మా, కబళ మన్నమిడుమా!" అనుచు ఒకచేతితో—వెన్నునకు అంటుకొనియుండిన పొట్టను తడముకొనుచు రెండవచేతితోని భిక్షాపాత్రను ముందునకుచాచెను.

"ఇక్కడ అన్నములేదు" అని యాగృహిణి యనెను.

వస్త్రవిహీనమగు వక్షమునుచూపుచు "తల్లీ, ఈదేహమును కప్పుటకు చిన్న ప్రాతగుడ్డను ప్రసాదింపుము." అని యాబిచ్చగాడు దీనముగ వేడుకొనియెను.

"ఇక్కడ నేమియులేదు, యిది బట్టల దుకాణముకాదు" అని యామె సమాధాన మొసగెను.

"అమ్మా, పిడికెడు బియ్యమిడుమా! అన్నము వండుకొందును."

"ఒక్క గింజయేనియు లేదు."

"అట్లయిన ఒక రాగిదమ్మిడీయైన దానముచేయుము—తల్లీ! యాత్మను పవిత్రము చేసికొందును" అని దీనముగ ప్రార్థించెను.

"చిల్లిగవ్వయైనను లేదు" అసమాధానముతో నామె గృహిణిగృహాంతర్భాగమున కేగెను. బిచ్చగాడు తనదారిని పోయెను. మధ్యాహ్నమగుచుండెను. గృహిణి జలకమాడి దుస్తులు మార్చుటకు వస్త్రపేటిక తెరచెను. అందొక గుడ్డపేలికయే నియు కానబడదాయెను. ఆమె వస్త్రచయమంతయు మాయమాయెను. ఇంటనొక చింకిపాతయేనియు లేద"ని ఆమె బిచ్చగానికి తెలిపియుండెనుగా!

మాసిన బట్టలనే కట్టుకొని ఆకలి గొనియున్న యామె హారమునకై భోజన మందిరమున కేగెను. భోజనమునకై ఆపెపీఠము నలంకరింపగనే వంటలవాడేడ్చుచు వచ్చి "అమ్మా, అదేమిమాయమో గాని వండినపదార్థములన్నియు మాయమైనవి; నేనేమి సేయుదును? కబళమన్నమేనియు లేదు" అనియెను. ఆ, ఆమెయింట అన్నములేదని బిచ్చగానితో చెప్పియుండెను గదా!

"బియ్యముతెచ్చి వంటచేయుము" అని ఆగ్రహమున నామె బలికెను.

"అమ్మా, గాదులన్నియు కాళీయైనవి. పిడికెడు బియ్యమేనియు లేదు." అని యాతడు సమాధానమిచ్చెను. ఇంట పిడికెడు బియ్యమైనను లేవనిగదా ఆమె యిదివరలో బిచ్చగానితో నన్నది!

"అట్లయిన బజారునకేగి బియ్యముకొని తెచ్చి వెంటనే వంటచేయుము" అని యామె గద్దించెను. కోశాధికారిని పరిచారిక వెంటనే తీసికొనివచ్చెను. "ఖజానాలో నొక మారని రాగిదమ్మిడియైనను కానరాదు. ఆ ధనరాసులన్నియు యేమైనవో తెలియకున్నది" అనియె నా కోశాధికారి.

తనకుగల ధనమదాంధతచే ఆమె బిచ్చగానిని వెడలగొట్టెను. "లేదులేదు" అను వాక్కుతో ఆతనిని తరిమివైచెను. కవాటము బంధించె. లోనికేగినది సౌధమందేభాగమునకేగినను ఆమెకు "లేదులేద"ను మాటయే ప్రతిధ్వనించెను.

నేడు బ్రిటనుద్వారము కడ నిరుపేదయగు భిక్షువోలె గాంధీమహాత్ముడు నిలచి బిచ్చమడుగుచున్నాడు. కప్పుకొన గుడ్డలేక, తినుట కన్నము లేక ఆకలిదప్పుల కటమటించుచున్న అస్వతంత్రప్రజలకై గాంధీమహాత్ముడు తనభిక్షాపాత్రను చాచి నిలచియున్నాడు.

"నేనొకబందీని; నేను స్వాతంత్ర్య బిక్ష నడుగుచున్నాను. నాకు ఊపిరి యాడుటలేదు, నేను ప్రాణవాయువు బిచ్చముబెట్టమని యడుగుచున్నాను''అని గాంధీ మహాత్ము డనుచున్నాడు.

ఇంగ్లండు "లేదని'' అతనికి సమాధానమిచ్చునా? లేదు అను కవాటమును బంధించునా?

భిక్షువు జాగ్రతగ వర్తింపుడని ముందుగనే తెలిపియున్నాడు.

భారతదేశమునకును ఇంగ్లాండునకును గల ఆయవ్యయపట్టిక సరిచేయబడి ననేగాని ధర్మసమ్మతముగ బ్రిటనుయొక్క ఆయవ్యయపట్టిక సరిచేయబడదు'' ఇంగ్లాండు దేశము "లేదు" అను కవాటమును బంధించెనో!—

---

# నగ్నమతోపాసన.

యూరపుఖండములో దిగంబరతత్వము ఒక దేశమునుండి యింకొక దేశమునకు ప్రాకుచున్నది. ఆదియందొక సంఘము జర్మనీదేశములో సముద్ర తీరమున గల ఒక చిన్నద్వీపమందు నెలకొల్పబడినది. ఆసంఘముయొక్క ఆవరణలోనికి పోదలంచువారలు ముందుగ వస్త్రములను పూర్తిగ విప్పివేయవలయును. దిగంబరతత్వము నారాధించు ఒక పాఠశాలకూడ స్థాపింపబడి యున్నదనికూడ తెలియుచున్నది.

ఇటీవలపారిస్ నగరమున ఒకమహోన్నత భవనమున ఆదాము ఉద్యానవనమను పేరబరగుచున్న సౌధమును పోలీసులు రాత్రిసమయమున చుట్టిముట్టిరి. ఈభవనము బలవత్తరమగు నొక దిగంబరసంఘ యాజమాన్యముక్రింద సాగింపబడుచున్నది. రెండవయంతస్తులో నాట్యము సాగుచుండును. ఇందులో నాట్యమాడు స్త్రీపురుషులు మొదలుగనుండు షరాయిలు పొట్టిచొక్కాలు మాత్రము ధరింతురు. దీనికిపైనగల మందిరము చాల రామణీయకముగల లతలతోడను దివ్వెలతోడను అలంకరింపబడి యున్నది. అందు దిగంబరులగు స్త్రీపురుషులు రాత్రిసమయములందు నాట్యమాడుచుందురు.

ఈ ఆదాము మందిరమందు నాట్యమాడు స్త్రీపురుషుల వర్తనమును చాలకాలమునుండి హాటాత్తుగా ఒకనాటిరేయి ఆభవనమును చుట్టిముట్టిరి. ఆసమయమున భవనముయొక్క పైభాగమున దిగంబరనాట్యము సాగుచుండెను. పోలీసులు వచ్చిరనగనే వేవేగ నాట్యమందు పాల్గొనినవారు వసులు షరాయిలను తొడుగుకొనిరి. అందు పాల్గొనువారిలో రహస్యముగ అక్కడకువచ్చిన బాలిక లెందరోకలరు. అటగల 200 స్త్రీపురుషులను మోటారులలో యెక్కించుకొని పోలీసులు ఠానాకు గొంపోయిరి. వారిలో యెక్కువమంది ఇంగ్లాండువారని తేలినది. మరుసటిదినము ఆ సంఘపు పుస్తకములు పరిశోధింపగ భయానకములగు వివరములు తెలియవచ్చెను. ఈ దిగంబరసంఘములో పదివేలమంది యూరపియను స్త్రీపురుషులు సభ్యత్వము వహించుచుండిరి. ఆ మొత్తములో మూడువేలమంది ఇంగ్లాండునకు చెందినవారై యుండిరి.

# ప్రకృతి—పురుషుడు.

(స్వర్గీయ బి. టి. కె. ఆచార్య.)

గీ. కాలజీమూత మాలికా కాళరాత్రి,
నాట్యశృంగారమూర్తి రత్నాకరుండు,
కొంటెశకటంబ యెటకు నన్గొంచుబోదు,
నాదుప్రియురాలినెడపి విషాద మొసగి?—

గీ. పవనబాలకు లించుక పజ్జజేరి,
సన్నగిలిగింతలనుబెట్ట, సడలిపోయి,
వలపు మబ్బులు నవశ్లై పకపకమని
వికటహాసంబులను జేయుచుంటిగాదె!—

గీ. కన్నెమబ్బులు హాసియింప, గానుపించె,
దివిని విద్యుత్ప్రకాదంతదీప్తి పేమ,
మరల నవ్వెద వేలకో, మాయదారి!
నేననిన నంతచులకనె, నీకుగూడ?—

గీ. ప్రకృతీ! నేను దుఃఖసామ్రాజ్యపటము
ముసుగు నిడుకొని, యొకమూల మూల్గుచుం
చీకటి ముసుంగుతోడ పెంజీకునొంది,
యేలగూర్చుందు విచ్చోట నీవుగూడ?—

గీ. నేనహర్నిశలును కండ్ల నీరు గురియ,
నీవుకూడను కన్నీరు నించెదేల?
వనుకోపింప, నీవును వస్తువేమి?
నీకునాకును బంధంబు నిల్చిచెప్పు.

గీ. దేవి! యీధూమశకటంబు దివ్యమైన
చిత్రధూమంపువలువల చేతనీకు
నక్షయంబుగ వింతసౌందర్య మిడగ
మోహజలనిధిలోననే మున్గిపోదు.

గీ. నన్నుగనినీవు నిరుపమానందహాస
మధురసుధ జిల్కుచుంటివా, మధురమూర్తి!
"నిన్ను ప్రేమించుదానను నే" నటంచు,
ఆకుజొంపాల నను గూల్చిహాయిగాను,
పాటపాడుచు నాడెదో, ప్రకృతిలక్ష్మి.

# భ్రమయేగాని, ఫలితం?

వనవిహారి.

కృష్ణమూర్తి నిరుద్యోగసమస్యలోబడి కొట్టుకపోతూన్న సమయంలో వివాహసమస్యను పరిష్కరించవలసివచ్చింది. నలుగుర్ని పోషించగల శక్తి వచ్చినవెనుక నే పెండ్లి చేసుకోవాలి అన్న అభిప్రాయంగల కృష్ణమూర్తికి ఏమీ తోచలేదు.

దగ్గరబంధువు శివరావు; అందువల్ల బెజవాడ వెళ్లినప్పుడు కృష్ణమూర్తి శివరావుయింట నే బస చేశాడు.

శివరావు కుమార్తె దమయంతి. ఇదివరలో చుట్టాలయిండ్లలో జరిగిన పెండ్లిసమయాలలో కృష్ణమూర్తిని చూచి అతన్నే వివాహంచేసుకోనాలని నిశ్చయించుకొని ఆవిషయం మనస్సులో వుంచుకుంది. ఇంతలో శివరావు, తల్లి కామాక్షమ్మ యింకొకసంబంధం చూస్తూవున్నారు. వాళ్లునిర్ణయించడానికి ప్రయత్నపడుతూవున్న మాధవరావు పుత్రుడు రామమోహనరావంటే దమయంతికి యెంతమాత్రం యిష్టంలేదు. కాని యేంచెయ్యడం?

ఇటువంటి పరిస్థితులలో యేదో పనిమీదవచ్చి కృష్ణమూర్తి యింటిలో వొంటరిగా కూచునివున్న సమయం కనిపెట్టి దమయంతి తనసిగ్గును కొంచం వొకప్రక్కకు త్రోసి కృష్ణమూర్తి యెదటపడి తన హృదయవాంఛను తెలియజేసి యీ ఆపదనుంచి తప్పించి రక్షింపవలసిందిగా కళ్ళ నీళ్లుబెట్టుకొని యేడుస్తూ ప్రార్థించింది.

కృష్ణమూర్తికి యేమిన్నీ తోచలేదు. ఆమె అందం యేలాగున్నప్పటికీ హృదయంమాత్రం మంచిదని నిశ్చయించుకున్నాడు. ఇటువంటి అమాయికపుబాలికకు సహాయం చెయ్యడమా మానడమా? ఇదే పెద్దసమస్య అయింది.

ఇంతలో అడుగుల చప్పుడుఅయింది. దమయంతి కన్నీటిలో నిండిన చూపులను కృష్ణమూర్తిమీద బరపి వెళ్లిపోయింది యింటిలోకి.

శివరావు యింటికి వచ్చాడనేగాని అతనిలో యిదివరకు వుండిన ఉత్సాహం అంతా మాయమైనట్టు కనబడింది. అతడు యేదో విషాదంలో చిక్కి దీర్ఘాలోచనచేస్తూన్నట్టుగా కనబడింది. నాటి రాత్రి శివరావు భార్య కామాక్షమ్మతో డాబామీద చాలాసేపు మాటాడుతున్నాడు. అదేమో కృష్ణమూర్తికి తెలియదాయెను.

దమయంతి హృదయంలో వొకవిధమైన భయం కలిగింది కాని తెగువవహించింది. రాత్రి పదిగంటలైంది. తమ్ముణ్ణి ప్రక్కలో వేసుకుని గదిలో పండుకోమనిచెప్పి పరుపుతీసుకుని కామాక్షమ్మ డాబామీదకు వెళ్ళింది.

తమ్ముడు నిద్రపోతున్నాడు. దమయంతి హృదయంలో ఆందోళన యెక్కువగావుంది. బయటకువచ్చి కిటికీలోనుంచి తొంగిచూచింది. హాలులో కృష్ణమూర్తి మంచముమీద పరుండివున్నాడు కాని అతనికళ్లు తెరచుకొనివుంచి యేమో ఆలోచిస్తూవున్నాడు. వెళ్ళనా మాననా అని కొంత వితర్కించుకొంది దమయంతి, కాని దమయంతికి ధైర్యంచాలలేదు మొట్టమొదట. ధైర్యంవహించకపోతే లాభంలేదనుకుని దమయంతి గదిలో దీపం తగ్గించి చప్పుడులేకుండా హాలులోకి వచ్చింది. కృష్ణమూర్తి చప్పుడువిని లేచి కూచున్నాడు.

ఎదట తలవంచుకుని నిలబడ్డ దమయంతిని చూచి "ఏం వచ్చావు?" అన్నాడు.

దమయంతి కొంచంసేపు వూరుకుని "నాగతి యేంచేస్తారు?" అంది.

మళ్లా ఆలోచనలో పడ్డాడు కృష్ణమూర్తి. అతనికి అంతా అంధకారంగా కనబడుతోంది. కాని యీబాలికను న్యాయమైనమార్గాన్ని అనుసరించి రక్షించాలి.

"నీకు నేనంటే యిష్టమేనా? నిజంచెప్పు" దమయంతి పలుకలేదు.

కృష్ణమూర్తి నిజంచెప్పమని మళ్లీ అడిగాడు.

"మిమ్మల్ని నేను ప్రేమించాను. మావాళ్లతో చెప్పలేక సిగ్గుపడుతూవున్నాను." అందియేడుస్తూ; సిగ్గుపడుతూ.

"కాని నాకు యిప్పుడు ఆర్జనలేదు. అదీగాక అన్యాయమార్గాల ననుసరిస్తేనేగాని ధనం యెక్కువ ఆర్జించడానికి అవకాశంలేదు. నాకు అటువంటి మార్గాల ననుసరించి ధనం ఆర్జించడము అంటే యెంతమాత్రమున్నూ యిష్టంలేదు. అందువల్ల నేనుద్యోగం సంపాదించుకొన్నప్పటికీ అంత యెక్కువ ఆదాయంవుండదు. ఐనప్పటికీ ఆవచ్చిన కొద్దిదానితోనే సంతృప్తజీవితాన్ని గడువుతాను. ఇంక కష్టంవస్తే భరిస్తాను. ఇటువంటివాణ్ణి నీవు వివాహంచేసుకుంటే నీకుముచ్చటలుతీరవు. నగలు నాణ్యాలు, మంచిచీరలు వుండవు. తరువాత దుఃఖపడతావు" అన్నాడు కృష్ణమూర్తి. "నాకు అవన్నీ అక్కరలేదు, మీరువుంటే చాలు."

"బాగా ఆలోచించు, తరువాత యోచిస్తే లాభంలేదు."

"ఈవిషయం బాగానే ఆలోచించాను"

"సరే, నిన్ను వివాహం చేసుకోమంటావా?"

"ఔను" అని దమయంతి చిరునవ్వు నవ్వి తలవంచుకుంది.

"ఇంక నీవు నాదానివి" అన్నాడు.

తరువాత తమ్ముడు యేడ్వడంవిని దమయంతి వెళ్లిపోయింది.

౨

వివాహం అయింది. ఇద్దరూ విశాఖపట్నం వెళ్ళి ఒక చిన్నయిల్లు తీసుకునివున్నారు. అలాగు వెళ్లిన ఒక్కనెలదినాలలోనే కృష్ణమూర్తికి ఉద్యోగం దొరికింది. తనభార్యతోనే సంతృప్త జీవితం తనకు లభించింది అనుకొంటూ కృష్ణమూర్తి దమయంతిని అపరిమితంగా ప్రేమిస్తూ దినాలు గడపుతున్నాడు.

ఇలాగు రెండుయేండ్లు గడిచాయి; దమయంతిలో కొంచం మార్పు. మునుపటికిమల్లే సంతృప్తిలేదు. చూచినచీరలన్నీ, కంటబడిననగలన్నీ తనకువుంటే బాగా వుండుననేది. కృష్ణమూర్తి హృదయంయిచ్చేవాడు కాని నగలు యివ్వలేకపోయాడు. అతనికి కూడా హృదయంలో ఆవిచారం వుంటేదికాని అందువల్ల ప్రేమపోతుందని అతను అనుకోలేదు.

మరికొన్ని నెలలు గడిచాయి. దమయంతిలోని వినయవర్తన కొంతవరకు మటుమాయమయింది. నిర్లక్ష్యభావము, అశ్రద్ధ యెక్కువఅయింది. కృష్ణమూర్తి లేనిసమయంలో దిక్కులు చూడడం యెక్కువఅయింది. ఆమెను నగలు నాణ్యమైన చీరలు, ధనము వేదించి వేయడము మొదలు పెట్టాయి.

మనస్సులో పుట్టినది మరపునకురాదు. అందువల్ల ప్రక్కయింటిలో కొంచం ధనికునిలాగుదుస్తులుధరించేవాడు దమయంతివైపు చూడడం మొదలు పెట్టాడు; అది గమనించి దమయంతి తన అసలు తీరునాయన్నట్లు తలవడము మొదలుపెట్టింది. కొంత కాలం హృదయంలో సంక్షోభం బయల్దేరింది. కాని, ఆఖరుకు తనకోరికలే జయించాయి. ఒక వుత్తరం వచ్చింది రహస్యంగా. వుత్తరప్రత్యుత్త

రాలు సాగాయి. మునుపటికి మల్లే కృష్ణమూర్తి ముఖం చూడలేకపోయేది. తన భార్య యింత కలత పడడానికి కారణం తెలియకపోవడంవల్ల కృష్ణమూర్తి వొకనాడు భోజనందగ్గర కూచుని యెందుచేత యీమధ్య యిలాగు కలత హృదయంతో బిత్తరచూపుల్తో కాలం గడపుతూవున్నావు కారణం యేమిటి?'' అని అడిగాడు.

తప్పు అని తెలిసి తప్పుచేసేవాళ్లు వుచ్చుకాయల దొంగ అంటే భుజాలు తడుముకున్నట్టుగా సంచరించడం మామూలు, అందువల్ల ఆమె తన రహస్యంఅంతా బయటపడినట్లు దాన్ని దాచవలసినట్టూ అనుకొని ''యెందుకు అలా అనుమానపడి అనరానిమాటలు అంటారు? నాలో బిత్తరచూపులు లేవు, కలతహృదయం లేదు, అనవసరంగా అనుమానపడి నన్ను అనరానిమాటలు అనకండి'' అని ముఖం చీదరించుకొని అక్కడినుండి వెళ్లిపోయింది.

కృష్ణమూర్తి దీర్ఘాలోచనలోపడ్డాడు. ఇదివరలో యిటువంటి వర్తనాన్ని ఆమె ప్రదర్శించి యెరుగదు యెప్పుడూను, ఇప్పుడు యెందుకు యింత సమాధానం యివ్వవలసివచ్చింది?

3

కృష్ణమూర్తి ఆఫీసుపనిమీద విజయనగరం వెళ్లవలసివచ్చింది. అక్కడవారంరోజులు పనివుంది,కనుక తిరిగి సోమవారం వస్తానని భద్రంగా వుండవలసిందని చెప్పి వెళ్లిపోయాడు కృష్ణమూర్తి.

తాను వెళ్ళినపని నాలుగుదినాలలోనే అవడముచేత ఐదవనాటిసాయంత్రం విశాఖపట్నం తిరిగి వచ్చాడు కృష్ణమూర్తి. చీకటిపడింది, ఇంటికివెళ్ళి చూచేసరికి మేడగదితలుపులు తాళంవేసివుంది. ప్రక్కవీధిలోవున్న కమలమ్మయింటికి వెళ్ళిందేమో అనుకొని అక్కడకు వెళ్లాడు. కమలమ్మ చాప వేసి కూచోబెట్టి ''ఏమినాయనా, నీవుకాని, నీ భార్యకాని నెలదినములనుంచి యీలాగు రావడమే మానేశారే'' అంది. దాన్నిబట్టి ఆమె అక్కడకు రాలేదని తెలుసుకుని అసలుసంగతి చెప్పకుండా అలాగు రాకపోవడానికి యేదో కొన్ని కారణాలు చెప్పి వెళ్ళిపోయాడు. అతనికి ఆకలి దహించుకు పోతూవుంది. దారిలో వొక కాఫీ హోటలువుంటే అక్కడకువెళ్ళి బయట కిటికీ ప్రక్కనున్న బల్లదగ్గరకూచుని పరధ్యాన్నంగా రోడ్డువైపు చూస్తూ ఫలహారం చేస్తూవున్నాడు. ఇంతలో వొకపెట్టెబండి రోడ్డుమీద కనబడింది. అందులో దమయంతి కూచునివుంది. తలలో పువ్వులు చక్కగా అమర్చివున్నాయి. తెల్లని ఖద్దరుచీర కట్టింది, నవ్వుతూ అందులో యెదుట కూచున్న వానితో మాటాడుతూవుంది. అతడు కృష్ణమూర్తి యింటికిప్రక్క నున్నవాడే.

ఆ దృశ్యం చూడడంతోనే కృష్ణమూర్తి ఆకలి అంతమైంది. అతనికి యేమిచెయ్యడమా అన్న ఆలోచన తగిలింది. నాడు యింటికివెళ్ళడమా అని కొంత ఆలోచించి యింకొకపేటలోని మిత్రుడియింట్లో ఆరాత్రిగడపి మర్నాడు పది గంటలకు చెప్పులచప్పుడు చేసుకొంటూ యింటికి వచ్చాడు. ప్రక్కయింటి అతనే వచ్చివుంటాడనుకొంటూ నవ్వుకొంటూ వచ్చింది దమయంతి, కాని హఠాత్తుగా భర్తరావడంచూచి లోపల దిగులుపడి పైకిమాత్రం అమందహాసాన్నే ఆర్పేపెట్టి ''రండి, యీ నాలుగుదినాలు యేమీతోచలేదు'' అంది.

కృష్ణమూర్తి యెటువంటిక్రోధాన్ని, అనూయను, అనుమానాన్ని చూపించకుండా నవ్వుతూ ''పని పూర్తిఅయింది త్వరగా, అందువల్ల అక్కడ వుండడ మెందుకని వచ్చాను'' అంటూ కాళ్లు కడుగుకొని గదిలోకి వెళ్ళాడు. గోడమీద విదేశీ

కండువా వుంది. దాన్ని చూచీచూడనట్టుగానే బయటకువచ్చి వంటయింటికి వెళ్ళి అన్నం వడ్డించమన్నాడు. 'అమ్మ, ఆవకాశం దొరికింది' అనుకొని వెంటనే దమయంతి ప్రక్కయింటివాని కండువా తీసి మాసినబట్టల్లో దాచి వచ్చి భర్తకు వడ్డన చేసింది.

౪

చలనం అంటే యేమిటో యెరుగని కృష్ణమూర్తి మనస్సు చలించడం మొదలుపెట్టింది. అతడు నిత్యం ఆలోచనా నిమగ్నుడై వుండేవాడు.

ఆఖరుకు వొకవుపాయం, విజయనగరానికి బదిలీచేయించుకుని యింటికివచ్చి "విజయనగరం బదిలీఅయింది, రేపటిదినమే వెళ్ళి పనిలో చేరాలట, ఇల్లు దొరకడమంటె సామాన్యమైన పనిగాదు, అందువల్ల ఒకనెలదినాలు అయితేనేగాని నిన్ను తీసుకు వెళ్ళడానికి వీలుండదు" అని చెప్పి వెళ్ళిపోయాడు.

వెళ్ళినదగ్గరనుంచీ వారానికి వొక్కమారు ముందుగా వుత్తరంవేసి విజయనగరమునుంచి విశాఖపట్నంవచ్చి ఒక్కదినంగడపి వెళ్తూవుండేవాడు. కృష్ణమూర్తి లేనిసమయాలలో దమయంతి పొరుగు యింటివానితో స్నేహం సాగిస్తూవుండేది కాని తన నగలపిచ్చ చీరల వ్యామోహం తీర్చుకొనడానికి ప్రక్కయింటివాడు అవకాశం యివ్వలేదు. ఆరునెలలు యిలాగు గడచాయి. కృష్ణమూర్తిమాత్రం దమయంతికి డబ్బుకొరతరాకుండా చేస్తూనేవున్నాడు. ఈ ఆరుమాసాల కాలంలో అంతా తెలిసింది. ప్రక్కయింటి ధనికునకు హృదయంగాని తాననుకొన్నట్టు ప్రేమగాని లేదని ఆమెకు బోధపడింది. అతను తన్ను ప్రేమించి తన అభిప్రాయాల ననుసరించి మంచిచీరలు నగలు అన్నీ యిస్తాడనుకుంది. ఇప్పుడు నగలు లేవు, ప్రేమ లేదు. ఆఖరుకు పేరుకూడా చెడిపోయింది. కృష్ణమూర్తి నగలు నాణ్యాలు యివ్వకపోయినా హృదయం సమర్పించాడు. ఇప్పుడు దమయంతి యేం చెయ్యడం? ఇకముందు యిలాగు కృష్ణమూర్తిని మోసంచెయ్యరాదు అనుకుంది కాని యింతపాపం చేసిన తాను తనతప్పును చెప్పివేసి క్షమించమని కోరకుండా వుండడమా? ఇందులోపడి తల్లక్రిందులౌతూవుంది దమయంతి. శనివారంరాత్రి బండిలో కృష్ణమూర్తివచ్చాడు. భోజనానంతరం తనపాపాన్ని తెలియజేసి క్షమించమని వేడుకొందామనుకుంది కాని ధైర్యంచాలలేదు. అందువల్ల ఆవిషయం యెత్తకుండా "ఏమండీ, యిల్లు కుదర్చండి, ఇద్దరము వొకచోటనే వుందాము. మీరు అక్కడ నేను యిక్కడా యేమిసుఖము" అంది. "అదే నేను అనుకొంటున్నాను, అనుకూలమైన ఒక చిన్నయిల్లు అన్నా దొరకడములేదు. ఏంచేసేది? నేనొక సందులోని చిన్నగదిలో వుంటున్నాను. ఇల్లు కుదరగానే నిన్ను తీసుకువెళ్లుతాను."

అంతటితో ప్రయాణబడలికవల్ల నిద్రరావడముచేత మడతమంచము మీదపరున్నాడు. "మాటలాడండి సుఖంగా, ఎప్పుడోరావడము, ప్రయాణపుబడలికవల్ల అలసిపడుకోవడము, కష్టములో వున్నవారిని బాధపెట్టడము యిష్టములేక యిన్నాళ్ళు వున్నాను. ఈపౌర్ణమి దినాన్నన్నా కొంచం మాటాడండి సుఖంగా" అని తట్టిలేపిందిదమయంతి కాని కృష్ణమూర్తి లేవలేదు. తరవాత కళ్ళనీరు కారుస్తూ దమయంతి ఆప్రక్కనే డాబామీద చాపవేసుకుని నిద్రపోయింది.

౫

మళ్ళీ అయిదునెలలు గడచిపోయాయి. ఆ అయిదునెలలో నెలకు వొక్కొక్కమారు వంతు కృష్ణమూర్తి వచ్చివుంటే మహాకష్టం, కాని డబ్బు మాత్రం పంపుతూ వుండేవాడు. దమయంతి వారానికి రెండు ఉత్తరాలవంతున వ్రాస్తూ యి

చూడండి చూడండి అని తొందరచేసేది. ఆఖరుకు వొకనాడు 'నేను విజయనగరంవచ్చి రెండురోజులు ఉండాలనివుంది' అని వ్రాసింది. విజయనగరంలో తానువున్న ప్రదేశం చాలా అసహ్యాకరమైనదని అక్కడ దుర్మార్గులున్నారని తిరిగి టపాలో ప్రత్యుత్తరం రాశాడు కృష్ణమూర్తి.

పన్నెండు నెలలు గడచాయి. కృష్ణమూర్తి రావడంలేదు. ఉత్తరాలుకూడా జవాబును వ్రాయ మానివేశాడు. దమయంతికి యేమిన్నీ తోచలేదు. ఎవర్ని అడిగితే తెలుస్తుందోకూడ ఆమెకు తెలియదు. ఇంక విజయనగరం ప్రయాణంకట్టింది.

దమయంతి, ఆవూళ్లో తనభర్తపనిచేసే కార్యాలయానికి వెళ్లింది. అక్కడ అతని విలాసం తెలిసింది. బండికట్టించుకుని ఆప్రాంతాలకు వెళ్లింది. అది పెద్దయిల్లు. ఇంతఇల్లు పెట్టుకొని యిల్లుదొరకలేదని వ్రాశాడా కృష్ణమూర్తి అని ఆశ్చర్యపడింది. దానితోనే భయంవేసింది. మెట్లు యెక్కుతూవుంటే ఆమె శరీరంలోని ప్రతిఅవయవమున్ను గజగజ లాడిపోతూవుంది. లోపల అంతా నిశ్శబ్దం. హాలులో చిన్నతొట్టెలో రెండుమాసాల బాలుడు నిద్రపోతూ వున్నాడు. ఆమెకు యేమిన్నీ బోధపడలేదు. ఇంతలో ఒక నడిమివయసు స్త్రీ ప్రక్క గదిలోనుండి తొంగిచూచి ఎవరికోసమని అడిగి, తెలిసికొని, లోపలికిరమన్నది. దమయంతి కళ్ళల్లో నీళ్లువస్తున్నాయి. అడుగుదీసి అడుగు వేయడము మహాకష్టంగా వుంది. ఆగదిలో మధ్య వొకచక్కని మంచంవుంది. అందుమీద శల్యావశిష్ఠమైన ఒక మానవాకృతి కనబడింది. పరకాయించి చూచేసరికి ఆలాగు పడుకున్నది కృష్ణమూర్తిఅని దమయంతి గ్రహించింది. ఆమె కళ్ల వెంబడి నీళ్లు విశేషంగా ప్రవహించడం ప్రారంభమైంది. ఆమె నోరుతెరిచి మాటలాడబోయింది. కాని గొంతుక పూడుకుపోయినట్లైయింది. ప్రక్కనిలబడిన స్త్రీ యీమెఅవస్థచూచి దగ్గరతీసి బుజ్జగించగా కొంతసేపటికి యింతజబ్బుచేసి యెంతకాలమైతుంది అని అడగ్గా ఆమె స్పష్టంగా విషయాన్ని అంతా చెప్పింది. తాను చెడునడతకు లోనైన వొకవేశ్య. జ్ఞానంవచ్చాక శరీరం కొంత బాగుచేయించుకొన్న తరువాత కృష్ణమూర్తి తనయింటనుండమన్నాడు. అతనిదగ్గర నెలకు నలభై రూపాయలుతీసుకుంటూ యెటువంటీ సేవగాని చెయ్యకుండావుండడం తనకుయిష్టములేక తానే స్వయంగా శృంగారానికి కృష్ణమూర్తిని దింపింది. అందువల్ల ఆమెకు ఒకబిడ్డ పుట్టింది. తన అనారోగ్యమంతా కృష్ణమూర్తి దేహంలోకికి యెక్కింది. అందుకుతోడు తనహృదయంలోవున్న విచారంవొకటి పోగా అతన్ని యీస్థితికి తెచ్చిందిఅని చెప్పింది వేశ్య.

తరువాత ఆవేశ్య మెల్లగావెళ్లి కృష్ణమూర్తిని లేపింది. కృష్ణమూర్తి లోతుకళ్లు తెరిచాడు. దమయంతి యేడుస్తూ ముందుకువచ్చి "యేమి, యింతస్థితికివచ్చినూడా నన్నుపిలిపించారుకారేమి!" అని చేతులు ముందుకుచాచి యేడవడం మొదలుపెట్టింది.

కృష్ణమూర్తి శుష్కించిపోయిన చేతిని పైకెత్తి "వూరుకో" అన్నాడు.

అప్పుడు కృష్ణమూర్తి వేశ్యను ప్రక్కకురమ్మని సైగచేసి మంచంక్రిందనున్న పెట్టెలు తియ్యమన్నాడు. ఆమె రెండుట్రంకులుతీసి బయటబెట్టి తెరిచింది. వాటినన్నింటిని ప్రక్కబల్ల వేయించి దానిమీద పెట్టించాడు.

ఆవేశ్య రంగురంగు సిల్కుచీరలు, జరీచీరలు వాటినివిప్పి కళ్ళు మిరిగిపోయేటట్టు అమిర్చింది. తరవాత తలక్రిందనున్న సంచి తీయించాడు. వేశ్య దాన్నితీసి నగలనన్నింటినీ వొకపళ్ళెములోను, రెండవపళ్ళెములో రెండువేలరూపాయలున్న పె

ట్టింది. దీన్నంతా అర్థంగాని చూపులతో దమయంతి చూస్తూవుంది. అప్పుడు కృష్ణమూర్తి మాటాడాడు. "దమయంతీ, యిదంతా నీకోసమే. ఈ చీరలు నీకు చాలునా! ఈనగలు నీశరీరానికి అందం యిస్తాయా? ఈరూపాయలు నీకు సౌఖ్యాలను కూరుస్తాయా?" అని కళ్లుమూసికొన్నాడు కృష్ణమూర్తి.

"నేను మహాపరాధం చేశాను. నన్ను క్షమించండి. మీరు యెన్నికష్టాలుపెట్టినా పడడానికి సిద్ధం. నన్ను క్షమించండి. క్షమించరూ?" అంటూ ముందుకువచ్చింది దమయంతి. కృష్ణమూర్తి పలుకలేదు. మళ్ళీ పిలిచింది దమయంతి. కాని కృష్ణమూర్తి సమాధానం యివ్వలేదు.

కృష్ణమూర్తి ఉచ్ఛ్వాసనిశ్వాసాలు యెక్కువ అయాయి; తీవ్రమయాయి.

పదిహేను నిముషాలు గడిచాయి. మళ్ళీ కృష్ణమూర్తి కనులు తెరిచాడు. అతనికళ్ళు యీమారు మహాతీవ్రంగా ప్రకాశిస్తూవున్నాయి. కళ్ళకొలకుల్లోంచి అశ్రువులు కారుతూనే వున్నాయి. ఏమిచెప్పతాడో అని దమయంతి ముందుకువంగింది. పెదవులు తెరిచాడు కృష్ణమూర్తి. కాని కొంత సేపటివరకు మాటరాలేదు. ఆవేదన యెక్కువ ఔతూవుంది. ఆఖరున కృష్ణమూర్తి కడసారి మాటలాడాడు.

"దమయంతీ, యీనగలు, యీచీరలు, యీ రూపాయలు నిన్ను సంతృప్తి పరుస్తాయా?" అన్నాడు. తరవాత పెదవులు, కళ్ళుమూసుకున్నాడు మరి తెరవలేదు.

మదరాసు, బొంబాయి, కలకత్తా, లండను మున్నగు ముఖ్య నగరములందలి పెద్దపోస్టాఫీసులలో పనిచేయు పోస్టల్ సార్టర్లు (ఉత్తరముల విలాసములు చదివి ఆయా శాఖలను వేరుచేయు వారు) నిముషమునకు ముప్పది ఉత్తరముల వంతున చదువుచుందురని అంచనా వేయబడినది.

* * *

లండను జిల్లాయందలి పత్రికా విక్రేతలు వారమునకు 200,000,000 పత్రికలను అమ్ముచుందురని అన్సర్సు పత్రిక ప్రకటించుచున్నది. మన దేశమున ఏజంట్లే అపరతాపము, ఉన్నను వారికి అమ్మకములు లేవు.

* * *

కాలిఫోర్నియా ప్రాంతములందు కప్పదాటు లాక పెద్దయాట యైనది. వీటిని సాగించెడివారు చూపెడి యుత్సాహము అపరిమితము.

ఈవింత యాటనుచూచిన ఆంగ్లేయులు నవ్వుచున్నారు. కాని ఇంగ్లాండులో జరిగిన నత్తగుల్లలపందెములమాట వీరు మరచినటులున్నది.

ఇంగ్లాండునందు విలాసార్థము పోటోలుతీయుచుండెడి వారలు ఏడాదికి 2,500,000 పౌనులు వెచ్చించుచున్నారు.

* * *

ఆమధ్య వితంతువులను వివాహమాడుట ఇంగ్లాండునం దెక్కువగ నుండెడిది. కాని వితంతువులకై ప్రయత్నించువారి సంఖ్యయీమధ్య ఆదేశమందు తగ్గియున్నయట్లు అంకెలబట్టి తెలియుచున్నది. 1920-వ సంవత్సరమునకు ముందు ప్రతి వత్సరమును జరుగుచుండు వివాహములలో ప్రతి యెనిమిది వివాహములలో నొక్కటి వితంతు వివాహమై యుండెడిది. 1929-వ సంవత్సరములో జరిగిన 42,316 వివాహములలో 2,489 మంది మాత్రమే వితంతువులని తెలియుచున్నది.

* * *

మెక్సికోనందు అల్యూమినియము రాగి కలిపి బంగారువన్నె గల లోహము తయారుచేయబడినది. దీనిని కడిగినను బంగరు ఛాయపోవుటలేదు.

* * *

టెలిగ్రాఫ్ అడ్రస్. టెలిఫోను నెంబరు. పోస్టుబాక్సు నెంబరు.
''ఆనందబోధిని'' మదరాసు. 3005 167

కార్యాలయము :—లాయర్ చిన్నతంబి మొదలివీధి, సౌకార్పేట్, మదరాసు.

# ఆనందబోధిని.

## ప్రతి మాసారంభమున వెలువడు సచిత్ర పత్రిక.

సంవత్సర చందా 1–రూపాయ మాత్రమే.

ఈ పెద్ద పత్రిక సంవత్సర చందా 1 రూపాయి. సింగపూర్ పెనాంగ్, మలేయాప్రాంతము లందుండు వారు సం|| చందా రు 1-4-0 చెల్లించ వలయును.

ఏడాదిమధ్య చందాదారులుగ చేరువారికి వెనుకటి సంచికలన్నియుకూడ పంపబడును. అట్లు సంవత్సరము మొదటినుండి పన్నెండు సంచికలు అందజేయబడును.

పత్రిక చందాధనము బహు స్వల్పమగుటచేత చందా ధనమును చందా దారులు మనియార్డరు మూలమున పంపునెడల అనవసరనష్టము కాకుండును. వీ. పీ. మూలమున పత్రిక పంపుమను నెడల నాలుగు అణాలు అదనపు నష్టము కలుగును. కనుక చందాదారులు చందాను మనియార్డరు ద్వారానే పంపుట ఉత్తమము. విలాసము మార్చు చందాదారులు ముందునెల 25 వ తేదీలోపుగ మాకార్యాలయమునకు తెలియజేయవలయును. పత్రికలు అందనిచో మొదటి తేదీ మొదలు పదవ తేదీ లోపుగ కార్యాలయమునకు వ్రాయవలెను. అట్లు నియమిత కాలమునకు వ్రాయనివారు సంచికకు 2 అణాలు పంపిననే గాని విడిసంచికలు బడయలేరు.

### వ్యాసకర్తలు

వ్యాసములను పంపువారు పేజీకి ఒక ప్రక్కనే విడి యక్షరముల వ్రాయవలయును. వ్యాసములు క్లుప్తముగ నుండి పది పావుటావులకు మించకూడదు. దూషణ, నిందాపూర్వకమగు వ్యాసములు ప్రకటింపబడవు. కార్యాలయమునకు పంపబడిన వ్యాసములు తిరిగి పంపబడవుగాన వ్యాసకర్తలు వ్యాసముల నంపుముందు నకళ్లు నుంచుకొనవలెను. ఇందువచ్చు కథలు వ్యాసములు మున్నగువాటిలోన వచ్చు నామములు అంశములు కేవలము కల్పితమైయుండి యెవ్వరినిగాని యుద్దేశించివ్రాయబడి యుండవు.

### ప్రకటన చార్జీలు

మా కార్యాలయమునుండి వెలువడుచున్న ఆనందబోధిని తమిళ మాస, వార పత్రికలు పదునైదు వత్సరములనుండిసకాలమున వెలువడుచు ప్రజాదరణమునకు పాత్రమై వేలకొలది చందాదారులను గలిగియున్నవి. అట్టులే ప్రతి ఆంధ్రగృహము నలంకరింప జేయవలయునను తలంపుతో యీ పత్రిక చందా బహుస్వల్పముగ నిర్ణయించితిమి. తక్కువచందాగల యీపత్రిక యెట్లు ప్రజాదరణను బడయుచున్నదో ఆంధ్ర మహాజనులూహింపగలరు. ఈపత్రికయందు ప్రకటనలు గావించు వర్తకులు చాల లాభమునందగలరు. ఒక నెలకు ప్రకటనలకు యీ దిగువ రీతి చార్జీ చేయబడును.

1 పేజీకి—రు. 20-0-0 $\frac{1}{2}$ పేజీకి—రు. 12-0-0 $\frac{1}{4}$ పేజీకి—రు. 6-8-0

ఇంకను వివరములను కోరువారు కార్యాలయమునకు వ్రాయవలయును.

''ఆనందబోధిని'' కార్యాలయము,
పోస్టుబాక్సు నెం. 167, మద్రాసు.

# నారాయణ సంజీవి

## తైలము



ఈ అపూర్వమైన తైలము యొక్క ప్రభావమును విశేషించి వ్రాయనలవి గాదు. వేయేల! యీ తైలమును వారమునకు రెండు స్నానములు వంతున 10 స్నానములుచేయువారికి తీరని పైత్యము, పాండు దినములు జెందిన వాతజ్వరములు, 13 విధములజన్ని, గొంతు నరములలో గలుగు వ్యాధులను అస్థివెట్ట, అస్థిజ్వరం, కపాలశూల, కండ్లమంట, తీట, గజ్జి, నవ్వ, పీనసం, ఒంటితలనొప్పి మొదలగు అనేక వ్యాధులను స్వస్థపఱచిదేహమునకు కాంతియున్ను సౌఖ్యమున్ను జ్ఞాపకశక్తియున్ను యిచ్చి కండ్లకు మంచిప్రకాశము కలుగజేయును.

ఎల్లప్పుడు చదువుటయందే మనసుయుంచు ప్లీడర్లు, చదువరులు, విద్యార్థులు వితేజీ మునసీపులు, కరణములు, జడ్జీలు వుపాధ్యాయులు మొదలగు యావన్మందిన్ని ఈ తైలమును రాచుకొని స్నానముచేసినయెడల వాండ్లకు గలుగు పుష్టము మైకము, తలచుట్టుట, సోమరితనము, కండ్లమంట ఈ వ్యాధులన్నిటిని ఖడించును.

దీనిధర 15 తులములుగల డబ్బి 1-కి 1-0-0.

# వెంట్రుక లూడ చేయు

## చూర్ణము

ఉ చూర్ణము కొంచెంతీసి నీటిలో కలిపి రంగించి రోమములుండుచోటికి పట్టించి 5 నిమిషములుంచి దళసరి కాగితముక్కతో గాని, తాటియాకుతో గాని ఊడ్చితీసినచో మందు పట్టించిన స్థలమున రోమం సులభముగా నూడిపోవును. మంటలు, మాడిపోవుట మున్నగునవి యుండవు. బుడ్డి 1-కి 0-8-0.

నరసినవెంట్రుకలను

# నలుపుజేయు తైలము




దీనికంటె యెక్కువ యగు తైలము యీ భూమండలమున లేదు. ప్రస్తుతము అనేకవిధములుగ తయారు చేయబడి విక్రయించు చున్న కప్పు తైలములు వెంట్రుకలను నలుపుజేయక, బెస్తవెంట్రుకలవలె యెరుపుగాను, నలుపుగాను, బూడిదరంగుగాను చేసి వికారము కలిగించుచున్నది. మా యొక్క తైలము నరసినవెంట్రుకలకు పూసిన 5-నిమిషములలోగా నల్లనివెంట్రుకలవలెజేయును మిగుల కాంతియునిచ్చును. పైజెప్పిన వికారస్వరూపములు వీటియందుండవు. దీని చరిమినతర్వాత ముఖలక్షణమున్నుకలుగుటవలన వయోధిక్యముగల వారున్ను బాలురవలె కనబడుదురు. ఇదినిజము.

సీసా 1-కి ధర 1-0-0

ఫ్రెంచిదేశపు అందమైన శయ్యాగృహ పటములుగల

# ఫోటో ఆల్బము

స్పెషలుగా ఫ్రాన్సుదేశమందలి చక్కని సుందరీ మణులయొక్క ఫోటోలనుండి తయారు చేయబడినది. పడకటింట్లలోను, బంగళాలలోను, అలంకారముగా నుంచుకోతగిన పటములివియే. వలపు పుట్టించునట్టి నానా విధములగు పటము లిందులో నున్నవి గనుక శృంగారచేష్టల తెగగుల సిపటముల మూలముగా జూచి యానందించవచ్చును. 12 పటములుగల ఒక అల్బం వెల 1-12-0.



# అయఃతంగ ద్రావకము

భుజ అయః కాంతసంజీవి-యగు ద్రావకంబుగ
భయంబెంతయుగ లేక-పానంబు సేయగు
వయోవంతుడై కామ- వాంఛాప్రసక్తిగ
జయంబొందు నిక్కంబు సందేహమేలా

ధాతువృద్ధికి సేవింప దగిన లోహము ఇనుము. ఇనుముతిన్నవారికి ముసలితనము లేదని అగస్త్యాదులు వచించియున్నారు. దీనిని సేవించుటచే మనుపుండిన బలముకన్న విశేష బలము నిచ్చును. ఈ ద్రావకమును కొని సేవించి గుణములను గ్రహింపుడు.

## ద్రావక సేవనముచే గలుగు గుణములు

1. ఉష్ణముచే రాలెడు వెంట్రుకలు పెరుగును, 2. కాలుచేతులు, కండ్లమంటలు పోవును, 3. ముఖమునకు తేజస్సు నిచ్చును, 4. వాతమును ఉష్ణమును పోగొట్టును, 5. కాళ్ళు చేతుల దుర్బలము నణచి నొప్పులను పోగొట్టును, 6. ఆకలిని జీర్ణశక్తిని కలిగించును, 7. సడలిన నరములు బలిష్ఠముగ జేయును, 8. పచ్చ కామిలా, పాండువు, గుల్మము, కాళ్ళుచేతులువాపు, గుండెనొప్పి కలవారు 8-రోజులు సేవించిన జాలును. నెత్తురుపుష్టి లేనివారు 40 రోజులు దీని కొని సేవించిన జాలును. రోగములు పోయి సుఖమును పొందుదురు.

(అర్ధమండలం) 20 రోజులకువచ్చు మందు 1-0-0 (ఒకమండలం) 40 రోజులకువచ్చు మందు 1-12-0

# కృష్ణసంజీవి




ఈ ఔషధము వల్ల కుదురునట్టి వ్యాధులు. తలనొప్పులు, పార్శ్వనొప్పులు, బెణుకు, చిడుములు, గాయములు, వాపులు, దగ్గు, తేలుకాటు వీటి నన్నిటిని కుదుర్చుటకు ఇది దివ్యౌషధము. ఈ మందును నొప్పికలిగియుండుచోట 2 లేక 3 నిముషములు బాగా మర్దనా చేసిన నొప్పులన్నియు మాయమగును. పసి పిల్లలకు కలుగు శైత్య నొప్పులకు సహా దీని వాడవచ్చును. ఇంటింటను ఒక్కొక్క కుటుంబములోను, ప్రతి ప్రయాణస్థులచేతిలోను యుండితీర వలయును.

దీని ధర బుడ్డి 1-కి 0-8-0, 12 బుడ్లు 5-0-0.

# "జి క్యూర్" అను మేహ తెలుపును

## మూడు దినములలో నయముచేయును.

వేశ్యలతోడను, రోగులతోడను, అనేకస్త్రీలతోడను, సంసర్గము చేయుటవల్లను, యెల్లప్పుడును కామోపభోగమునందే యిచ్ఛగల వారగుట చేతను, అట్టివారికి అత్యుష్ణముచేత మేహరోగము, సవాయిపుండ్లు, ఒరిశె గడ్డలు, తెలుపు, పసుపు, పచ్చ మున్నగు నానా విధ రోగములు గల్గుచున్నవి. వాటిలో ముఖ్యముగా ప్రమేహము మూత్రకృచ్ఛ్రము, మూత్రనాళమందు మంటలు, తెలుపు వ్యాధి, బట్టంటు మున్నగు క్రూరమగు వ్యాధులకు యిది మిక్కిలి అనుకూలమైన మందనుట నిశ్చయము. ఇందు విరేచనము కలుగజేయునట్టి గుణములేదు. పథ్యములేదు. దీనిని ఉపయోగించు పద్ధతి మందుతోటి నంపబడును.

బుడ్డి 1-కి 1-0-0

# ధనలక్ష్మి కంపెని, సౌకార్ పేట, మదరాసు.

అనేకులచేత యోగ్యతాపత్రములు పొందిన రిజిష్టర్డు ట్రేడుమార్కుగల


వెంట్రుకలు పెరుగు

## శకుంతలా పరిమళ తైలము



ఈ తైలములోగల రమణీయమగు వాసన చెప్పనలవి గాదు. తలకు చరిమినవ్వుకొనిన ఇరుగు పొరుగు ఇండ్లకుకూడా వాసన ఘుమాయించును. వెంట్రుకలనుచక్కగ పెరుగనిచ్చును మెదడుకు చలవకలుగనిచ్చును. కండ్లకు చల్లదనమునిచ్చును, మెదడు యందుండు రోగములను శుభ్రముగా నివారించి కంటి యందు నీరుకారడం, తలలోనుండు కురుపులు, వెంట్రుకలు పగులుట, మయకం, తలత్రిప్పట, దేహమునందు తీట, గజ్జి, నవ్వ, చమటగబ్బు, కలబందకంపు, మనోవ్యాకూలం, జ్ఞాపకమరుపు మొదలగునవి పోగొట్టి జ్ఞాపకశక్తి కలుగచేయును. ముఖమునకు తేజస్సునిచ్చును. ప్రస్తుతము కొందరు వుపయోగములేని చమురును, లేనిపోని వర్ణనల వర్ణించి పెట్టలేని పేరుపెట్టి అనేక విధములుగా పత్రికలు ముద్రించి ప్రచురించుచున్నారు. అటువంటి డాంభికపుమాటలనునమ్మి మోసపోవలదు. కొందరు మమ్ముల ప్రోత్సాహపరచినందున ఈ చమురు అనేకవనమూలికల రసములతోను మనోహరమగు వాసనద్రవ్యములను చేర్చితయారు చేయించి వేలకొలది సీసాలు విక్రయించి అనేక యోగ్యతాపత్రములను పొందియున్నాము. ఒకసీసాకొని పరీక్షించిచూచిన నిజము తెలియును. 5 తులములు సీసా 1-కి 0-12-0.

## ఉదరక్రిమి సంహారబిళ్ళలు



ఈ బిళ్ళలో ఒక సంవత్సరపు శిశువులకు అర్ధబిళ్ళయును, ఇతరులకు ఒకటి లేక రెండుబిళ్ళలు చొప్పునను యిచ్చినయెడల కడుపులోనుండు చిరుపురుగులును ఏలికపాములును సునాయాసముగా బయలుపడును.

8-బిళ్ళలు 0-6-0

## కుండలాది తైలము



చెవిలో చీముకారుట చెవిలోఘోష చెవిపోట్లు పైత్యంయివితీరును డైరక్షను నోటీసులో చెప్పినట్లు రెండుపూటలును రెండు మూడుబొట్లు వంతున చెవిలోవిడిచి 2 నిమిషముల పిదప వంచి వేయవలయును.

ఒక ఔన్సు సీసా 1-కి 0-4-0

## నేత్రరోగనివారని తైలము



ఈ తైలము ప్రతిదినము వుదయం కన్నులకు వుపయోగించిన యెడల కన్నునొప్పి, పోట్లు, మూతపడుట, నీరు కమ్ముట, మబ్బుగా నుండుట, కన్నుమంటలు నేత్రవాపులు మొదలయిన వ్యాధులను హరించును. ఈతైలము వుపయోగించుచుతూ వచ్చినను నేత్రములకు చేడుపు లేక సులోచనము వేయకనే ఉండవచ్చును. డబ్బి 1-కి 0-8-0.



## వెంట్రుకలు పెరుగు సువాసన చుక్కలు

ఇవి మంచినూనెయందుగాని లేక టెంకాయనూనెయందుగాని కలిపి ప్రతిదినము కురులకు రాసుకువచ్చినను కురులు మర్రి వూడలవలె పెరుగును ఇవి చెరుముతూవచ్చిన పేనులు, చుండు ఇవి అన్నియు చేరక కురుపులురాక మెదడునకు బలముకలిగించును.

బుడ్డి 1-కి 12 అణాలు.

## నీలగిరి యూక్లిప్టస్ ఆయిల్




ప్రసిద్ధి కెందిన ఒక అనుభవ వయిద్యునివలన ఈ తైలము కనిపెట్టబడినది. ఇది వాంతిభేది, ప్లేగువ్యాధి, తేలు మొదలైన విషజంతువులకాటు, కత్తి వగైరాలతో నరుకుగాయములు, నరములు, నులుపు, వేడినీళ్లుతగిలి కొదిరిన బొబ్బలు, చితికిన బొబ్బలు, ఇంఫ్లూయంజా, మలేరియా, సకలవిధ జ్వరములు, దగ్గు, కక్కువాయి దగ్గు, వాయువు, పల్లుపోట్లు, పండ్లునొప్పి, తలనొప్పి, ఒంటి తలనొప్పి, కన్ను మంటలు మొదలయిన వ్యాధులను ఖండించదగిన ఈ దివ్యౌషధమును ఒకరుకొని ఉపయోగించిన మరొకరున్ను మిమ్ముల పలుమారు నడుగుదురు.

ఒకఅవున్సు బుడ్డి 1-కి 0-4-0, డజను 1-కి 2-8-0.

## **130** సామానులు అణగిన పెట్టె

దీని వెల రు. 2-12-0



దీని వెల రు. 2-12-0

సామానుల జాపితా:— 18 క్యారట్టు గోల్డుపాలీగల అందమయిన పౌంటన్ పేనా 1, ఇమిటేషన్ రత్నవుంగరాలు 2, షరటు గుండీలు 12, రవ్వలు పెట్టిన బ్రూచ్ 1, జపాన్ నూతనబొమ్మలు 6, అందమైన ముఖముచూచు అద్దము 1, దంతపు దువ్వెన 1, మడతకత్తి 1, అందమయిన సాదా కత్తి 1, కాంబినేషను నూతన బీగపు వుంగరమున్ను గొలుసున్ను 1, మేలయిన పెన్సిలు 12, పెన్సిలు మూతక్లిప్‌తోటి 1, పెన్ హోల్డరులు 6, మేలయిన నిబ్బులు 12, మనిపర్సు 1, ఇంకిబుడ్డి 1, ఇంకిమాత్రలు 12, సెంటుబుడ్డి 1, ట్రాన్స్‌ఫరు పటములు 32, అందమయినసేఫ్టి పిన్నులు 25,

మొత్తం 180 సామానులుగల పెట్టి 1-కి 2-12-0,

## మిన్‌సారం అను స్కాంతవుంగరము



ఈ వుంగరమునయందు స్కాంతశక్తి యెప్పటికైనను చెడవు. ఈ వుంగరము వున్నంతవరకు వాటియందుగల శక్తి మారదు. ఇవి బాలబాలికలు, స్త్రీ పురుషులు ఉపయోగించవచ్చును. **వుంగరం 1-కి 1-8-0, వుంగరములు 8-కి 3-12-0.**



## కాఫ్ కియూర్ అను క్షయహారి

ఈ మందు పుచ్చుకొనిన కఫదగ్గు, ఈడుపు దగ్గు, శ్వాసదగ్గు, క్షయదగ్గు, దగ్గుటవలన కలుగు గొంతు మంట, గొంతు కరకరవు, నిద్రలేకపోవుట, శీతలమైన వస్తువులను భుజించుట వలన కలుగు దగ్గు మొదలగు దగ్గులను ఖండించి కఫమును బయటికి వచ్చునట్లు జేయును. 4 దినములలోనే దీని గుణము తెలియగలదు.

ధర బుడ్డి 1-కి 1-0-0.

## దేవదారి సత్తునూనె



ఈ మహా దేవదారి నూనె అనేక వనమూలికల సరములు, మేలైన దేవదారిసత్తు, ఆవుపాలు మొదలగు యనేక సామానులుచేర్చి తయారుచేయబడినది.

ఈ నూనె వారమునకు రెండు మారులు శిరమున రాచుకొని తలఅంటు స్నానము చేస్తే కన్ను మంటలు, కంటిలో నీరు కారుట, చెవిలో పోట్లు, తలభారం, మెదురు ఉష్ణము, ఒంటితలనొప్పి, సాలేస్వరం, పైత్యపాండు, పచ్చకామాల, హస్తజ్వరము, నాలుక యెండిపోవుట, కాళ్లు చేతులు మంటలు, శరీరము రము తెలుపగుట మొదలగు మేహ రోగములను నివారించును. ఈ నూనె తలకు రాస్తూ వచ్చుటవలన వెంట్రుకలు నల్లగాను నిడుపుగా పెరుగును వెంట్రుకలు కొనబగులుట, రాలుట। మొదలగున్నమానును, శరీరము పరిమళముగా నుండును. తలఅంటుస్నానము చేసిన దినమున శీతలమైన వస్తువులు భుజించకూడదు. పగటి నిద్ర, స్త్రీ సంభోగము మొదలగునవి।పనికిరావు. ధర ఒక సేరు నూనె డబ్బి 1-కి రూ 1-12-0.

అర్ధ సేరు ,, ,, 1-0-0.

## సర్వమేహ నివారని ద్రావకము

ఈ ప్రసిద్ధిచెందిన ద్రావకము, వుదయము సందాల రెండుపూటలు। చొప్పున 10 దినములు పుచ్చుకొనిన బహుదినములుగా దేహములో యిమిడియుండు మేహరోగములు,। మేహవాయువు, ధనుర్ వాతము, కాళ్లుపట్లు మేహము వల్ల కలుగు రణములు, పగల్లు, గ్రంధి మొదలగు వ్యాధులను కుదుర్చును. కఠినపత్యములేదు. పాలుపెరుగు మొదలగునవన్నియు భుజించవచ్చును, విరేచనము, బలహీనము, ఆయాసము మొదలైనవి కలిగించక సుఖముగా వ్యాధినిఖండించును. ధర సీసా 1-కి 1-8-0.


గమనింపుడు! స్త్రీల పాలిటి వరప్రసాదము!! కొని పరీక్షించుడు!!!

## పుత్రసంతాన సంజీవినూనె



స్త్రీల యొక్క గర్భమున పురుగులుచేరి ఇంద్రియమును నాశపరచుటచేతను పదేపదే భోగేచ్ఛచేయుటవలనను గర్భగోళమునందు కండపెరిగి రక్తగడ్డయున్నను, వాయువు, పైత్యము చేరినను స్త్రీలకు గర్భము నిలువదు. అట్టివారు యీ నూనెను ఉదయం సాయంకాలములందు 1 లేక 3 దమ్మిడీలు తూనిక చొప్పున 15 రోజులు గవించినచో గర్భగోళమున నుండు అనేకవిధములగు రోగములను నివర్తించి వెంటనే గర్భము నిలుచునటులు జేయును. ధర 1-కి 2-0-0.

# మన్మథ స్తంభన మాత్రలు



స్నేహితులారా! అనేకులనేక రకములుగా తయారుచేసి అనేక పేర్లు కల్పించి పంపుచుండు మాత్రలను మీరు చవిచూచియే యుందురు. అయితే గుణమును మాత్రము మీరెరిగియుండరనుట నిశ్చయము. మాయొక్క స్తంభనమాత్రలట్టివి కావు. ఈమాత్రలలో నొకటి సాయంకాలము ఆరుగంటలకు నోటవేసుకొని మింగి తర్వాత పాలు తాంబూలము వీటిని పుచ్చుకొన్న పిదప ప్రవర్తించి చూచినచో మహత్తయిన సుఖానందమును పొందగలరు. అనుభవించి చూచినవారికే దీని తత్త్వము తెలియును. ఈ మాత్రలను డైరెక్షనులో చెప్పినమేరకు 10 రోజులు సేవించిరేని పురుష సింహమువలె బలము, తామరపుష్పమువంటి ముఖకాంతియు, శౌర్యము, ధైర్యమున్ను కలుగును. పలుచబడిన యింద్రియమును గట్టిపరచుటకు దీనివంటిది వేరెందును లేదు. ఉపయోగించు విధము మందుతో కూడా పంపబడును. వెంటనే వ్రాయుడు. డబ్బి 1-కి 2-0-0.



## పురుషులు ఉపయోగించు రబ్బరుసాధనము

ఇదియొక అద్భుతమైన గొట్టము. పురుషులు సంభోగకాలమందు ఉపయోగించుటకై ప్రత్యేకముగా తయారుచేయబడినది. స్త్రీలకుండు అంటువ్యాధులను పొందకుండ అడ్డగించుటకు యీ సాధనముకంటే వేరేదియు ఉపాయము లేదు. దీనిని అందరునుపయోగించవచ్చును. దీనివలన కీడేమియు గలుగదు.
ధర 1-కి 1-0-0.

## స్త్రీలు ఉపయోగింపదగిన సాధనము

శాస్త్రపరిశీలన మొనర్చి గర్భనిరోధమునకిదియే యని తెలుసుకొనబడిన సాధన మిదియొకటియే. మేలైన రబ్బరుతో తయారు చేయబడినది. పట్టుదారముతో కూడ పంపబడును. పై చెప్పిన సాధనము నెట్లు వాడవలయునో ఆవిధానమును తెలుపునట్టి కాగితమును కూడ పంపెదము. పాశ్చాత్యులీగొట్టమునే ఉపయోగించుచున్నారు.
ధర 1-కి 2-8-0.

## కస్తూరి మాత్రలు



శరీరములో ఏయొక్క వ్యాధి కలుగకుండ యుండ కోరువారు, ప్రతిదినము భోజనానంతరము తాంబూలముతో గాని లేక ఉత్తినేగాని, ఈ మాత్రను సేవించుచూ వచ్చినట్లయితే, పడ్లనొప్పులు, అజీర్ణము, పైత్యవాయువు, జలదోషము, మొదలగు వ్యాధులను ఖండించును. జీర్ణశక్తి గలిగించి నోటియందున్న దుర్వాసన, నోటిపుండ్లును పోగొట్టును, గర్భిణీస్త్రీలు ఈమాత్రను సేవించిన ప్రసవకాలమందు గలుగు సీతలం, జన్ని, సైత్యం మొదలగువ్యాధులనుండి తప్పించుకొనవచ్చును.

పిల్లలనుండి పండు ముసలివాండ్రకును గలుగు కఫం, దగ్గు, కొంతులో గురగురపులు, జ్వరం, తలలో భారం, మొదలగు వ్యాధులకు వయస్సును తగినట్లు 2 మొదలు 4 మాత్రలు వరకు ఇచ్చిన గుణము కలుగును.

ధర బుడ్డి 1-కి 0-12-0.

# సర్వ తేలు విషసంజీవిని

(రిజిష్టర్ ట్రేడ్డుమార్కు)

మందు పడినతోడనే విషము పారిపోవును! ఏడ్పుతో వచ్చువారు నవ్వుతూ పోవలయును!!

ఈమందువల్ల గుణము లేదని ఋజువుచేయువారికి 100 రూపాయలు బహుమతి.




మనదేశములో ఈమందు ప్రతియింటిలోను ముఖ్యముగా యుండితీరవలయును. ఇది ఆంగ్ల, యునాని, ద్రవిడ, ఆంధ్ర వయిద్య నిపునులవలన మెప్పుదలపొంది యున్నది. యెన్ని దినములు నిలువయుంచినను ఈమందుయొక్క గుణము మారదు. తేలు, నంద్రగబ్బ, జట్రి, పాము, ఎలుక, ఇంకను యితర విషజంతువుల విషములను రెండు నిముషములలో పరిశుద్ధముగా నివారణ కలుగజేయును,


ప్యాకెట్టు 1-కి 0-8-0.
తపాలా ఖర్చు 0-4-0.

ఒకేసారి 3 ప్యాకెట్లు కొనువారికి
తపాలాఖర్చుతో సహా 1-8-0.

,, 12 ప్యాకెట్లు కొనువారికి
తపాలఖర్చుతో సహా 5-0-0.

వర్తకులకు 100-కి 25 చొప్పున కమిషను యివ్వబడును.

# ఓటో లీల సెంటు




ఈ సెంటు మిక్కిలి వాసనగలది. దీనిని మీ యొక్క చేతిరుమాలులో లేక చొక్కామీద వేయించికొనిన 2 రోజులయినను వాసన మానవు. ఇందులో ఆల్కహాలు, సారాయం మొదలగు నవేమియు కలుపలేదు. ఈ సెంటు బహురమ్యమైన చిన్న పెట్టెలో చిన్న అద్దము నూదితోటి సొగసైన బుడ్డిలో ప్యాకుచేసియుండుట వల్ల క్రిందపడినను విరిగిపోవుటకున్ను వీలుపడదు. ట్రావిలింగు చేయునప్పుడు సదా జేబులోనే వుంచుకొనవచ్చును.

ఒక డ్రాం ధర 1-0-0. అర డ్రాం 0-10-0.


## శ్రీ పరమహంస సచ్చిదానంద యోగీశ్వరులవారిచే రచియింపబడిన గ్రంథములు.

| | రూ. | అ. |
|---|---|---|
| "జీవ బ్రహ్మైక్య రాజయోగ సారామృతము" మూడవకూర్పు, 1,276-పుటలును, 48-పటములును గలది. (కాలికోబయిండు) ... ... ... | 4 | 4 |
| "జీవ బ్రహ్మైక్యసార మంజరీద్విపద" 100-పుటలును, 2-పటములునుగలది. ... | 0 | 4 |
| గూఢార్థసంగ్రహసహిత శ్రీ భగవద్గీతాశాస్త్రము ఇది, 672-పుటలును, 8-పటములునుగలది. ... ... ... ... ... | 2 | 4 |
| శరీర దేవాలయ రహస్యార్థ పారిజాతము ... ... ... ... ... | 0 | 6 |
| శ్రీ కబీరుదాసుచరిత్రము ... ... ... ... ... | 2 | 4 |
| మన్మథశాస్త్రము ... ... ... ... ... | 0 | 12 |

# రతిమన్మథులవలె మీరుకూడ యేల సుఖముగ జీవింపరాదు?

శాస్త్రానుకూలమగు సంసార జీవనము

యువతీ యువకుల సౌఖ్యవర్తనా విధానముల నెరుంగవలసిన అవశ్యకత యెంతేని గలదు.

రహస్యముల పేటిక! నవీనకామ కళానిధి.

పూర్వకాలమందు అంతఃపురమందలి రాజపుత్రస్త్రీలు కామశాస్త్రమును క్షుణ్ణముగ పఠించుచుండెడివారు. అట్లులే రాచయువకులుకూడ కామకళ నెరిగియుండెడివారు. అందువలననే ఆకాలపు యువతీ యువకులు సౌఖ్యప్రదమగు సక్రమ శయ్యాగృహవర్తనా రహస్యముల నెరింగి చక్కగ వర్తించుచుండెడివారు. దానిమూలమున ఆదినములందు సంతృప్తి జీవితముండెడిది, నాడు అట్టి గ్రంథములందలి విషయములను స్వానుభవమునకు తెచ్చుకొనిన స్త్రీ పురుషులుండెడివారు. వారిశాస్త్రవ్యాప్తమునకు పాటుపడెడువారు.

నేడట్టి ప్రత్యేకకృషి యొనర్చిన స్త్రీలుగాని పురుషులుకాని కానవచ్చుటలేదు. నాటి తాళపత్రగ్రంథములు కూడ యే మారుమూల రాజస్థానములందో చిక్కుపడియున్నది, జనుల అందుబాటులో లేవు,

కాన యిటీవలనే మేముకొంత వ్యయ ప్రయాసలకు లోనై కామశాస్త్ర సంబంధమగు విషయముల నన్నింటిని సేకరించి వాటికి కాలానుగుణ్యముగ జతచేయ వలసిన నూతనాంశములను జతచేసి చిత్రపటములుచేర్చి,

# సతీపతికుతూహల రహస్యములు.

అను పేర ప్రచురించియున్నారము. యీ గ్రంథమందు యిరువది మూడు విపులప్రకరణములున్నవి. ఈ పెద్దగ్రంథమందు యువతీ యువకులందలి జాతులు, లక్షణములు, ఆచారములు, వర్తనా విధానములు, వారు వారు వాంఛించు సౌఖ్యమార్గములు మున్నగు నవన్నియు చక్కగ పొందుపరుపబడియున్నవి. నాయికా నాయకులు వారి వారి ప్రధానోద్దేశములు, వివాహ విధానములు, శయ్యలు, వాటియందలి స్త్రీ పురుష వర్తనలు, యువతీ యువకులకు ప్రేమ యెట్లు వెలయగలదు? అనుకూల వర్తనమును గలిగి దంపతులు సుఖించుటెట్లు బంధనలయొక్క యవసరము మున్నగువిషయములన్నియు యీ గ్రంథమందు పొందుపరుప బడియున్నవి. కనుక యీ సతీ పతి కుతూహల రహస్యములను కొని చదువవలయును. ముద్దులొలుకు రీతి ముచ్చటగ ముద్రింపబడిన యీ పెద్దగ్రంథమును ప్రతి యువతీ యువకుడు కొనితీరవలయును.

గ్రంథము వెల 1 కి రూ. 2. పోస్టుకర్చు అ. 7.

ఆనందబోధిని చందాదారులకు రు. 1-10-0 పోస్టుఖర్చు ప్రత్యేకము.

రెండు గ్రంథములు ఒకేసారు కొనుచో పోస్టుఖర్చులను మేమే భరింతుము.

## ఆపదనుండి రక్షించునది!

## అందరిని యాదరించునది!!

సుప్రసిద్ధ ద్రవిడ గ్రంథకర్తయగు దూశి రాజగోపాల భూపతిగారి గ్రంథమున కనువాదము. డెమ్మి 250 పేజీలుగలది. 16 చిత్రపటములతో గూడినది. దళశరి కాగితములపై అచ్చువేయబడి అందముగ బైండుచేయబడినది.

వెల రూ. **1-4-0.** ఆనందబోధిని చందాదారులకు రూ. **1-0-0.**

పోస్టుఖర్చు ప్రత్యేకము.

# మతివంచన దీపిక.

ముఖ్యముగా గమనించ వలసిన విషయములు.

ధర్మదేవతయు, సత్యదేవతయు తలవిరబోసి నాట్యము చేసిన పుణ్యభూమియగు మన భరతఖండమున, కలిప్రవేశమునుండియు ప్రజలు ప్రకృతికి లోనై ధర్మచింతనుండి తప్పి యధర్మ చింతకు వశులై యల్లలాడుచున్నారు, దాని ఫలితముగ దేశమున క్షామదేవతయు, ప్రజలకు సోమరితనమును తాండవమాడుచున్నది, ఇట్టిస్థితికి దేశము పాల్పడుట వలన, వంచన, అబద్ధము, పంచమహాపాతకములు, కనివిని యెఱుగని విధములగు మోసములు, దినదినే క్రొత్త మాదిరీలుగ పరిణమించు వ్యాపారమున మోసము, వ్యవసాయమున మోసము, వేడుకలలోను మోసము, వైద్య మాంత్రీకమున వంచన, జ్యోతిషమునను మోసము, హోటళ్ళలోను మోసము, రైలులోను మోసము, స్టీమరులోను మోసము, నీతిసభలలోను మోసము, దేశసేవలోను మోసము, దేవాలయములలో మోసము తటాకములలో మోసము, ఇటుల ప్రజలు ప్రవేశించు చోటెల్ల మోసములుగనే కనబడుచున్నది. ప్రపంచమంతయు నిటులే మోసమయముగ నుండుటచే, నిర్వచకులగువారు ఇట్టి మోసముల జిక్కి పరితపించుచున్నారు. కావున నామోసములకు వశులు కాకుండుట కీగ్రంథములో 121 మోసములు మిక్కిలి సాధనభూతముగ నుండునటుల వ్రాయు మోసకార్యములెటుల జరుగుచున్నదనియు దాని యాంతర్య రహస్యములు వీగ్రంథమున వివరముగ వ్రాయబడియున్నది. దీనిని చదువుట వలన వంచకుల మాయాజాలములనుండి తప్పి యన్నిటను జాగ్రతగలిగి యుందురనుట నిశ్చయము. మోసములకు జిక్కి చేతిద్రవ్యమును దారబోసికొనక సమర్థులై యుండుటకిది మార్గము తప్పక జూపును. ఇదింగాక ద్రవిడభాషలో నప్పుడే మూడు ముద్రణలు అయిపోయి నాలుగవ ముద్రణ జరుగుచున్నని.

"ఆనందబోధిని" ఆఫీస్ పోస్టు బాక్సు నెం. 167, మదరాసు.

ఆంధ్రము చదువు ఆంధ్రసోదరుడా!

## నీయంత నీవే ఇంగ్లీషు నేర్చుకొన నిచ్ఛగలదా?

అటులైన నేడే ప్రారంభింపుము.

ఆంగ్లభాష యీ దినములం దందరికిని అవసరమై యున్నది, అట్టియవసరమున అందరును యీ భాషా పరిచయమును గలిగించుకొన వలయును, చిన్నతనమున అవకాశములు లేమిచే ఒక ఆంధ్రమునే చదువుకొని తమతమ పనులను సాగించుకొనుచుండు స్త్రీ పురుషులు నేడు స్వయముగ యింటియొద్ద చాల సులభముగ ఆంగ్లభాషను నేర్చుకొనుట కవకాశము కల్పింప బడినది. ఆంధ్రభాషా పరిచయముగలవారు నూతనమై విపులమైయున్న,

# ఆనంద ఆంగ్ల భాషా బోధిని.




వెంటనే తెప్పించి చదువుకొనవలయును, ఈ యుత్తమ గ్రంథము నిదివరలో వేలకొలది ఆంధ్రము తెలిసిన ఆంధ్రు లుపయోగించి ఇంగ్లీషు భాషను నేర్చుకొని యెక్కుడ లాభము సంపాదించు చున్నారు. ఈ గ్రంథమందు అక్షరములు, వాటిఉచ్చారణ, పదములు, వాటిధ్వని, వాక్యములు, వాటి రూపము, వాక్యము నెట్లు సునాయాసముగ వ్రాయుట, ప్రయోగించుట మున్నగు విషయములన్నియు ఆంధ్రమునను, వాటి ముందు ఆంగ్లమునను వ్రాయబడి యున్నవి, ఉపాధ్యాయుడు లేకుండ, ఆ కొరతపాఠకునకు లేకుండ చేయగల దిదియొక్కటియె గ్రంథము.

ఈ గ్రంథసహాయమున ఆంగ్లమును చదువుట, వ్రాయను, సంభాషించుట కొలదిమాసములలోన నలవాటుపడవచ్చును. పదివత్సరముల కాలములో నేర్చుకొను ఇంగ్లీషుభాష ఆరుమాసములలో నేర్చుకొనవచ్చును. ఈ ఉత్తమగ్రంథమందు ఆంగ్ల కథలు 16 నిండు పేజీలచిత్రములును గలవు. 728 పేజీల యీ బ్రహ్మగ్రంథము తెలుగు తెలిసిన ప్రతి ఆంధ్రుడును చదువవలయును.

పుస్తకము వెల 2 రూపాయిలు. పోస్టేజి 8 అణాలు.

ఆనందబోధిని చందాదారులకు రు. 1-10-0 పోస్టుఖర్చు ప్రత్యేకము.

ఈ పుస్తకము ద్రావిడభాషలో కూడ నున్నది. వెల రు. 2.

అత్యద్భుతములు!     అపూర్వములు!!     నీతిబోధకములు!!!

# కుటుంబ వినోద కథలు.

దీని వెల]     ఈ పుస్తకమునందు అణిగియుండెడి 13 అద్భుతకథల సూచిక.     [రూ. 1-8-0

1. పత్నీధర్మము, 2. ధనము వచ్చినటులే పోవును, తల్లి చేసినమేలు, 4. పైకము పంక్తియందు కులము వెంట యందు, 5. పాత్రమెఱింగి బిచ్చముపెట్టుము, 6. గోత్రమెఱింగి కన్యకనిమ్ము, 7. ప్రేమగల భార్యయుఁ దెలివిలేనిభర్తయు, 8. భర్తను సన్యసింపజేసిన భార్య, 9. భర్తనుజంపిన భార్య, 10. భార్యనుజంపిన భర్త, 11. నవనాగరికత, బాలాంబ చేసిన బహుమోసము, 13. చిత్తమున గిలంగిన చిత్రాంగి లేక కండ్లగప్పెడి కామము.

మిత్రులారా! మన దేశమునందు ప్రతికుటుంబమునందును సోదరుల మూలముననో, జ్ఞాతుల మూలముననో, తల్లిదండ్రుల మూలముననో, పుత్రుల మూలముననో, పుత్రికల మూలముననో, అత్తమామల మూలముననో, అల్లుని మూలముననో, కోడలిమూలముననో, అవ్వమూలముననో, తాతమూలముననో, బంధువులమూలముననో, స్నేహితుల మూలముననో, నౌకరులమూలముననో, మఱి యితరుల మూలముననో, ఎట్టులో ఒకవిధమున మనస్తాపము లేర్పడి కలహములు క్రమక్రమముగా బెరిగి కోర్టులకెక్కునట్లు లేర్పడుటయును, కొట్లుదెబ్బలు, హత్యలు మున్నగు నవమానకరములగు సంభవము లేర్పడుటయు నీకాలమున సర్వసాధారణమైయున్నది. అట్టిఘోరములగు విపత్తులకు లోనైనకుటుంబస్థు లీ "కుటుంబ వినోదకథలు" అను పుస్తకమునుగొని తమ కుటుంబములోనివారి కిచ్చినచో, వారిందలి నీతిబోధకములగు కథలను బఠించి సన్మార్గములనెఱింగి పైగనిన ఘోరవిపత్తులకు బాల్పడక దమజీవితమును నడపుకొన గలుగుదురనుటకు సందియము లేదు.

| | | | | | |
|---|---|---|---|---|---|
| సకలసర్వగుణ అదృష్టదీపిక 1 భాగం | 0-10-0 | మహామంత్రరహస్యము | 2- 8-0 | రామగురుబోధామృతసారతత్వ విచారము | 0-12-0 |
| ,, ,, 2-వ భాగం | 0-14-0 | అగస్త్య పంచపక్షుల శాస్త్రము | 1- 8-0 | సత్యహరిశ్చంద్ర | 0-12-0 |
| పులిప్పాణి వైద్యరహస్యము | 1- 8-0 | పంచపాండవ అజ్ఞాతవాసము | 1- 8-0 | సరస్వతి కళ్యాణపాటలు | 0- 8-0 |
| వ్రణచికిత్స | 0- 8-0 | కాశీరామేశ్వర యాత్రాదర్పణము | 0-12-0 | | |

మహాపతివ్రతల కథలు 0-12-0
[illegible] 0- 8-0

# మిత్రద్రోహము.

ఇదివఱకెట్టి నవల వెలువడలేదు? ఇది అపరాధాన్వేషకనవల? తిన్నయింటికి వాసాలెంచు దుష్టునివలె నొకడు స్నేహితునిమూలమున బాగుపడి స్నేహితుడు చెల్లుబడిగల వాడుకాగా తనకౌభాగ్యము లభింపకపోయెగదాయని పగచి తాను ఒకతెనుచంపి ఆనేరము నితనిపై మోపుట మొదలగునవి చాలయద్భుతముగను శోకరసపూరితముగా నుండును. సిగరెట్టు మూలమున నిజము బయలుపడుట.

గ్లేసు కాగితం ప్రతి 1-కి 0 8 0 తపాలఖర్చులు వేరు.

ఆనందబోధిని చందాదారులకు రు. 0-6-0 మాత్రమే.

# లీలా లేక సురేంద్రనగరమణి.

భారతీయులందఱును రాజభక్తిగలవారనుట కరతలామలకమువంటిది. అట్టి రాజభక్తి యీగ్రంథమున ననేకచోటులం గథారూపంబునఁ జూపఁబడియున్నది. “తిన్నయింటి వాసాలెంచుట”యను వార్యోక్తి యీకథలో వచ్చు అంకిరెడ్డి వృత్తాంతమును జక్కగా వివరింపఁబడియున్నది. తనకు మేలుచేసినవారికిఁ గీడుచేయ దలంపుగొని యందులకై యీయింటికి రెడ్డిపన్నినకుట్రలు చదువఁజదువ నింపై భయావహంబై యుండును. తనకు ముందు వెనకలు దెలియని లీలా మదనమంజరులకు యోగిన చేసిన మహోపకారము అంకిరెడ్డితల దన్నినట్టులుండును. “రాజు నాడు వేధించిన దేవుడునిలిచి వేధించునను” నీతినిదెలుపు వృత్తాంతముచదివి యెఱుంగఁదగినదేగాని నోటజెప్ప సాధ్యంబుగానిది. “బెదరిన వానికి లోకమంతయు పిశాచమయ”మన్నట్లు దైవప్రీతిగా సహాయముచేయవచ్చిన ధరణీరాజును గడ్డిదొంగయని భావించి యవమానకర కార్యంబుల లీలాచేయుట కరుణాశోకరసంబుల కాస్పదంబు. సకలసౌభాగ్యంబుల కాస్పదంబైన దైవవనంబు చూచుటకై లీలా ధరణీరాజులు, మదనమంజరీ మదమోహనులు అంకిరెడ్డి దర్వీకరుఁడు చేసినప్రయత్నములు చదువంజదువ నానందప్రాయమై యుండును. బాలురకు మాతృపితృభక్తియు, స్త్రీలకు పతియందలి ప్రేమయు పురుషులకు రాజవిశ్వాసమును వర్ధిల్లును.

గ్లేసు కాగితం ప్రతి 1-కి 1 0 0 తపాలఖర్చులు వేరు.

ఆనందబోధిని చందాదారులకు 0-12-0 మాత్రమే.

# యశోదర.

రాజాంతఃపురమునకు వెనుకప్రక్కననుండు తోటలో నొక ముదుసలి యాడుదయు నొకపడుచు నొక పాదరింటఁ గూర్చునియున్నారు. వారందు చోటికే రాజప్రియయు వచ్చుచున్నవారు, ముదుసలిది నిజముగా నాడుదికాదు. ఆడవేషముఁ దాల్చిన యొక ముసలిజోస్యుఁడు రాజునకు ప్రియుఁడు, అంతఃపురమునందు వారియొద్దనే రాజమర్మంబుల నెఱింగి జోస్యము చెప్పుచుండెడివాడు, పలుదినములదొంగ యొకనాటికిఁజిక్కునని నేటికి వీఁడు రాజునొద్దఁజిక్కెను. మిగులసారవంతము చదివినగాని యిందలిరుచి తెలియదు. చక్రవర్తికడకు నొకసందేశముగొని యశోధరవచ్చుచుండ ధీరభిలుండను నొక దొంగ ఆమెనెత్తికొనిపోబడెను. దీనిచదివినవారికే నన్నియుఁ జక్కగాఁదేటపడును.

గ్లేసు కాగితం ప్రతి 1-కి 0-12-0.

ఆనందబోధిని చందాదారులకు 0-10-0 మాత్రమే.

# శ్రీ నానాజీవ వాదకట్టళై

శ్రీ నానాజీవ వాదకట్టళై అను శ్రీ నానాజీవ వాద పేర్పాటు గ్రంథము శ్రీ శేషాద్రి శివులచే వ్రాయబడి శ్రీ చిన్మయానంద స్వాములవారిచే ఆంధ్రీకరింపబడి చిన్నసైజున ముద్రింపబడినవి. ఇందు ప్రకృతిరూపము, జీవుల నిరూపణములు, కర్మేంద్రియముల స్వభావములు, తత్వముల క్రియలవిధము మున్నగు విషయములయందు పొందుపరుపబడినవి. చిత్రపటములతో కూడిన ఈగ్రంథమును అధ్యాత్మిక చింతనముగల ప్రతియాంధ్రుడును చదువవలయును. వెల 8 అణాలు.

"ఆనందబోధిని" ఆఫీస్ పోస్టు బాక్సు నం. 167, మదరాసు.

# మాయా రాక్షసుని జయించిన మనోరమ.

ఇందొక పడతి తనపతినిగానక యతనికట్టి విపత్తు మూడినదోయని యెంచి, పురుషవేషంబుధరించి వెదుకబోవుటయు, నాయాదేశంబుల ప్రజలకుంగల కష్టంబుల నివర్తింపఁజేయుచు, నచటచట వివాహంబులాడుచు నాకన్నెలకుఁ దగుబుద్ధులంజెప్పి వారిని దనకు సహాయులుగా చేసికొనుచు దనమగని నుంచియుండిన రాక్షసునింజంపి తావివాహంబాడిన కన్యలఁ దనమగనికి పెండ్లి చేయుట మొదలగు మనోహరంబులగు కథలతోనిండి చెవులకింపయి చదువఁ బెంపయియున్నది. పురుషులేగాక స్త్రీలును దీనింకొని చదివిన భర్తలయెడ తమకుండవలసిన భయభక్తులు వలపులు మొదలగునవియెఱుంగనగును.

గ్లేసు కాగితం ప్రతి 1-కి 0 10 0 తపాలఖర్చులు వేరు

ఆనందబోధిని చందాదారులకు 0-8-0 మాత్రమే.

# సహోదర ప్రేమ

ఇది దొరతనమువారి వలన పాఠశాలలకు అంగీకరింపబడి యున్నది.

ఈ పైపేరునుగల క్రొత్తనవలవంటిదాని నిదివఱకెన్నడును జదివియు వినియునుండరు ఇందొకడు తనతమ్ముని యాత్మహత్యనుండి తప్పింప నానేరంబు నన్నరయే చేసినటుల నిందమోపుట మిగుల పరితాపకరంబుగను నాశ్చర్య జనకంబుగా నుండును తల్లియది సత్యమనినమ్మి పుత్రునిద్వేషించుట యధికపరితాపము నిచ్చును. తమ్ముడుచేసిన నేరంబును దానుజేసినటుల నొప్పుకొనుట కరుణాధరంబై యుండును. అదియిదియనుటెందుకు, ఈకథయందు పితృమాతృభక్తి పుత్రవాత్సల్యము సోదరసౌహార్ధము మొదలగు నీతులనుదెలుపుచు రసంబులకాకరమై చదువువారికి వినువారికి వింపును సొంపును గలిగించుచుండును, చదివి యానందించినవారికి నీనవలాయందలి స్వారస్యము తేటపడును.

గ్లేసు కాగితం ప్రతి 1-కి 0 10 0 తపాలఖర్చులు వేరు.

ఆనందబోధిని చందాదారులకు 0-8-0 మాత్రమే.

# జగదేకరంభ.

జగదేకరంభయన నిమరేమ జగదేకరంభ రంభయన దేహసౌందర్యముచే తెలుగంటివారిని మెప్పించు నదియని యనుకొనకుడు. ఈ పతివ్రతామతల్లికా కథను జదివిచూడుడు, సౌందర్య మొకటియేగాక కులవిద్యాతారుణ్య సౌజన్య శ్రీబలదాన శౌర్యకరుణాశోభితయై లోకుల నెటుల మెప్పించినదికందురు. అశ్లీల వాక్యంబులచేనిండిన పుస్తకముల మీసోదరీమణులకును భార్యలకిచ్చి యేల మొగము ముదువఁజేసెదరు? ఇందు నెట్టియశ్లీల భయములుండదు కథానాయకి పంచముఖ రాక్షసుని మాయోపాయము చేసి జంపుట చదువ జదువ మనోహరము. మనోరమ కథవలెనే యిందు నొకకథకు సాటిగాజెప్ప నుపకరలనేకముగలవు ప్రతికథయందును ఆనందముయాధనచుండును. చదువు వారలకేగాని ఇతరలకు పట్టిదుము పట్టుపడనిదగుటచేత గ్రంథమునుకొని చదివి యానంంపుడు.

గ్లేసు కాగితం ప్రతి 1-కి 0 10 0 తపాలఖర్చులు వేరు.

ఆనందబోధిని చందాదారులకు 0-8-0 మాత్రమే.

# అత్తల యార్భాటమున కోర్వని కోడండ్ర ప్రలాపము

ఈ పుస్తకమును నత్తలగువారలు ఆర్భాటంబులమాని తమకోడండ్రను కూతుండ్రవలె భావించి వారికి వలయునవి సమకూర్తురను తలంపుతో వెలియిడనుంకించితిమి. దీనియందు అత్తలైనవారలు తమ కోడండ్రను యేరీతిని వేపుకొనితిందురో యాపతుద్ధ లన్నియు నెనిమిది గోడండ్ర సంవాదములలో మగింపడియున్నది. ఈ పుస్తకము మాత్రము కోరువారు పాటిధరతోటి అర్ధణాబిళ్ళ పంపవలయును. వెల అ.2.

# ఐరోపాఖండ యుద్ధ చరిత్రము.

గతించిన 8 సం॥ ఐరోపాఖండమున జరిగిన ఘోరయుద్ధమును గురించిన చరిత్రమంతయు నొకటి యువదలక ఆరంభము మొదలు ముగియునంత వఱకును గొప్పపుస్తకరూపముగ వ్రాసి యెన్నటికి నుపయోగించునటులఁ బ్రకటించియున్నాము. ఈ మహాసంగ్రామములకు కారణములు,గతించిన 100 యేండ్లనుండి బహువిధంబుల నేర్పడుచుండినవి. ఐరోపియా చరిత్రముల నుండియు, ఐరోపియా పత్రికలనుండియు నాకారణంబుల గైకొని విస్తరించివ్రాసి యుద్ధముచేయు విధాయకంబులను యుద్ధమునందు నడచుకొనఁదగిన ప్రవర్తనలనువివరించి “ఐరోపాఖండ యుద్ధచరిత్రము” అనుపేర వెలియిడియున్నాము ఐరోపా ఖండమునందలి రాజాంగవిషయంబుల సులభముగ నెఱింగికొనుటకు ఈగ్రంథము పెద్దచరిత్రముగను, ముఖ్యాధారముగను పనికివచ్చునటుల తేటతెనుగున వ్రాయబడియున్నది. యుద్ధమున వాడుకొను ఆయుధములును, వాని నిర్మాణములును అనేక చిత్రపటములచేఁ జక్కగాఁ దెలియునటులఁ జూపబడియున్నది. చిత్రపటములనగా ఫోటోయెత్తి దానినుండి సిద్ధపఱుపఁబడిన ఆఫ్టోన్ పటములు. ఈ యుద్ధచరిత్రమునకనిరియే మేలైనవిగా దాదాపు 100 పటములు గలవు.

గ్లేసుకాగితములలో ముద్రించినది 1, 2 భాగములు రూ. 1-0-0. తపాలఖర్చులు వేరు.

ఆనందబోధిని చందాదారులకు 0-12-0 మాత్రమే.

# సహదేవశాస్త్రము.

వెల 2 అణాలు.

గొడ్లకు చికిత్సచేయు గ్రంథము. పద్యమునకు తాత్పర్యము.

ఈ గ్రంథమున ఇదివరకు పద్యములు మాత్రముండునది. అవి తప్పుల తడకలై చదువుట కసాధ్యమై కండ్లకు తెలియని అక్షరములతో ముద్రించి యుండెను. ఆతప్పులుగల పద్యములును చదివి ఒక అర్థమునకు మరొక అర్థము జేయునట్లుండెను. అట్టిలోపములను నివారించి పద్యములను చక్కగ సవరించి వాటికి తగిన అర్థములతో తాత్పర్యము వ్రాయబడియున్నది. వీటిని చదివి పశువులకుగల రోగములను గుర్తెరిగి రోగమునకు తగినట్లు ఔషధముల నివ్వవచ్చును. ఔషధములు తయారుచేయు విధముకూడ చక్కగా వ్రాయబడియున్నవి.

# హస్త రేఖా శాస్త్రము




విశదముగా తెలియగల 800 చిత్రములతోగూడి స్త్రీ, బాలురు సైతము చదువుట కనుకూలించు తేటతెల్లంబగు నాంధ్ర వచనరూపమగు నీగ్రంథముచేత ఆయుస్సు, వివాహలాభము, గుణము, భక్తి, బుద్ధి, అదృష్టము, సంతానము, లౌకిక సుఖము, వ్యాజ్యము, శక్తి ఐశ్వర్యము, గండము, జయము, వ్యాధి, ఋణము, అపాయము, మోసము, జ్ఞానము, దుఃఖము, కార్యసిద్ధి, దయ, మరణము మొదలగు ననేకవిషయములను సులభముగా దెలిసికొనవచ్చును. ఇంకను, విధిప్రేరణము, జీవిత రహస్యములను తెలియఁజేయుటకై గల్గుసాధనంబులన్నింటిలోను యిది యగ్రస్థానంబును వహించియున్నది. భూత భవిష్య ద్వర్తమానంబులని చెప్పబడు త్రికాల వృత్తాంతంబులను దెలియుటకు ఈ గ్రంథము కల్పవృక్షము వంటిదని దీని నామూలాగ్రము ఒక్కమాఱు చదువువారే చెప్పసాహసింతురనుట నెంతయు సందియంబులేదు. దీని వెల 2-0-0.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| అహల్య | 1 | 0 | 0 | శ్రీకృష్ణమి శ్రీయ దశా ... నిర్ణయము | 1 | 8 | 0 |
| పంచపాండవుల వనవాసము | 0 | 8 | 0 | నవనీతారిష్టము | 0 | 8 | 0 |
| దాంపత రహస్యములు | 1 | 0 | 0 | సహస్ర శిరచ్ఛేద అపూర్వ చింతామణి | | | |
| శ్రీరామ అశ్వమేధయాగము | | | | 2-వ భాగము | 2 | 0 | 0 |
| కాలికోబయిండు | 2 | 8 | 0 | సుజ్ఞానరత్నావళి | 0 | 8 | 0 |

| | |
|---|---|
| జ్ఞానప్రదీపిక అను మలయాళప్రశ్నలు. | 1-8-0 |
| ,, గ్లేసు కాలికో | 2-0-0 |
| పడకటింటి రహస్యాలు | 1-0-0 |
| ,, గ్లేసు. | 1-8-0 |
| ,, లండన్ రాయల్ ఎడిషన్ | 2-0-0 |
| సమ్మోహనశాస్త్రము అందు అదృష్టరాజము (ప్రాక్టికల్ మెస్మరిసమ్ అందు హిప్నాటిసమ్) గ్లేసు | 1-8-0 |
| ఇందుకు అభ్యాసనాచక్రము | 0-4-0 |
| శ్రీ సీతారామాంజనేయ సంవాదము | |
| టీకాతాత్పర్య విశేషార్థ సహితము | 3-3-9 |
| ,, కాలికో | 3-0-0 |
| ,, గ్లేసు కాలికో | 8-8-0 |
| రసయోగ రత్నాకరము, తాత్పర్య సహితం | 0-12-0 |
| ,, గ్లేసు | 1-0-0 |
| ,, గ్లేసు కాలికోబయిండు | 1-4-0 |
| వైద్యవిధానము గ్లేసు | 0-8-0 |
| ,, కాలికో బైయిండు | 0-12-0 |
| షర్బతు పాక రత్నావళి గ్లేసు | 0-6-0 |
| సుశ్రుత శారీరస్థానము పటములతో చిన్న సైజు గ్లేసు కాలికోబయిండు | 2-8-0 |
| నాడీ నిదానము | 0-3-0 |
| అనుపమానమంజరి గ్లేసు | 0-8-0 |
| సర్పశాస్త్రము గ్లేసు | 0-8-0 |
| బృహజ్జాతకము క్రొత్త కూర్పు | 1-8-0 |
| ,, గ్లేసు చక్కని కాలికో బయిండు | 2-0-0 |
| సుశీల మైనావతి అను పతివ్రతా శిరోమణి యొక్క కథ. | 0-8-0 |
| శ్రీ బాలవైద్యసుధాబ్ధి | 2-8-0 |
| పుట్టుమచ్చలఫలము | 0-2-0 |
| కాలగుణాదర్శనము అను శ్రీతిరుపతి వేంకటేశ్వర శతకము | 0-2-0 |
| కన్యకాంబా తారావళి ఇందు భక్తిరసమైన పద్యములు గలవు. | 0-2-0 |
| ఆంగ్లేయ ఔషధయోగములు | 0-12-0 |
| మనోవశ్యతత్వశాస్త్రము (హిప్నాటిసమ్) | 0-5-0 |
| శివస్తోత్రామృతము | 0-4-0 |
| వికటకథా నీతి ప్రవాసనము | 0-6-0 |
| కపట వేశ్యానాటకము-యక్షగానము | 0-10-0 |
| బాణాసుర యుద్ధము, పదము | 0-12-0 |
| జగత్ప్రసిద్ధమగు కల్కిపురాణము | 0-12-0 |
| ,, గ్లేసు | 1-0-0 |
| అష్టోత్తరశత సహస్రనామకదంబము | 1-0-0 |
| తెనాలి రామలింగని వినోద కథలు | 0-4-0 |
| నేనేదొంగను 170 పేజీలు గ్లేసు | 0-8-0 |
| శమంతసేన | 0-4-0 |
| మరకతవల్లి, నవల చిన్నసైజు గ్లేసు | 0-10-0 |
| ,, కాలికోబయిండు | 0-14-0 |
| స్త్రీపురుష ప్రేమ రహస్యములు | 1-0-0 |
| భజనకీర్తనలు | 0-6-0 |
| గృహస్థాశ్రమ రహస్యములు | 1-8-0 |
| నాగడి కూతురు | 0-2-0 |
| రామాబాయి (బొంబాయిలో జరిగినకథ) | 0-6-0 |
| బట్టి విక్రమాదిత్యుని కథ | 2-0-0 |
| శ్రీభక్త విజయము | 0-8-0 |
| వినోద కథా కల్పవల్లి గ్లేసు కాలికో | 4-0-0 |
| సకల సర్వగుణ అదృష్ట దీపిక | 0-8-0 |
| పెద్దచ్చు వేమన పద్యములు | 2-0-0 |
| ,, గ్లేసు | 2-8-0 |
| సిద్ధమూలికా రహస్యము | 1-0-0 |
| నాబండ బ్రతుకు | 0-2-0 |
| మజిలీ కథలు | 1-0-0 |
| మొగముండ | 0-2-0 |
| హస్తశాస్త్రము 300 చిత్రములతో | 2-0-0 |
| పులిప్పాణి వయిద్య రహస్యము | 1-8-0 |
| శుష్కవేదాంతతమో భాస్కరము | 1-4-0 |
| మరణవేదన | 0-3-0 |
| మంత్రసాని శాస్త్రము | 1-0-0 |
| జన్మశాసనము సంతాన నిరోధము | 2-0-0 |
| చోర శోధకుడు (నవల) | 1-4-0 |
| సువర్ణకేసరి కృష్ణసేన (నవల) | 1-0-0 |
| ప్రియదర్శిని (నవల) | 1-4-0 |
| రత్నాబాయి ,, | 0-8-0 |
| కలియుగ దర్పణము (నాటకము) | 1-0-0 |
| మనోరమా విజయము ,, | 1-0-0 |
| ఆంధ్రవిజయము ,, | 1-0-0 |

# అమృతసంజీవి లేహ్యము అయఃకాంత భస్మము.

**అనేకులు భుజించి వారివారి మేహరోగములను పోగొట్టుకొని దేహదార్ఢ్యముగలిగి ప్రవర్తించునది.**



హిందూదేశమునందు నానా రోగములచే దుఃఖించుచు అధైర్యము చెందిన మనుజులయొక్క వ్యాధులను నివర్తించేసి ఆరోగ్యమును కలుగజేయుటకై యీ లేహ్య భస్మములను అనేక ద్రవ్య కర్చులతో తయారుచేసి బీదలు మొదలు ఘనవంతులు సహితము భుజించుటకు మా విలువగల అవుషధములను స్వల్పక్రయమునకు విక్రయించుచున్నాము. యీ లేహ్యభస్మములు స్వర్ణరజిత నవరత్న భస్మంబులచేతను, మకరధ్వజ శతస్ఫుట అభ్రక సింధూరములచేతను, అపూర్వ మూలికల చూర్ణంబులచేతను, కస్తూరిమిళితంబులగు పొడులచేతను చేయఁబడిన సిద్ధౌవుషధము. యీ ఔషధమును సేవించి ఆరోగ్యవంతులగుదురని దేవుని సదా ప్రార్థించుచున్నాము మా లేహ్య భస్మములు సంజీవినంటిది. ఈదివ్యౌషధము వృద్ధ కౌమారదశలయందు ఇంద్రియ నష్టముగలిగినను, ఇంద్రియము పలచనబడినను, దీనిని ఒకమండలము అనగా 48 రోజులు సేవించినచో ఆశ్చర్యము కలుగునట్లుగా శుక్లమునువృద్ధిపరచి యౌవనంవతులుగజేసి సకలసుఖముల ననుభవింప తగినశక్తి నిచ్చును, ఈలేహ్యభస్మములు లోహము, కాంతము, రాతినారభస్మము, అయస్సింధూరము, వంగభస్మం, కుంకుమపూవు, గోరోజనం, పచ్చకర్పూరం, బంగారు, అంబరు, బాదముపప్పు, ప్రత్తిపప్పు, సారపప్పు, పిస్తాపప్పు, అక్రోట్ పప్పు, శీల్ మాజాపప్పు, దోసవిత్తులు గుమ్మడివిత్తులు, నీరుగొబ్బెవిత్తులు, ముల్లంగివిత్తులు, ఉత్తరేణివిత్తులు, పిల్లడుగువిత్తులు, సాలామిస్రి, సఫేత్ మిస్రి, భోజతాల్ మిస్రి, సురంజాన్, ఆవునెయ్యి, కొండతేనె, ఆవుపాలు మొదలగునవి అన్నియును చేరి శాస్త్రప్రకారము స్త్రీలు, పురుషులు సేవించుటకు వీలగునట్లు తయారుచేసి మిక్కిలి స్వల్పధరకు విక్రయించుచున్నాము. ఈ దివ్యౌషధమును 48 రోజులు సేవించునెడల యౌవనమునందు కేవల స్త్రీలోలురై యుండుటచేతను, దేహపటుత్వము సత్తువలేనివారై జీర్ణశక్తిలేక బలముడిగి జ్ఞాపకశక్తిలేక సంభోగవాంఛ బొత్తిగా లేనివారల దుఃఖమునుపోగొట్టి శుక్లమునువృద్ధిపరచి యౌవనవంతులుగ చేయుటయందు ప్రసిద్ధికెక్కినది.

ఈ ఔషధము నపుంసకత్వము, త్వరితస్ఖలనము, స్వప్నస్ఖలనము, లింగముయొక్క అశక్తతనుపోగొట్టి నరములకు బలమిచ్చును, దేహమునకు తేజస్సు కలిగించును, ఈ లేహ్యభస్మములు ఉష్ణవాయువు, పార్శ్వవాయువు, పైత్యమైకం, నోటనీరూరుట, బసరుబడుట, తలత్రిప్పట, రొమ్మునొప్పి, కాళ్లుచేతులుపోట్లు, మేహకాక, మేహతెలుపు, దగ్గు, ముఖవాతము, బహుమూత్రం కామిల, కాళ్లుచేతులు అశక్తి మొదలైనవి నివర్తించి ధాతువునుగట్టిపరచి సౌఖ్యమును కలుగచేయును. ఈ ఔషధమును వ్యాధిగలవారే సేవింప వలెనని లేదు, మంచి సౌఖ్యముగలవారు కూడ సేవింపవచ్చును. వీటిచే సంపూర్ణధాతు వృద్ధికలిగి సంభోగ సుఖములను అనుభవించుట యందు చెప్పనలవికాని ఆనందమును పొందించును.

ఈ ఔషధము శుక్లస్రావము, సోమరితనం, మందబుద్ధి, అశక్తి, చిరకాలముగనుండు క్షీణ, నొప్పులు, సుఖసంకటములు నివర్తియై శరీరమునకు బలమును, ఆరోగ్యమును, దీర్ఘాలోచన ఇంద్రియ పుష్టి, వాక్చాతుర్యము, ముఖవర్చస్సు కలిగించును.

ఈ కాలమునందు పురుషులు స్త్రీలు యౌవనకాలములో మితిమీరిన ప్రపంచసుఖములలో మునిగి వ్యాధులవల్ల అనేకమంది సంతానహీనులగుచున్నారు. అట్టివారలు మా లేహ్యభస్మములను సేవించిన చీమువంటి ద్రవమునుబట్టి సమస్తమైన అంటువ్యాధులనుఖండించి సంతానమునువడసి సంతోషించుచుందురు.

48 రోజులు 1-మండలమునకువచ్చు అమృతసంజీవిలేహ్యము అయఃకాంతభస్మము.

వి. పి. చార్జితో సహా వెల 4-0-0

24 రోజులు ½ మండలమునకువచ్చు అమృతసంజీవిలేహ్యము అయఃకాంత భస్మము

వి. పి. చార్జితో సహా వెల 2-2-0

**విలాసము.—లేహ్యం డిపో, నెం. 44, నంబులైయర్ వీధి, సౌకారుపేట, మదరాసు.**

# దరిద్రనారాయణుడు.



'అంటరానితనమును మంటకలుపుడు''

''నూలువడికి ఖద్దరు గావింపుడు''

# శ్రీ గాంధీ మహాత్ముడు.

PRINTED & PUBLISHED BY N. MUNISAWMI MUDALIAR,
AT THE "ANANDA BODHINI" POWER PRESS,
NO. 6, LAWYER CHINNATHAMBI MUDALI STREET, SOWCARPET, MADRAS.